సుందరరామయ్య, అయినాపురపు

లాల్ గోహారు, అను, జయచంద్ర చంద్రరేఖా విజయము

కాకినాడ, 1919

Record no. 488

Sundararāmayya, Ayināpurapu

Lāl gohāru, anu, Jayacandra
Candrarēkhā vijayamu

Kākināḍa, 1919

Record no. 488

Bibliographic Record Target

సుందరరామయ్య, అయినాపురపు.

లాల్ గొహారు, అను, జయచంద్ర చంద్రరేఖా విజయము : పదియంకముల నాటకము / అయినాపురపు సుందర్రామయ్య గారిచే రచియింపంబడినది.- 3. కూర్పు.- కాకినాడ : నేలకంటి భావనారాయణరావు, 1919.

iv, 78 p. ;22 cm.

Record no. 488

Sundararāmayya, Ayināpurapu.

Lāl gohāru, anu, Jayacandra Candrarēkhā vijayamu : padiyaṅkamula nāṭakamu / Ayināpurapu Sundarrāmayya gāricē raciyimpambaḍinadi.- 3. kūrpu.- Kākināḍa : Nēlakaṇṭi Bhāvanārāyaṇarāvu, 1919.

iv, 78 p. ;22 cm.

Record no. 488

2075

శ్రీరస్తు

లాల్ గౌహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము.

పదియంకముల నాటకము.

ఇయ్యది

కొమరిపాలెం వాస్తవ్యులును

గుల్బకావలి, ముష్వజిగి, ప్రతిజ్ఞాపాండవము, ప్రతిజ్ఞాయాదవమాది

గ్రంధకర్తలగు

మ. రా. రా. అయినాపురపు సుందరరామయ్యగారిచే

రచియింపఁబడి

నేలకంటి భావనారాయణరావుచేతను,

కర్రి అచ్చయ్య అండ్ సన్సుచే

ప్రకటింపఁబడియె.

మూఁడవకూర్పు 1000.

కాకినాడ.

అండ్ కో., ముద్రాక్షరశాలయందు

1919

ఈ నాటకమునందు వచ్చు పాత్రములు

పురుషులు

ప్రభాకరుఁడు—రత్నగిరిరాజు.

జయచంద్రుఁడు—ప్రభాకరునికుమారుఁడు, కథానాయకుఁడు.

మతిమంతుఁడు—సత్యసేనుఁడు—ప్రభాకరుని మంత్రులు.

జనార్ధనసింగు,— నారాయణసింగు—ప్రభాకరుని సేనాధిపతులు.

దుశ్శీలుఁడు—ప్రభాకరుని పినతండ్రి కుమారుఁడు.

దుశ్చేష్టుఁడు—,దుర్బుద్ధి—దుశ్శీలుని ప్రాణమిత్రులు.

సుశీలుఁడు—సుశీలులతోఁబుట్టువు,—వింగ్లకు రాజు.

శుక్రశర్మ—సుశీలుని మంత్రి.

నారాయణశాస్త్రి, వేంకటశాస్త్రి—ప్లీడర్లు

మానవవర్మ—వింగ్లనివాసి, క్షత్రియుఁడు.

దేవగుప్తుఁడు—మానవర్మయొక్క సాక్షి

స్త్రీలు

సుశీల—ప్రభాకరుని భార్య.

చంద్రరేఖ—ప్రభాకరుని కూతురు, కథానాయకి

చిత్రరేఖ—మానవ వర్మ భార్య.

కమల—మానవ వర్మయొక్క ప్రథమభార్యకుమా

రేవతి—చిత్రరేఖకుమార్తె.

సుందరి, రోహిణి, శ్యామల, మణిమాల—కమల రేవతుల యొక్క నర్మ[illegible] [మణులు

చంద్రమణి—సుశీల దాసిగా యుండినపుడు పెట్టుకొన్న పేరు.

☞ ఇంకను కథాసందర్భానుసారముగ జాలరివాండ్రు బోయిలు మాటికొండలు స్త్రీలు యుద్ధవీరులు ప్రవేశింతురు.

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

నాంది.

ఉ. కేలధ్వనింపఁగాచతతి ♦ గిల్కనిమ్రోవఁగ గంతహారముల్
బాళినటింపఁజన్మ్రినల ♦ వైసరిదండలకుచ్చులేర ! యూ
గాడనితంబముల్ కవును ♦ కవ్వము చేదధిజిల్కుచుండ ముం
గాలనుబట్టి "స్తన్యమొసఁ ♦ గమ్మరొ !'' యంచును గారమాడుగో
పాలుఁడుభక్తపాలుఁడు కృ ♦ పామతిసభ్యుల కిచ్చుకోరికల్. 1

(నాంద్యానంతరమున సూత్రధారుఁడాకసము వంకఁజూచి)

సూత్ర—ఆహా ! నేటికి నాజన్మసార్థకమయ్యెఁగదా. ఆశాభూజము ఫలించినది. సమస్త విద్యాచాతురీధురీణులగు నీసభాసదుల యనుజ్ఞపడసి నాటకమాడఁ గడంగెదను. ఏకార్యమునకైన నొకరికొకరు తోడుండిన ననాయాసముగా నెఱవేఱునని యార్యులు పల్కుచుందురు. కావున నాప్రేయసినిఁ బిలిచెద. (అని తెఱవైపుఁజూచి) ఓసీ! అలంకరించుకున్న పక్షమున నిటురమ్ము.

నటి—(తెఱలో) ఇదిగో వచ్చుచున్నాను. (ప్రవేశించి నమస్కరించును.)

సూత్ర—కల్యాణంభవతు.

నటి—నాథా ! నన్నిసభకుఁ బిల్వకారణమేమి ?

సూత్ర—[illegible]! నేటిదినంబున వృత్తవైచిత్ర్యముగలిగి కరుణరసము[illegible]గొల్పెడు నాటకము [illegible]ప్రదర్శింపఁబడునని విని దానిని సన్మానింప సభ్యులు విచ్చేసియున్నవారు. [illegible]వేర్ప నాకు సహాయురాలు వగుదువని రావించితి.

[illegible]! ఇచ్చటనెద్ది ప్రదర్శించెదరు ?

[illegible]! నీవెఱుంగవా? యెఱుంగకున్నఁ జెప్పెద వినుము.

[illegible]ప్రసిద్ధవాసుఁ ♦ డయినాప్రురాన్వయుం, డలరు భరద్వాజ ♦ కులభవుండు
సార్వసన్నిత్రుండు ♦ సమృతసంభాషుండు, సుక్షత్రిదివరాజు ♦ సోమరాజు

నమ్మహాంపిప్రియా రాణి♦యరవిందమృదుపాణి, సుగుణమణికదంబ ♦ సుందరాంబ
వీరలకోమరుండు ♦ విభుధవిధేయుండు, నైనసుందరరామ ♦ యాఖ్యసుకవి
భువనలఁజెందిన భారతి ♦ కథలయందు లాలుగొహరనంబరగు ♦ జాలి కతను
గడఁగిజయచంద్రచంద్రరేఖావిజయమనంగరచియించెనాటకం♦బాంధ్రమునను.

పఙ్జీవృత్తము. అడుదడనిఃపుడుక్, బాడుదతెుంతో
వేడుకగోరన్, నేఁడుజనంబుల్. 3

నటి—ప్రియా! ఈకవి యందఱిని మించినవాఁడయినాఁడే!

సూత్ర—ఏమటులఁ బల్కుచుంటివి?

నటి—ఉ. కొందరు భారతాదులను ♦ తూర్మిదలిర్పఁగ నొప్పుగాథలన్
కొందరు హూణభాషఁగల ♦ గొప్పకథల్ తమివ్రాయుచుండ వీ
రంపరికన్న మించి మన ♦ సుందరఁ భారతిభాషసత్కథల్
బొందుగనాంధ్రమందు బుధ ♦ పుంగవులెన్నఁగవ్రాయవింతయా. 4

సూత్ర—ఔనౌను, నీవు చెప్పినది నిజమే.

నటి—ఆర్యా! నాకింకొక్క సందియము పొడముచున్నయది.

సూత్ర—అదియేమి?

నటి—ఉ. బాలుఁడునిర్వదేండ్లుగల ♦ ప్రాయమువాఁడు సతంబుసత్యసం
శీలుఁడు నార్యసన్నుతుఁడు వి ♦ శేషయశోవిభవుండు వేణుగో
పాలకృపన్ గవిత్వపరి ♦ పాటి జెలంగెడువాఁడు నాతఁడే
లీలగ మెచ్చుగొల్ప నవ ♦ లీల రచింపఁగ గల్గెదీనినిన్. 5

సూత్ర—ఓసీ! వెఱ్ఱిదానా? ఇదియా యింత సెద్దియోయని యాలోచించుచుంటిని. కానందియమేల? వినుము.

ఆ. వె. ఎంచ దీపకలిక ♦ యించుకర్తైనను
నీకాంతి యిల్లునిండ ♦ కప్పిమ్మభంగి
కవియు బాలుఁడైన ♦ గపటచాతురిదోనె
యిందుకేల నీకు ♦ సందియంబు.

నటి—సఖా! నా సందేహముతీఱినది. సెలవుతీసికొనితగిన పాత్రములనుసమకూర్చెదను.

సూత్ర—చెలీ! మంచిది. మనము ప్రదర్శింపఁబోవు నాటకమునకు ముందు బుతువు ణకావసేయుము.

నటి—దేవా! ఏయుతువు వర్ణించను?

సూత్ర—ఎల్లఋతువులనిత్ప్పు వసంతబుతువును వర్ణింపుము.

నటి—చిత్తము. లయగ్రాహి.

కాంత లనిశంబునిజ ♦ కాంతులనుగోరిసమి
సెంతయును సౌరభల ♦ తాంతవనకేళి
స్వాంతము లగుచుండ నిరు ♦ [illegible]
సంతతులుగిరముల ♦ సంతమగఁ గూయున్
దంతశశదంతరద ♦ జంతుఘ[illegible]
వంతిముఖభూజములు ♦ సాంతముగఁ బూయున్
వృంతములు గల్గిన ల ♦ తాంతములుతీవెలువ
సంతుసికిఁ జేరులుగ ♦ వింతచేలువొప్పన్. 7

సూత్ర—ఆహా! కల్యాణీ! త్వదీయగాన మాధుర్యము వకంబుగోల్లాసముగా నున్నయది. ఆసియుసంగాక.

తే. గీ. సఖియనీ గానషడ్జము ♦ స్వరముఁ విని
తలఁకి దర్వీకరంబులు ♦ తలలువంచి
ప్రాణరక్షణకోరకునై ♦ పరుగు లిడుచు
సెలవుగనలేక పుట్టలో ♦ నిలచియుండె. 8

నటి—నాథా! నన్నీసభామధ్యమందిట్లు నిరసనసేయుట భావ్యమేనా?

సూత్ర—ప్రేయసీ? నీవెటులఁ దలంచితివి.

నటి—ఆర్యా! "శిశుర్వేత్తిపశుర్వేత్తివేత్తిగానరసంఫణీ" అని శాస్త్రమేకదా. ఇప్పుడు నాసంగీతనైపుణ్యమునకుఁ బాములు తలలువంచి పుట్టలలోఁ జొచ్చెనని సెలవిచ్చుటఁజూడఁగా, (———)

సూత్ర—ఓసి వెఱ్ఱిదానా! "షడ్జమ్ మయూరోవదతి" అని సంగీతశాస్త్రము తెల్పుచున్నయది. అనఁగా షడ్జమ స్వరము నెమలికూతపలెయుండును. మయూరములకు [illegible] వినఁగానే ప్రాణభయము కలుగునేమో [illegible]ంటి.

నటి—నాథా! కేకియందు సౌందర్యమున్నదిగాని [illegible] సొంపుగా నుండునా?

సూత్ర—నర్మవాటాలకుఁ బరిహసించితిని.

నటి—ప్రాణేశా! నేటిదినమున రత్నదేశ నివాసు లత్యంత కుతూహలమగ్నమానసులై యుండుటకుఁ గారణమేమి?

సూత్ర—ప్రియసీ! తే. గీ. ప్రజలసేమంబరయుగా ♦ ప్రభాకరుండు
తనదుప్రియపుత్రితోరాగ ♦ తనయుతోడ
మంత్రియుగ్మంబుభటులుసా ♦ మంతులాది
కొలువఁగొలువలోనికిఁజన ♦ దలఁచిరబల 9

నటి—ప్రియా! అయ్యది రాజులకు ధర్మమే. అందులకయి యీప్రజలకింత యానందమేల.

సూత్ర—ఓసీ! వారిదుర్దశ ప్రభునితో మనవిఁ జేసుకొన్న దానికిఁ దగిన సదుపాయముఁజేయుదురు. ఇదిగాక యీనృపుని పితృవ్య పుత్రుండగు దుష్కులుని దుర్వర్తనంబులుఁ జెప్పి శిక్షవిధింప వేడుకొందురు. దానివలన యీరీవారలు మిక్కిలి సుఖముగా నుండెదరు.

నటి—సఖా! అటులైనచో మనమిచట నిలుచుట కర్జంబుకాదు పోదము రండు.

సూత్ర—మంచిది.

(అని యిద్దరు నిష్క్రమింపుచున్నారు.)

ప్రస్తావన ముగిసినది

ఈపై ప్రస్తావన కొంకుదురు గ్రామవాసియుండున్ను, అయినాపురపు సుందరరామయ్యగారి ప్రియస్నేహితుఁడున్ను, ఆయిన సబ్బెళ్ళ రామిరెడ్డి వలన వ్రాయబడినది.

లాల్ గోహారు
అను
జయచంద్ర చంద్రరేఖా విజయము.

ప్రథమాంకము

[ప్రభాకరుని కొల్వు.]

(ప్రభాకరుఁడు తన కుమారుఁడగు జయచంద్రుని, కుమార్తెయగు చంద్రరేఖను, నిరుపక్కల నిడుకొని మంత్రి సామంతాది జనంబులను, భటులును, గొల్చుచుండ, మంత్రులను జూచి)

ప్రభా—సచివాగ్రణులారా? మనపురజనులందఱును,

సంసారములతోడి ♦ సంపదలనుగూడి, సుఖముగావర్ధిల్లుచుండిరిగద
వంశానురాగులై ♦ వర్ణాశ్రమవిధుల, నందజహాయుగొల్చు ♦ చుండిరిగద
[illegible] ధర్మపరత ♦ నుండిరిగద
జారచోరదురాప ♦ చారము [illegible] ♦ యుండిరిగద

మతి—గీ. దైవమనుకూలుఁడైమన ♦ దతినిఁజేరనరులుమనరాజ్యమందు [illegible]
సర్వశక్తుల ప్రభువరు ♦ లుర్విసేల మహికిఁగొదవేలఁ గల్గునో ♦ మానవేంద్ర

సత్య—రత్నగిరీంద్రా! తమతో నెద్దియో మనవిఁ జేసుకొనుటకు పురజనులు వచ్చియున్నవారు.

[ఒక వైపునుండి ప్రజలుప్రవేశించుచు.]

హిందూస్తానిరాగం.

భూపతియీపురమందున । కాపురమేపారగ వీడెగదహో।
కాపాడావే । పాపము మే మాగగ లేమి క్రియన్నన్నా॥ భూప॥
దేవర యేమని వర్ణింపము । వీాయనుజాఁడు పెట్టెడుబాధలను।
మత్సరమో । యుత్సవమో । దైవమెఱింగెడు నయ్యయ్యో॥ భూప॥
ఆతనిదుష్కృత । కృత్యములెంచుట । మాతరమగు ననితలఁచను।
భూతలనా । ధాతనిపని । ధాతయెఱింగెడునా హాహా భూప॥
ఈక్షణమాతని । పక్షముమానిక । శిక్షోనరించిట।
రక్షించవిలే । కక్షయమెత్తగు । కక్షలకేగెద మకటకటా॥ భూప॥

మొద—ఆర్యా! కం. కలిమినిబలిమిని నీకీ
బలుమీసములేలయంచు ♦ బట్టికటాయీ
ర్యొలులూగఁగ వ్యధకోర్వక్
నిలుపోపక నెట్టఁగినిసి ♦ నిర్దయమోదున్ 3

ప్రభా—ఆహా! యెంతదుర్మార్గత.

మరి—ఆతఁడుచేయు దుష్కార్యములలో నిదియొకకార్యమా?

రెండ—మానవేశా! షేము తమ దర్శనమునకు వచ్చుచుండ దారిలో.

క. జవరాలొక్క తెగనితా, జవమునవెదురేగినిల్చి ♦ చానా! నవలా!
నవులాటగాదు నాతోఁ, గవయుమని జవిరి పరుగిడెఁ ♦ గతినాత్మండై. 4

ప్రభా—హరిహరీ [అని చెవులు మూసుకొనుచున్నాఁడు.]

మూడు—రాజశేఖరా! నిన్నసాయంకాలమున యాదుశ్శీలుఁడు.

మత్తకోకిల. కల్యఁగానక మేనెఱుంగక ♦ గట్టుపుట్టములూడఁగా
మెల్లమెల్లనదూలుచుంబడి ♦ మెల్లమెల్లగ లేచియుం
దల్లనల్లన పోవుపాంధుల ♦ నడ్డగించుచు మె[illegible]
కల్లుచేఁగద యీామహాత్మ[illegible] భూపల.

ప్రభా—అన్నన్నా! [illegible]

నాలు—[illegible] నాలు దిసాలకిరిందట కొందఱుమందయానలు [illegible] మందగమనంబుల నొంటరిఁ బోవుచునందందమాయొక కుం దరదనముందుకేగి, మరునందదికి తాళఁజాలనని చిటికెలువైచుచు.

కం. ఇవివరకిభుని * కెందరిగాఁతులను, నిందునిభాస్యల * నీటునని

ముదితనుబోలిన * మోహనరూపము, ముద్దులగుమ్మను * మున్నెపుడున్
గదియఁగలేదని * కాగిటచేర్చి వి, కారికనవ్వుచు * కాంక్షను తా
నదిమినవెన్కటి * యబ్జముఖు ల్భయ, మందిరియద్భుత * మయ్యోనృపా. 6

ప్రభా—ఆహా! యెంత క్రూరకృత్యము.

అయి—రాజా! బ్రాందిసీసాను కేలంబట్టుకొని తెఱవున కడ్డముగానిలువఁ బడి నాట్యముఁ జేయుచు,

భువ. సుం. చక్కపగడది ♦ సతియటన్నను ♦ జచ్చునీదగుకాయనే
డొక్కదచ్చిని ♦ యక్కడంచెద ♦ యొక్కనిమిషములోనల
ద్దెక్కఁజూడమి ♦ జేతీవంచ ♦ యెంచుమటంచుతనకున్
బ్రిక్కనేగుడు ♦ వారలం గని ♦ బట్టివెంటను తఱుమునో. 7

ప్రభా—ఇసీ! యెంతదుర్మార్గము.

ఆర—భూపతులావతంసా! మార్గమున కొకప్రక్కగాఁ గూర్చుండి యిటునటుఁబోవుప్రయాణికులం బిల్వనారంభించినవారలు.

చ. పిలచినఁబల్కనేను నిను ♦ బిల్వగలేదను పట్టికొట్టఁగా
బలుకక యూరకుండునెడ ♦ బల్కవుపిల్చిన గర్వమానరే
నిలు వెటుబోదుపంచుఁబడ ♦ నిట్టిశిరంబున మోదుగట్టిచే
ప్ర—చిలిపితనంబుఁజూడఁగ వి ♦ చిత్రము గాదొకొ యెట్టివారికిన్. 8

ఏడవ—అధిపా! "పిల్లికిఁ జెలగాటము, ఎలుకకు ప్రాణసంకటము" అనురీతి దమబోటిఘనులకు విచిత్రము గాని, మాయట్టి యల్పులకు దరిద్ర్యనాశనమే కాకుండ మానప్రాణభీతిగా నున్నయది. ఎట్టులన సిగ్గవిడనాడి చెప్పెద.

సీ. ఆరామమందున ♦ నారామతోఁగూడ, నిదురింప నడురేయి ♦ నదియెఱింగి
ప్రాకారకుడ్యంబు ♦ నేకాంతముగదాఁటి, పర్యంకశయనయా ♦ పంకజాక్షి
పైబడనుంకిప ♦ భామయు బెగడొంది, దిగ్గన మేల్కాంచి ♦ సిగ్గువిడిచి
కన్నులెఱ్ఱగఁజేసి ♦ మిన్నెగిరెటట్టు, కూఁకలువేయంగ ♦ గు[illegible]విసి

తే. గీ. లేచునంతనఁదొడవులు ♦ నాఁచుకొనగ
గినిసిపైబడఁ బానతా ♦ డనమొసర్చెఁ
తో[illegible]ప్రాణావశిష్టుఁగఁ ♦ జేసిపారె

ప్రభా—కట్టియిటువంటివాని పైఁ ♦ గరుణయేల.

ఎని—ఓనరపతీ! మనుజాల సంగతి యటుండఁగా నోరెఱుంగని చతుష్పాదజంతువుల [illegible]

చ. ఖరమొకటానిఁబట్టుకొని ♦ కాళ్ళకుఁ దోకకుయాకులన్
సరగునఁగట్టినిప్పునిడఁ ♦ జయ్యన మంటలు గ్రమ్మ మేనుపైఁ
బురబురఁ బొక్కులెత్త వ్యథఁ ♦ బొందఁగఁ జాలక పారిపోవఁగాఁ
గరములు తట్టుచున్న గెను ♦

ప్రభా— కట్టడికార్యము లెట్టుచేనగున్. 10

సౌమిత్రి— ఓమర్త్యాధిపా! జంతువులసంగతి యటుండఁగా నెంతకఠినాత్ములకైనను బిడ్డలనినవో నుల్లము కఱుఁగక మానదుకదా! అట్టిపసికూనలు.

ఉ. బారులుగట్టిపాటలను ♦ బాడుచు నాడుచు నుత్సుకంబుతోఁ
దీరుగఁ బోవువారిగని ♦ తీవ్రము గాఁదరిఁజేరఁజేరి ని
ష్కారణమైన నేరమును ♦ గల్పనజేసి యకారణంబుగా
గారడిబుద్ధిపోదు
గని ♦ కారముఁ జెందని జన్మయేలకో 11

వది— ఓరాజశేఖరా! వేయేలా, యాదుష్టులని శిక్షింపకుండిన

తే. గీ. కాపురంబులు విడనాడి ♦ కానకేగి
పత్రఫలములు తినినైన ♦ బ్రతుకవచ్చు
నెంత సిరియున్న నీలాటి ♦ [illegible]ంతలకట
యనుభవింపగ శక్యమే ♦ యజునికైన. 12

ప్రభా—[మింటివెస జూచుచున్నాఁడు]

ఒకస్త్రీ— రాజా! "రక్షించురక్షించు" (అని రాజుముందు నిలుచును.)

[రాజాశ్చర్యము నభినయించుచున్నాఁడు]

[మనుష్యసంఘము నివ్వెరపాటితో నొకప్రక్కన నిలువఁబడియుండెను.)

దుష్టు. (తెఱలో) మత్త. "బాలరో యిక పారిపోతిని ♦ బాగుబాగని" యెంచకే
వీలుగాదని యూరకుంటిని భీతిచేతను గాదె భూ
పాలుఁడుండిన నాకులక్ష్యమె ♦ బట్టకుండిన నెట్లిదు
ష్టులుఁడంచును బిల్వబోకుము చేడిరో! యిదియెట్టుగా
[అని వెనుకకు బోవుచున్నాఁడు.]

స్త్రీ— [విచారముతో] దేవా! మీపినతండ్రి పుత్రుఁడొనరించు దుష్కృత్యములఁజూచి యూరకుండుట తమబోటి సాధు సజ్జనులకు ధర్మమా? [illegible]యట్టి [illegible] కర్మమా?

ప్రభా— అహా! ఏమి వీనిదౌర్జన్యము!

మతి— నృపశిఖామణీ! వీరిమాటలు పాటిసేయక యూరకున్నను, నిప్పుడు నిదర్శనముగాఁ జూచితిరిగదా.

ప్రభా— సచివాగ్రణీ! యాతనిసంగతి యిదివఱకే నెఱుంగుదును

సత్య.—(రాజునుద్దేశించి)

ఉ. భూపకులాగ్రగణ్య! గన ♦ భూజనపుణ్య పరాక్రమవిక్రమా
టోపభుజాబలాఢ్య సుగు ♦ ణోజ్వల సుందరమూర్తి! యొల్లడన్
మీపినతండ్రి యాత్మజుఁడు ♦ మేదినిపై నొనరించు దుష్కృతుల్
శ్రీపతికైన లెక్కఁగొన ♦ జెల్లునె! సర్వము నిండియుండినన్.

వేయియనేల? జారచోరగుణంబులం దాటితేటి వేఁట పాన జూదంబులకు మేటియై మన్నుమిన్ను గానక వర్తించుచున్నవాఁడు. కావున నుపేక్షంజేసి శిక్షయొనరింపకున్న, నాతని దౌర్జన్యమును మనము వృద్ధిఁబొందించినవారమగుదుము. అదియునుంగాక మన కాతనివలన ముందెద్దియైనను గీడు మూడక మానదు.

ప్రభా—(కుమారునివంకఁ దిలకించి) కుమారా! యిదివఱలో మనదుష్టులని చెడునడతలను సహించి యూరకుంటినిగాని, యంతకంతకు వానిదుర్జనత్వము హెచ్చుచున్నయది.

ఉ. ఈతని జంపనామదికి ♦ నెంతయు నిష్టములేదుగాని యీ
రీతినియూరకుండునెడ ♦ శ్రేయము గాదు ప్రజాళికెంతయున్
భీతియొకింతలేక గడు ♦ బేరిజవృత్తిఁ జరించుచుండు నీ
పాతకి జంపినంగలదె ♦ పాపము నేఁడు కుమారశేఖరా. 15

అయినను యుష్మదభిప్రాయంబు నెఱింగి మెలంగువాఁడ. దీనికర్తవ్యంబెద్దియో యాలోచింపుము.

జయ— పెద్దలు తమరును, మంత్రులు నుండఁగా నాకుమాత్రము తెలియునా? అయినను, తే. గీ. సంకెలలువేసి మన చెర ♦ సాలయందు
నుంచి మఱిబుద్ధిరా విడిపింపవచ్చు
గాని యిట్టిదుర్వాదులు ♦ కరముపిమ్మట
ధర్మమనుచును దలఁపనో ♦ తండ్రి వేను.

ప్రభా— బాలకా! నీవు చెప్పినది బాగుగానున్నది. (అని భటులవైపుజూచి) ఓరీభటులారా! తే. గీ. ఎల్లి యాతనికడకు మీ ♦ రేఁగిపోయి
బట్టి సంకెలలువైచి ♦ కొట్టులోనఁ
బెట్టియావల సభకును ♦ వేగిరముగ
రండు లే[illegible] మిమ్ములఁ ♦ గండడంతు. 17

భటులు—చిత్తము స్వామీ. (అనిపోవుచున్నారు.)

ప్రభా—(ప్రజలవైపుఁజూచి) ఆతని రేపటిదినమున గారాగృహబద్ధునిగాఁ జేయుచున్నాము. మీమీ నివాసములకుం బొండు.

ప్రజలు—చిత్తము మహారాజా! తమబిడ్డలము మమ్ము నేలాగు రక్షించెదరో!

(అని సంతోషముతోఁ బోవుచున్నారు.)

(స్త్రీయును వారి వెంబడి నిష్క్రమించు చున్నది)

ప్రభా—మంత్రిపుంగవా! యింక నేమైనా తగవులు కలవా?

(అంత నొకభటుఁడు ప్రవేశించి)

భటు—మహారాజా! తే. గీ. భామలిద్దరు గాంచంగ ♦ బాలుఁ నొకని
వెంటబెట్టుక యీసభా ♦ మంటపమున
కావలిద్వారమందు మీ ♦ యాజ్ఞకొఱకు
నిలచియున్నార లాజ్ఞయే ♦ కొలువుఁ జేర.

ప్రభా—ఓరీ! త్వరితముగా నిటుఁదోడ్కొనిరమ్ము.

భటు—చిత్తము. (అనిపోయి యిరువురుస్త్రీలతోను అయిదు సం॥ ల వయస్సుగల బాలునితోను బ్రవేశించుచున్నాడు. పిల్లవానిని మధ్యనిలిపి స్త్రీలిద్దఱు చెరియొకప్రక్క నిలువఁబడినారు.)

ప్రభా—ఇదియేమిటి?

మొ-స్త్రీ—దేవా! యీతడు నాకుమారుఁడు.

రెం-స్త్రీ—రాజా! యీతఁడు నాపుత్రుఁడు.

ప్రభా—ఆపిల్లవానిని మీరిద్దరు నొక్కసారిగఁ బిల్వఁడు చూతము.

మొ-స్త్రీ—పంక్తివృత్తము. చిన్నికుమారా ♦ యెన్నడినిత్తున్
వెన్నయు బాలున్ ♦ దిన్నగ రమ్మా. 19

(అనిపిల్వఁగానే యామెయొద్దకుఁ బోవుచున్నాఁడు.)

రెం-స్త్రీ—సరలతావృత్తము. మురుగులు గొల్సుల్ ♦ యరయఁగ నీకున్
సరగున నిత్తున్ ♦ పరగు సరమ్మా. 20

[ఆమె వద్దనుంచి యీమెవద్దకువచ్చి తిరుగ మధ్యను నిలుచున్నాడు.]

ప్రభా—(ఇంచుక నేపాలోచించి) వత్సా! నీబుద్ధికుశలతఁ జూడవలెనని యున్నది కావున నీతగవుఁ దీర్పుము.

జయ—చిత్తము. (అని భటునిఁ దెసఁజూచి)

విభూతి. నిల్వకుండ పొమ్మికన్ ♦ పల్వురుండఁగా సభన్
పిల్వమొక్క సూనునిన్ ♦ కొల్వులోనికిప్పుడే. 21

భటు—చిత్తము. (అని నిష్క్రమించి తలారితోఁ దిరుగఁ బ్రవేశించును)

తలా—నమస్కారము స్వామీ! ఏమిశెలవు?

జయ—రుగ్మ. ఓరితలారీ ♦ యొయ్యనబాలున్, చేరి కరాంకిన్ ♦ జీల్చుము వేగన్
సౌరుదలిర్పన్ ♦ సభ్యులు మెచ్చన్, వారికొసంగన్ ♦ వాదము తీరున్

చంద్రి—అన్నా! ఏల? నిష్కారణముగా బాలునిఁ జీల్చి నానతిచ్చెదవు?

జయ—అమ్మా! నీకు తెలియ దూరకొమ్ము.

తలా—చిత్తము దేవా! (అని నఱుకఁబోవుచున్నాఁడు)

మొ-స్త్రీ—అ, అ, అ.

[అనితలారియొక్క ఖడ్గమునుబట్టుకొని జయచంద్రునితో విచారముగా]

ఉ. బాలుని జంపఁజేయి యెటుఁ ♦ బాల్పడు నక్కట నాకునిప్పుడీ
బాలునిలోన నిల్లు సగ ♦ పాలు నొసంగఁగవద్దు గానికీ
మేలగు నిచ్చినం బ్రీతికి ♦ మేదినిపై తిరుగాడుచున్నచోఁ
జాలమనంబునం దెపుడు ♦ సంతస మొందుదు రాజశేఖరా. 23

జయ—[ఆలాగు వచించు మొదటిస్త్రీనింజూచి సంతోషముతో]

మృగీవృ. బాలనో ♦ మేలుగా, బాళితో ♦ బాలునిన్. 24
ఇచ్చితిన్ ♦ మెచ్చితిన్, జెచ్చెరన్ ♦ బుచ్చుకో. 25

మొ-స్త్రీ—మహాప్రసాదము. (అని బాలునియెత్తుకొనుచున్నది)

జయ—[రెండవస్త్రీపైపుఁజూచి కోపముతో] ఓభటులార!

తే. గీ. సంకెలలు వేసి దీనిని ♦ శంకలేక
యుంచుడీ చెఱసాలయం ♦ దించుకయును
జంకులేకను మాయొద్ద ♦ బొంకులాడ
నెంతకైనను నెఱజాణ ♦ వింతినీవు. 26

భటు—చిత్తము. (అని యామెను దీసికొనిపోవుచున్నారు.)

మొ-స్త్రీ—రాజా! నాకుఁ బుత్రదానముఁ జేసినారు. మీకు బెక్కువందనములు, సెలవొసంగితిరేని పోయెద

ప్రభా—మంచిది.

(స్త్రీ నిష్క్రమించుచున్నది.)

చంద్రి—నాన్నగారు! సాయంసంధ్యా సమయము కావచ్చినది సెలవొసంగితిరేని యుద్యానవనమునకు కేళీవిహారార్థమై బోవ నుద్యుక్తురాలనైయున్నాను.

ప్రభా—(ఆమెను ముద్దుబెట్టుకొని) అమాత్యరత్నములారా! నేటిదినము తగవుల తీర్పుతోనే కాలయాపన మైనది. రేపటిదినము దేశక్షేమ మరయుదము. మనముకూడ నుద్యానవన విహారార్థమై పోదమురండు.

మంత్రిలు—మంచిది.

(అని నిష్క్రమించుచున్నారు.)

తే. గీ. ధాత్రినయినాపురవు వంశ ♦ ధార్మికులగు
సోమసుందరాంబల ♦ ప్రియతనూజుఁడై
యలఘుసుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపై ♦ వరలుగాత.

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము.

ద్వితీయాంకము

ప్రథమరంగము.

[రత్నగిరిపురము వెలుపలబయలు, సారాపాకనుండి దుశ్శీలుఁడు, దుర్బుద్ధి సారాసీసాలొకచేతి నుంచుకొని ప్రవేశించుచున్నారు.]

దుశ్శీ—(సారాసీసాను చేతిలోఁ బెట్టుకొని)

సీ. ఇయ్యదియేకదా ♦ నెయ్యముత్క్షణములో నొనగూర్చుటకుమంచి ♦ యనుఁగుమందు
ఇయ్యదియేకదా ♦ కయ్యామందటువంటి, శూరుల నెదిరింప ♦ ధీరుబంటు
ఇయ్యదియేకదా ♦ గుయ్యోడవైనను, జారచోరతకును ♦ కూరిమి చెలి
ఇయ్యదియేకదా ♦ చయ్యనమోక్షంబు, పొసఁగఁజేయుటకు న ♦ మ్ముక్తి పథము
బుద్ధి తాఁగని జన్మంబు ♦ గడ్డిపరక తోటిదైనను సరిగాదు ♦ తులువులకట
దీని నిందింపనెంతురు ♦ మానసమున నట్టివారల కుండు నే ♦ పుట్టుగతులు.

[అని తిరుగ ద్రావుచున్నాఁడు.]

దుర్బు—అన్నా! దుశ్శీలా!

పంచ. అశేయరేయలే యిదేటి ♦ యద్భుతంబు త్రాగిందిరా
పరాక్రమీనుడైనగాని ♦ పౌరుషంబు గొల్పురా
శరీర రోగమెల్లఁద్రోచి ♦ సౌఖ్యమిచ్చిబ్రోచురా
ధరన్ననంగ దీనితో స ♦ ధర్మ మేది యౌనురా.

దుశ్శీ—(మఱియొకసారి పుచ్చుకొని తేన్పుతో) పహ్వా! యేమి? యారుచి! ఏమి యాకైపు! ఏమాధునితమాషా! ఏమీయానందము!

(ఇద్దరును యొడ్డితెడ్డెముగా నాట్యముఁజేయుచు)

శ్యామరాగం, ఆదితాళం.

దుర్బు— ఏమని సెప్పూదు ♦ యేమని సెప్పూటు
ఏమని సెప్పూదు ♦ యీబ్రాంది మహిమ నిక
కామంధకారులకు ♦ బేగ్రిమనోనగూర్చునార॥ ఏమని॥

దుశ్శీ— ఇల్లైనగాని మఱి ♦ యిల్లాలినైనఁ గాని
మళ్ళైనగాని క్రియ ♦ మందఁజేసి త్రాగవలె॥ ఏమని॥

దుర్బు— కుత్తుకల్వీడిన ♦ నెత్తూరుల్ కారిన
చిత్తామొకించుక ♦ జెదరనీయునిబంటు॥ ఏమని॥

దుశ్శీ— క్షీరముల్ కానిమ్ము ♦ చెరకుసారమేకానిమ్ము
పేరైన యీచిగురు ♦ సారాయికిసరియానె॥ ఏమని॥

దుర్బు— ఉద్యోగాలుండిన ♦ యీశ్వైలుచుండిన
సద్విద్యలెన్నున్న ♦ వెలయునె? యిదిలేకున్న॥ ఏమని॥

దుశ్శీ— కవికైనగాని ♦ యీ రవికైనగాని రఘు
ధవునికైనగాని ♦ తరమా నెవర్ణింప. ఏమని॥

[అని యొకరిపైనొకరు పడుచున్నారు.]

దుర్బు— (స్మారగళముఁదెలిసి కోపముతో)

ఉత్సాహసుగంధి.

త్రాగుపోతత్రాగుపోత ♦ తప్పద్రాగుటన్ కడున్
జోగులాడ గచ్చలూడ ♦ జుట్టువీడగా వడిన్
సేగిసేయనెంచినావొ ♦ ఛీయికన్నినున్విడన్
వీఁగడంతుబోరపోర ♦ (అనితన్నుచు) విక్కలెల్లవీడుమీ. 4

దుశ్శీ—(లేచి కోపముతో) త్రాగుపోతు గాడిదకొడకా! నేనేనా గాజులువైచుకొన్నవాఁడను (అనిమీఁదపయిఁబడి పాదతాడనముఁ జేయుచు)

సమానిని.। ఛీదురాత్మనీవఘరన్, నాదు కత్తివేట్లునకీ
మీఁదఁ గతఁవొదువోకో, వాదమేల వీడితికన్ 5

దుర్బు—(కన్నీరునింపుచు) అదిగో మనయన్నయగు దుశ్శేష్టుండిటు వచ్చుచున్నవాఁడు. ఆతనితో మనపోట్లాటకు గారణముఁజెప్పుదము. మన నేరము బాగుగా విమర్శింపఁగలఁడు.

దుశ్శీ—మంచిది.

దుశ్శే—(భంగుబుడ్డినిజేతఁబట్టుకొని పాడుచు ప్రవేశించుచున్నాఁడు.)

పికనాదము. భంగుద్రాగకయున్న ♦ వానికి జన్మమేలకో
యంగనామణిగూడి ♦ యాడనిప్రాయమేలకో
సంగడీంద్రనుతోడ ♦ సౌఖ్యవిహారమైయొకో
టింగురంగయటంచు ♦ తీవిగబోకనేలకో. 6

(దుశ్శీల దుర్బుద్ధులు వానింగౌగలించుకొనుచున్నారు.)

దుర్బు—అన్నా! కూర్చుండుము.

దుశ్శీ—అన్నాయేది ఆభంగుబుడ్డి (అనిచేతంబట్టికొని) వహ్వా! యేమి?

తరంగిణి. కలంజిభంగువిస్కి ♦ కల్లుబ్రాందు లాదిగా
గలట్టిమత్తునిచ్చు ♦ కార్యదివ్యసంతతి
న్నిలానినీలచెల్మి ♦ వీటినిన్ సృజించెనీ
యిలాయెవండొవాని ♦ కేనుమ్రొక్కెదన్ మదిన్ 7

(అని మఱలం ద్రాగుచున్నాఁడు.)

దుర్బు—అన్నా! యిదీ చూతము (అని కొంచెము పుచ్చుకొని) వహ్వా.

భంగేత్రాగవలె ♦ బాలనేపొందవలె
యింగితమెఱుగని ♦ యింతులచెల్మియేల. భంగే. 8

(అని పాడుచున్నాఁడు.)

దుశ్శే—మనగానపానవిద్యల సంగతి యందఱెఱింగినదియె. వాఁటికేమి గాని నేనొక్కచిన్నమాట వినియున్నాను.

దుశ్శీ—అదియేది. మనసంగతి కాదుగదా?

దుశ్శే—అది మనసంగతిగాకున్న నాకేల?

దుర్బు—జాగుసేయక వేగవచింపుము.

దుశ్శే—ఏమియున్నది. నేటితో మనపనిసరి.

దుశ్శీ—ఏమి? నలిపినలిపి జంపెదవు. త్వరగా వాకుృచ్చుము.

దుశ్శే—మీ కృత్యములు సరిగాలేవని యూరివారలు రాజుతో మొఱపెట్టుకొనఁగా మిమ్మును గారాగృహబద్ధునిగాఁ జేయనెంచెనే.

దుశ్శీ—నేను కొంచెము చూచాయగా పురజనుల ముఖవర్చస్సువలనఁ దెలిసుకొంటిని. గాని బాగుగాఁ దెలియకూరకుంటిని.

దుర్బు—ఏమీ ప్రభాకరుని మాధ్యము!

దుశ్శీ—ఔరా! ప్రభాకర! దుర్గుణగణాకర! (అనిలేచి)

ఉ. తెలియవో కండ్లుగానవో వి ♦ దేహుఁడనై తివటంచు నెంచితో
తలఁచవో నీకు నేను యమ ♦ ధర్మజుఁడంచును, నాదు సద్భుజా
బలము నెఱుంగవో తులువ ♦ బందిగ మండెనబెట్టనెంచ నే
నలగిన మూఢుమాతురాలు ధ ♦ యంపడనీవన నాకులత్యమే. 3

కానిమ్ము. నీకుమృత్యువుసమీపించనది. లేకున్నయిట్టి దుర్బుద్ధిపుట్టదు.

(అని తిఱుగఁ గూర్చునఁబోవుచున్నాఁడు.)

దుశ్చే—(లేచి) మిత్రమా! యాలసింపరాదు. "ఆలస్య మమృతం విషమ్మని యెఱుంగవే? (అని మిత్రుని చేయిఁబట్టుకొని పైకి నెత్తుచు)

శ్యామారాగం, ఆదితాళం.

రారా పోదాము ♦ రత్నగిరి మేడాకు,
యీ రేయి యా తేని ♦ బిరాన బరిమార్ప॥ రారా॥
ధీరాత యాతని ♦ దారాను వేఁబట్టి,
మారూని కేళికి ♦ జేరాదీయవలె॥ రారా॥
చారులౌ యాజయ ♦ చంద్ర చంద్రిలాను,
క్రూరాతజంపంగ ♦ ఘోరాటవీకంప॥ రారా॥
తీరుగా నొకసారి ♦ త్రిమూర్తులడ్డైన,
వారింపఁగలండె ♦ వహ్వా మనకృత్యముల్॥ రారా॥

(అని యొకరిచేయి నొకరుపట్టుకొని గంతులువైచుచుఁ బోవుచున్నారు.)

[యవనిక జారును.]

ద్వితీయరంగము.

[ప్రభాకరుఁడు భార్యతో మేడమీద నిదురించుచుండఁగా, దుశ్శీలుఁడు, దుర్బుద్ధి, దుశ్చేష్టుఁడు ప్రవేశించుచున్నారు.]

దుశ్శీ—మిత్రులారా! మీరీకవాటమువద్ద మీ మాయాయుధములతో సిద్ధముగానుండుఁడు. నే లోపలంబ్రవేశించి యా తెనిఁబట్టలోక పట్టాభిషిక్తునిగాఁ జేసివచ్చెద. వాఁడిట్టియయిన తోనిచేకూరునప్పుడు మిమ్ములను సంజ్ఞాపూర్వకముగాఁ బిలచెద.

దుర్బు—మంచిది. ఇదిగో కైజారులను వరలనుండి తీసెదము (అని తీసిపట్టుకొని—యున్నాఁడు.)

దుశ్చే—వేగమే యానృపుని బిలుకుమార్చి యాతనిరాణిం దోడ్తెమ్ము.

దుశ్శీ—అదియెంతపని.

(అని లోనఁ బ్రవేశించుచున్నాఁడు. మేడగదిలో నాక్రందనధ్వని,
(హా నాథా! హా ప్రాణేశ్వరా! అని యేడ్పువినఁబడుచున్నది)

దుశ్శీ-(సుశీలతో) ప్రాణేశ్వరీ! యెక్కడిప్రాణేశ్వరుఁడు. అతడిప్పుడు ప్రాణవిసర్జనుఁడయినాఁడు. ఇటురమ్ము. (అని ఆమెను గది నుండితీసికొనివచ్చి.)

[illegible] బాలనీదు వల్లభుంగ్ర ♦ ప్రాణపాలిచేసితిన్
జాలమేల వేళమించెఁ ♦ జానరోతదీయభూ
పాలుమూరుగావెసంశు ♦ భంబొసంగ నీవున
న్నేలుకొమ్మ రమ్మికొమ్మ ♦ యిచ్చవచ్చినట్టుగా.

సుశీ—(గదిపైపుజూచి) హాప్రియా! (అని నేలపయిఁబడుచున్నది.)

దుశ్శీ—(ఆమెహస్తమునుఁబట్టుకొని నేవనెత్తి)

లయగ్రాహి. సుందరిమదీయహృద ♦ యేందిరత్వదీయముఖ
మిందునరవిందమును ♦ నిందయొనరించున్
డెందముమనోజకోల ♦ నందమిసినుంగలయ
గుందుచును బాధలను ♦ బొందెదనుగాదే
యిందుముఖిమన్మథుని ♦ తొందరకుఁ దాళనిక
సందిటనుజేర్పవెయ ♦ మందగతి నేని
యందమునుజూచిభ్రమ ♦ జెందినినుఁబొందుటకు
నిందునరుదెంచితిని ♦ సందియమికేలన్ 2

సుశీ—(విచారముతో)

ఉ. ఏలరయిట్టితుచ్ఛగుణ ♦ మేలనుగల్గెమదీయనాథునిం
దూలగ నేసినాఁడ వయొ ♦ దోష మొకించుక లేద యుండినం
జాలి యొకింతలేక యిటు ♦ జంపుటమేలె దయావిహీనదు
శ్శీలుఁడవంచుఁ బిల్చుటకుఁ ♦ జేకురు సార్థకనామమిప్పుడున్.

దుశ్శీ—(కోపముతో) ఛీ.

దుర్మతీ. ప్రలాపినీ యిటు ప్రేలా, విలాపము ల్వీడకున్నా
యిలాపయింబడ నెట్టి, తలన్ కటారిని ద్రుంతున్.

(అని ఖడ్గమును జూపుచున్నాఁడు)

సుశీ—(గడగడ వడంకుచున్నది.)

దుశ్శీ—(ఆమెచేతిఁగుఁ బట్టుకొని లాగుచు)

క. వీలాజాలము చేసెద, దేలా యో బేలబాల ♦ యిటు పైపైన్నిం
కేలీల వేలుకొనెదొను, శీలా! మది సిగ్గదేల ♦ చేకొనఁగదవే 5

సుశీ—(సవిచారముతో) ఓరీ నిర్దయాత్మ! భర్తను జంపినదే కాక నన్నిటుల బాములు బెట్టుట నీకు న్యాయమా!

దుశ్చే—పోయిన భర్త తిరిగి వచ్చునా?

దుశ్శీ— లయగ్రాహి.

చొక్కులను వేలుదొర ♦ దిక్కరనుజేయఁగదె
చక్కని ముఖాబ్జమిక ♦ నెక్కుడనుజూడన్
ముక్కుతిలపుష్పమును ♦ జెక్కుళులు నద్దముల
నెక్కొనిన నంటులను ♦ మిక్కిలి తొడల్ పెం
పెక్కనగచుండుగదె ♦ చక్కని కుచద్వయము
జక్కవల నెల్లనెక ♦ సెక్కములఁ జేయున్
టెక్కులను మానిదయ ♦ నెక్కుడుగఁ జూపి చెలి
గ్రక్కున ననుఁ బ్రోవగదె ♦ మక్కువలు దీరన్॥ 8

(అని పైటచెఱఁగును బిగియలాగుచున్నాఁడు.)

సుశీ—(స్వగతమున) హా దైవమా! భర్త వియోగమునకై యార్తి జెందుచుండఁగా నీదురాత్ముఁడు చేతోజాతశస్త్రజాల దహ్యమాన మానసుండై కారులఱచుచున్నవాఁడు. ఈతుచ్ఛునితో మాటలాడరాదు. కాని సమయము దప్పివచ్చినది గనుక మానము గాపాడుకొనుటకై యొకమాట చెప్పెదను.

సీ. సీతామహాదేవిఁ ♦ జెరబట్టినట్టియా, దశకంధరుండును ♦ దగ్గఁడయ్యె
పాంచాలిఁ గోరియా ♦ పాపాత్ముఁడైనట్టి, కీచకుఁడలనాఁడు ♦ గడసిపోయె
గౌతముదారను ♦ గౌతుకంబునఁ గూడి శాపమొందఁడె పాక ♦ శాసనుండు
అనసూయపతిపత్ని ♦ నవమానమునుఁ జేయ బద్ధ్రుభవాదులు ♦ బాలురైరి
తే. గీ. అట్టివారలకన్నను ♦ దిట్టవౌదె? వారి వరుసలు దిగనాడి ♦ వలఁపు బెంచి
వల్లభుని జంపి నాతోను ♦ వాదమాడఁదలఁచి తిఁక జాలు నీ మేలు ♦ తలఁప నేల.

దుర్బు—ఒహో! కొంచ మంగీకారసూచనభావము గాన్పించుచున్నయది. బాగుబాగు.

దుశ్శీ—ఓసీ! వారలసంగతి యటుండనిమ్ము.

సీ. నందినీయని మది ♦ సందియంబును లేక, పొందిన విధికియే ♦ నిందవచ్చె
గురుదారగతుఁడైన ♦ బరిమదోన్మాదుఁడ, వరిగిన సెలకేమి ♦ పరువుతగ్గె

మేనత్తతోఁ బొత్తు ♦ మానహీనమనియు, పెనఁగిన హరికి నే ♦ ఘనత తఱిగె
మఱదండ్రిపాటమి ♦ విరసంబని యెంతింగి, పైగొన్న వ్యాసుకే ♦ వాసితగ్గె
తే. గీ. నెంచనట్టి మహాత్ములే ♦ మంచిచెడ్డలెంచిరే యించుకైనను? నో ♦ యంచయాన
మించిమారుఁడు నన్ను ♦ వంచించదొడఁగెఁ గాంచినదియాదిగా నిను ♦ జంచలాక్షి.

కావున నన్ను మారుని బారికిఁ ద్రోయక కూరతను మాని నీసందిటను జేర్చి కందర్పశరబాధలం దొలఁగింపుము.

సుశీ-అయ్యో! నేను నీకు వదినను గాదా! వదినలు తల్లులతో సమానము గదా.

దుశ్చే—జగన్మో. చాలుచాలు నీట్టి ♦ జాలమేలనే సఖీ జాలమేలనే
బాలబేలవట్టి ♦ వాదమెందుకే చేలీ వాదమెందుకే
మాలు పెక్కుగాదు ♦ మించివేచఁగా ప్రియా మించివేచగా
గాలయాపనంబు ♦ గాగనెంచెదో ఖలా గాగనెంచెదో.

దుశ్శీ—(సుశీలతో) ఆహా! బాగుగా వచించినావు.

చ. వదినలు తల్లులంచిటుల ♦ వాదము సల్పుచు నుండ నేలనో
ముదితరో! పూర్వమందమర ♦ పూజ్యుఁడు గీష్పతి వాలితమ్ముఁడున్
గదియరె? వారికింగలదె ♦ గామినితప్పులు గాన నీమనం
బిదియొకసందియంబువడ ♦ నేటికి నేటికి గోరుకూటమిన్ 10

(అని చెఱఁగును టరుగ బిగియలాగుచున్నాఁడు)

సుశీ—చాలు చాలు. నీ పరిహాసపు పల్కులు వాడిశరమ్ములయి నాహృదయభేదనంబు గావించుచున్నవి. ఇఁక నాయొద్దనుండఁదగవు పొమ్ము.

[అని చెఱంగును విదల్చుకొనుచున్నయది.]

దుశ్శీ—(చెఱఁగునువీడి కోపముతో) ఓచెలీ! మెల్లమెల్లఁగ జెప్పిన సల్లాపములుగా యోచించుచున్నావు కాఁబోలు ఇప్పటికైన నొప్పుకొనకఁ బోయినచో తప్పక బలాత్కారముగాఁ బట్టెదను. అట్లు కాకున్న నిన్ను తుత్తునియలుగా నఱికెదను. (అని కత్తి నెత్తుచున్నాఁడు)

సుశీ—హా! రామచంద్రా! (అని నేలపయింబడి మూర్ఛవోవుచున్నయది)

దుర్బు—మిత్రమా! యీమె ప్రాణపదమగు ప్రాణేశు వియోగమునకుఁ గడుగుందుచున్నయది. ఒక్క నిమిషము తాళుదము. అదిగో జయచంద్రుఁడు చంద్రరేఖతో నిటకు వచ్చుచున్నవాఁడు. కావున మనమిట నిలువక నొకచోట మఱుగుప్రదేశము జొచ్చి యాతని సంగతి కూడా కొంచెము కనుఁగొందము.

దుశ్శీ—ఔను నీవుచెప్పినది బాగుగానున్నది. రండుపోదము (అని యొక మరుగుప్రదేశమునకుఁ బోవుచున్నారు)

[జయచంద్రుఁడు చంద్రరేఖతోఁ బ్రవేశించుచున్నాఁడు.]

జయ—(తల్లిని జూచి విచారముతో)

ఉ. పైటచెఱంగుసీడఁ గచ ♦ బంధముపూతిఁ గనూడ జెక్కుఁటల్
గాటుకనీరుగూడ మొల ♦ కచ్చలువేఁడిగ నాడ మోనిపై
హాటకభూషలూడ కడు ♦ హానియొనర్పఁగ మేడమీఁదికే
జూటరివచ్చినాఁ డెచట ♦ జొచ్చెనొ చెప్పవె పిల్కుమార్చెదన్

[అని తల్లిని లేవనెత్తి విచారముతో]

ఉ. అమ్మరొ యిట్టితల్లడిల ♦ నారడిబుట్టరె యేరులేకనో
యమ్మరొ యొక్క చేష్టకల ♦ నైననుగంటివె యట్లుగాక రొ
జ్యమ్మునకైన శత్రులయ ♦ పాయముగల్గెనె చెప్పవమ్మ నే
నిమ్ముగ నీయభీష్టమును ♦ నిప్పుడె చేసెద నమ్మ యమ్మరో 12

చంద్ర—క. జననిరో! వడిరేయి నిటుల
ఘనతర శోకాబ్ధి మునుఁగ ♦ గారణమేమే
జనకుండలిగెనె నీపయి
వనజముఖీ! దెల్పకేల ♦ వనట గ్రుశింపన్. 13

సుశీ—(విచారముతో) నే నేమనిచెప్పను కూనలారా!

సీ. ఆమ్నాయమనుమహా ♦ యబ్ధినిదాటింప, నోడయై మనల గా ♦ పాడునెవఁడు
సంతానమను ఘన ♦ కాంతారమునుగ్రమ్మ, సరణియై మనలను ♦ సాకునెవఁడు
అన్వయంబను పెను ♦ యంధకారముఁబాప, యిందుఁడై మనల ర♦క్షించునెవఁడు
అన్వవాయంబను ♦ యాతపంబునుద్రోయ, ఘనమై మనలనెప్డు ♦ గాచునెవఁడు
తే. గీ. నన్నుమిమ్ముల బాళితో ♦ మన్ననలను, నంకపీఠినినిడు నిష్క♦ళంకమూర్తి
యకట! యేమనిజెప్పుదు ♦ నదిగో చూడు (అని శవమును జూపుచున్నది)
పాపి దుశ్శీలుచేసిన ♦ పరిభవంబు.

[అని యేడ్చుచున్నది]

జయ—(శవముపైబడి) హాజనకా! నాయట్టి కొమరుఁడుండఁగా నీకిట్టియిక్కట్టె సంభవించినది? నేనేమిసేతును. ఎందు జొత్తును? మాకెవరు దిక్కు. (అని గుండెలు బాదుకొనుచు)

క్రౌంచపద వృత్తము

హాజనకా నామీఁదలుకా నీ ♦ యనుఁగునుతుఁడను ద ♦ య నెదనుచేర్పన్
ధీజనస్తోత్ర వాగ్ఘనమిత్రా ♦ తిరమతినిగను ఖి ♦ ద ప్రియ సుపుత్రిన్
మాజననీనిన్నున్ పలుమారున్ ♦ మమతను విడువక ♦ మరిమరి గోరున్
రాజశరీరా ధైర్యవిహారా ♦ నరవర మొఱవిను ♦ నయముగబ్రోవన్. 15

(అని విలపించుచున్నాఁడు.)

చంద్ర—(విచారముతో) తే. గీ. జనకమమ్మింతదూరము ♦ గనినతోఁడ
గద్దెపైనుండిడిగ్గివ ♦ క్షమునవదిమి
జెక్కిళుల్ నొక్కితొడలపై ♦ చేర్చువాఁడ
విపుడలుకజెందమాపాప ♦ మేమియకట.

(అని యేడ్చుచున్నది.)

సుశీ—(విచారముతో) తే. గీ. యిలనెలజవ్వనంబున ♦ న్నలముకొన్న
దాదిగా నాదు బాళిమీ ♦ మీఁద జెక్కు
వ్రతములుపవాసముల్ సల్పి ♦ బ్రహ్మచేత
వరములొందితిమిమ్ముల ♦ వరునిగాత.

ఆదియునుంగాక.

సీ. నవ్వుటాలకునైన ♦ నొవ్వనాడెఱుఁగవు, కలనైననాపయి ♦ నలుగవకట
నయినసంజ్ఞలకైన ♦ వదలింపనెఱుఁగవు, నామాట జవదాటి ♦ నడువవయ్యయొ
తప్పుజేసినగాని ♦ దండించియెఱుఁగవు, కోపమించుకయైన ♦ జూపవహహా
కానిమాటలునాడ ♦ కలహించుటెఱుఁగవు, యెవరికేమిడినను ♦ జవురవసభు
తే. గీ. పరిణయాదిక్రియల్ ధర♦జరుగుటాదియొక్కరనిమిషంబైన♦నొంటిగాను
విడచియెచ్చటకైనను ♦ వెడలలేదు తగునె యిప్పుడునాడి ♦ తరలిపోవ.

చంద్ర—స్త్రీవృత్తము. దేవా! నీవే, రావా, కావన్. 19

జయ—హాతండ్రీ! చిన్ననాటనుండి యరచేతి నిమ్మపండువలె పెంచియిప్పుడు నన్ను విడచిపోవుట నీకు న్యాయమా.

తే. గీ. దైవమామమ్ములనుమాదు ♦ తండ్రితోడ బంపుమీపట్టునరోగ♦బాధలకును
తాళజాలము భక్తవ♦త్సలుఁడవైతె నీదుదానుని కోర్కెలు♦బ్రోదిసేయు.

సుశీ—విచార వల్లరీ. నరనుతతిలకా ♦ నాపతియలుకా
పరగుణనన్ను నీ ♦ సందిలి నిడకా
ధరణిపథరపై ♦ ధర్మమెబడుటన్
[illegible]గుణనా ♦ నేరముబిడుమా. 21

జయ—హా! కన్నతండ్రీ! తే. గీ. నీకు ద్రోహంబు జేసిన ♦ నీచు నిపుడె
పట్టిల్లార్చివటులైన ♦ వసుధమీద
తండ్రిఋణమును తీర్చిన ♦ తనయుడంచు
పౌరు లందఱు మెత్తురు ♦ ధీరమతిని. 22

కావున నాదుర్మార్గుండు నాకంటఁబడినచో నిప్పుడు మంటిపాలు గావింప కుందునా.

(దుశ్శీలుఁడు, దుర్బుద్ధి, దుశ్చేష్టుఁడు ప్రవేశించుచున్నారు)

దుశ్శీ—తులువా! యిప్పుడు కూసినకూఁతఁ దిరుగగూయుము.

జయ—(ఖడ్గమును బూని కోపముతో)

పంచ. దురంబునన్ గరంబు నీదు ♦ దోర్బలాన గెల్చిపో
దరంబు కాక యుండ నేడ ♦ ధర్మవృత్తి నిద్రలో
శిరంబుఁ గోయ మానుషంబు ♦ చెల్లెనా దురాత్మ నిన్
బిరాన జంపివేయకున్నఁ ♦ బేర్మి యేల కాల్పనే. 23

దుర్బు—(జయచంద్రుని ఖడ్గమును దీసుకొని దూరముగా గెంటివైచి)

తే. గీ. ఖడ్గమును బూని పైకరు ♦ గంగఁ జూతు చాలు శూరత్వమింకనో ♦ బాల! నీకు
నా నృపునకును దారత ♦ మ్యంబు నెంచ నస్తిమశకాంతరంబన్న ♦ యటులఁ గాదె?

దుశ్చే—పౌరుషంబున కేమి యదికొని తేవలెనా! క్రియ చూపవలెను.

దుశ్శీ—(దుర్బుద్ధిని జూచి కోపముతో)

మత్త. ఛిన్నవారని యూరకుండిన ♦ జేటువచ్చును వీరిచే
మన్ననం బదియేలకో వన ♦ మధ్యకున్ దయమాలి వే
తిన్నఁగా గొనిపోయి యచ్చటఁ ♦ దీసివేయ శిరంబులన్
క్రన్ననం గొనిపొమ్ము రమ్మికఁ ♦ గాలయాపన జేయకన్ 25

సుశీ—(పిల్లలను గౌఁగలించుకొని) అహా! రమణుని మరణమునకే శిరముదరిగి నటు లుండ కడుపుచిచ్చునుగూడా కలిగించుచున్నాఁడు. ఇక నేటిబ్రతుకు? ఇదియే కడసారి చూపు.

[అని వారలను ముద్దు బెట్టుకొనుచున్నది]

దుశ్శీ—త్వరితముగాఁ దీసికొనిపొమ్ము.

[అని కౌఁగలి విడువరకామెను, పిల్లలను బెత్తముచేఁ గొట్టుచున్నాఁడు]

దుర్బు—మంచిది. (అని పిల్లలను లాగుచున్నాఁడు)

చంద్ర—అమ్మా! అమ్మా! (యని యేడ్చుచున్నది)

సుశీ—ఛీ యిఁక నెట్లు జీవింపగలను! హా దైవమా! మమ్ముల నలుగురిని నీ చెంతనే జేర్పుము. (అని మేడకిటికీగుండ సముద్రములోఁ బడుచున్నది)

దుశ్శీ—ఆ! వీరిధావ్య. నినునేఁడన్ నను నీవేడన్, జనన్ బాలా! ఘనంబౌనే

(అని యామె చేతిని బట్టుకొన బోవుచున్నాఁడు)

చంద్ర—సోదరా! అమ్మ వారాసిలోఁ బడుచున్నది.

దుర్బు—మిత్రమా! వీరలను దలారి కొసంగెద.

(అని పిల్లలను దీసికొని పోవుచున్నాఁడు)

దుశ్శీ—(దుశ్చేష్టునితో) మిత్రమా! నాకీమె చిక్కినది కాదు గదా. తనసంతతిని బ్రతికించుకొనుటకైనను నాకోర్కె నెఱవేర్చినదికాదు. కానిమ్ము. రాజ్యపరిపాలన మనకు లభించినదే. పోదము రమ్ము.

దుశ్చే—మంచిది. (అని నిష్క్రమించుచున్నారు)

తే. గీ. ధాత్రి నేలకంట్యాన్వయ ♦ ధార్మికులగు
లచ్చమాంబ లక్ష్మీపతు ♦ లకును గూర్మి
సల్లుఁడైన సుందరరామ ♦ యాఖ్యచేత
గ్రియఁబడె నిది భూమిపై ♦ వరలుగాత.

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

తృతీయాంకము

ప్రదేశమరణ్యము.

(జయచంద్రుఁడు, చంద్రరేఖ, తలారి ప్రవేశించుచున్నారు.

జయ—(స్వగతము) తే. గీ. కట్టనొక్క దుర్మతి చేసిన ♦ కారణముగ
తండ్రిసమానుతల్లిసం ♦ ద్రింబుజొచ్చె
మాకుఁగూడను ఘడియలో ♦ మరణమిచట
ప్రాప్తమాచుండెఁగాపాడు ♦ భక్తవరద.

చంద్ర—అన్నా! నేనింకొక్క యడుగైనను నడువలేను పాదంబులు నెత్తురు చిందుచున్నవి. (అనికూర్చున్నది.)

జయ—(విచారముతో)

ఉ. ఓయితలారిమమ్ములను ♦ నూరకద్రుంచఁగనీకునక్కటా!
చేయెట్లులాడు మేమిపుడు ♦ చేసిన దేమి? వృధా శిరంబులన్
గోయుఁడటంచు నాజ్ఞనిడ ♦ క్రూరున కేవిధమైన హానియున్
జేయఁగలేదు జేసినను ♦ జెల్లునె క్రూరుల మమ్ముజంపగన్.

చంద్ర—(తలారితో విచారముగ) ఓయీ! మాయట్టి చిన్నపిల్లలు నీకును నుండిరిగద. రాజకూరుఁడై యాజ్ఞాపించినను మమ్ములనుచంపక యీయరణ్యంబునందు విడిచి పోరాదా? (అని బ్రతిమాలుచున్నది)

తలారి—(చంద్రరేఖను దూరముగా గెంటివైచి కోపముతో)

కం. విడచుటనాకును సమ్మతి లేదొకఁ ♦ వేఁటునమిమ్ములఁద్రుంచెదఁగా
వడయఁగ నేటికి భూవరునాజ్ఞలు ♦ వచ్చు సధర్మముగా దడువన్.

గడగడ జంకిన మానెదువాఁడను ♦ గాను నిదే వధియించెదఁమీ
మెడమల్లు నిల్పి శిరంబులు వంచి సమానముగా నిలుచుండుడిఁకన్

(అని కత్తి గిరగిరంద్రిప్పుచున్నాఁడు)

చంద్ర—(అన్నగారిం గౌఁగలించుకొని యేడ్చుచు) హా! సోదరా! తుదకు మనగతి యిట్లాయెను!

జయ—(స్వగతముగ) హా దైవమా!

ఉ. ఇద్దర మాదునాన్నతికి ♦ నెంతటినూరులు ధీరులైన బల్
బద్దులుగాగ నేడొక య ♦ భాగ్యునిబట్టి దురాత్మునాజ్ఞకున్
బద్దులమైతి మేమనఁగ ♦ వచ్చును మేడలు మిద్దెలౌనుగా
మిద్దెలు మేడలౌననుచు ♦ మేదిని పెద్దల పల్కు బద్ధమే.

[చంద్రరేఖ గడ్డమును బట్టుకొని విచారముతో]

ఉ. చెల్లెల! నీవు నేఁడిటుల ♦ నింతిల నేటికి దైవయోగమున్
జెల్లకమాన దేరికిని ♦ జీబగు కానసమందు డాఁగినన్
దల్లడమొంద నేల మన ♦ తల్లియుదండ్రియు వీడియుండ నిం
తిల్లగ నేటికమ్మ విధి ♦ దీటుగ వ్రాసినవ్రాత తప్పునే!

అయినను ఘనలనుజూచి సంతసించువారలు లేరు. ఏల! నీపుడమిపై గడుసిదుమలు గుడుచుచు బ్రతుకపట?

ఉ. బాలరో! దుఃఖమేల పెర ♦ పంచలజేరి ప్రభాకరాజ్యము
శ్శీలుర సంతతంచు జన ♦ సేవయొనర్చుచు బొట్టకోసమై
కాలము పుచ్చుచున్నరితికి ♦ కష్టము లొందుటకంటె ప్రాణముల్
మేలనుఁగాదె వీడ ఫల ♦ మే మిలదీనుల మాచు నిల్వఁగన్.

తలారి—ఏలా! యీజాగు, అలసించిన మాయేలికకుఁ గోపము రాఁగలదు. ఇంకనొక్క యరనిముసంబు నాగెద. (అని కత్తిని సవరించుచున్నాఁడు)

జయ—తే. గీ. దైవయోగంబు నేరికి ♦ దప్పవశమె
వంత పలదమ్మ చెల్లెలా! ♦ వసుధమీద
కాపకుందురె జనులు వి ♦ చారమేల
వేడుమింకను ముక్తికై ♦ వేదవేద్యు.

తలా—ఇదిగో (అని కత్తి పైకిదీసి) యింకొక్క నిముసంబులో వేడుదురు గాని.

జయ—(చంద్రరేఖ భుజములపైఁ జేయివైచి భూమిపై పుఁ జూచుచు)

దండకము. దేవాదిదేవా! కృపాపూర్ణభావా! విపద్వారివారాశిని న్నన్ను దాటింపగా నావ నీవేగదా యెంచు నామానసంబందు నిన్నెంచి యేనించుకన్ వేడుచుంటిన్ దయంజేసి నాపల్కులాలించి లాలించి పాలించుమో తండ్రి! మా తండ్రి నిర్హేతుకంబౌ కగడుం గ్రూరుండౌ జారుండౌ చోరుండౌ పాపదుష్కీలుచే నేర మొక్కింతయున్ లేకయే యర్ధరాత్రంబునం బ్రాణముల్వాసె నప్పింతతోం బోక మా తల్లిచేంబట్టి తాం గట్టిగాలాగి పీనస్తనీ! యారతీదేవిచే చిల్కమైపన్నినోయన్ బైడి తప్పక న్నగంజాలుకల్కీ! తమిం దీర్పవే ముష్టుసుల్కంగ నాకమ్మపిల్కాని పూ ముల్కికిందాళ నోబాల! యీవేళ జాగేలనంచున్ బలింబట్టంగా బిట్టువాపోవుచుం జేలమైయేడ్వ నాయేడ్పునాలించి కోపించి ఖడ్గంబుచేంబూని దుర్మార్గుపై కేగంగా జూచి రోషంబునం జెంది మీసంబులందువ్వి హుమ్మంచు నంతందలారి న్వెసన్ నిల్చి ఘోరాటవీమధ్యకున్వారి గొనిపోయి యచ్చోట వాటంబుగాం గుత్తుకల్ గోసి యా నెత్తురుం దెమ్మటంచానతీయం విచారించి యింకేటి కీపాటికిన్ బ్రాణముల్ బాయ నేమంబహోయంచు మాయంబకాయంబు పైవ్రేసి వారాసిలోం జొచ్చె రాజాజ్ఞ నుంబట్టి యిచ్చోటికిన్వచ్చుటయ్యెంగదే దేవతాచక్రవర్తీ! సదానందమూర్తీ! లసద్భూతవర్తీ! మముం గావుమా దిక్కులేకున్న దైవంబె దిక్కంచు పల్మారుం బెద్దల్ వచింపంగ వినియుంటిగా నొంటిగా నుంటిమో జానకీలోల! శ్రీవేణుగోపాల! శీలా! నమస్తే నమస్తే నమః.

తలారి—(కత్తి నవరించుచు)

ఉత్సాహ. చంపం దలంచినాడ మిమ్ము ♦ జాలమేల వేళ లే
దింపుగాను దలలువంచు ♦ (అని వారితలలను క్రిందికివంచి)
డిద్దరన్ క్షణంబులో
జంపినైతు యమునిపురికి ♦ ప్రభువు మెచ్చునటుల జిం
తింపనేను విడచువాడ ♦ నే వధింపకుండగా.

[అని కత్తి గిరగిరం ద్రిప్పి క్రిందంబడి కొట్టుకొనుచున్నాఁడు) అన్నన్నా! యాదురాత్మసాక్షిణిని యజ్ఞానులగు కుష్ఠులం జంపనెంచిన నాయత్తి తుచ్ఛునకిట్టి కష్టము రావలసినదే. (అని విగతప్రాణుం డగుచున్నాఁడు)

[జయచంద్రుడును, చంద్రరేఖ, కనులువిప్పి విస్మయమొందుచున్నారు]

జయ—అయ్యో! పాపమాతనకత్తి యాతని కేదగిలి మృతినొందినాఁడు.

చ. చెలియల! చంపివేయుటకుం ♦ జేసినయత్నము భంగమయ్యెనీ
తలవరిప్రాణముల్విడిచి ♦ ధాత్రిపయి న్బడెనిప్డుచూడుమా

తెలియఁగబోదు దైవికము ♦ దిప్పటశక్యమె ధాతవ్రాతయున్
దలఁచినఁ దానునొక్కటెని ♦ దైవము వేఱతలంచునొక్కటిన్.

అదియునుంగాక. గీ. దిక్కులేకున్న దైవమే ♦ దిక్కటంచు
సామెతను జెప్పురీతిని ♦ సరసవరులు
దలఁప నిప్పుడు సాక్షిగా ♦ దప్పకుండ
దోడ్పడియె నేఁడుమనలకుఁ ♦ దోయజాక్షి.

చంద్రి—ఆహా! యేమియదృష్టము. ఎంత కష్టదశలోనున్నను బ్రాణములు గోలుపోవుటకు మనసొప్పదుగద. ప్రాణముతో సరియైన వస్తువు మఱియొకటి గానరాదు గదా. అన్నా! మనమిప్పుడు జావకుండ బ్రతుకుట ముందెద్దియో గొప్పదశ ననుభవించెదమని తలంచెద.

జయ—అమ్మా! ఈకాంతారంబు సాంతంబుగా గడచినపిమ్మట నటుయోచించవలె.

చంద్రి—అన్నయ్యా! కాననమందు చిటపట ధ్వనులు గలిగి భూమ్యాకాశంబులు వాంటలుగ్రమ్మి పొగఁజిమ్ముకొనుచు నెద్దియో మనదెసకు వచ్చుచున్నయది. (అనిభయముచే నన్నగారి ప్రక్కకఱుగుచున్నది)

జయ—అమ్మా! భయపడకుము.

కం. అదియొక పన్నగ మెన్నగ
బెదరక యిచ్చోట నిల్వు ♦ విడతునె మావం
కదిమడమున నరుగఁగ సద
మదమును జేతునిదె దాని ♦ మద మడగంగన్.

(అని కత్తిం దీయుచున్నాఁడు)

చంద్రి—సోదరా! నాకై ప్రమత్తుండవై సాహసింపకుము.

జయ—భయపడకుము. (అని దానిని వధియించుచున్నాఁడు)

చంద్రి—ఆహా! క్షత్రియవంశ సంభూతుండవైనందులకు పౌరుషము నిల్పితివి.

జయ—అమ్మా! ఇదియెంతపని.

చంద్రి—అన్నా! యీవనంబున ననేకధ్వనులేగాకుండ ననేక చిత్రములుగా గాన్పించుచున్నవి. అవియెవ్వియో దెల్పుము.

త్రిభంగివృత్తము.

జయ—చెలియల! శుకములు ♦ కలరవముల పిక ♦ ముల మృదుభాషణనిం బే
[illegible] చేడరొగంచే

కలికిరో! కరీంద్ర ♦ గజకరభ సలులు ♦ కను భయమార్భటమెన్నన్
మునిగెన్నక్ భీతియెవిన్నన్
సాలతుక! కటిజన పుళతిలకము: నిను ♦ కుల సునక్రాంతునిఁ జెన్నన్
తవిఁగన్నన్ సంతసమెన్నన్
నెలతుక! లతల విటల ఫలముల సొగసుల నతివేగమెబ్బాలా
కసవేలా భూనుతశీలా

(అని చూపుచు నేల పయిం గూర్చున్నాఁడు)

చంద్రి—అన్నా! ఏలబేలవయి నేల జతికిలం బడితివి? విశ్రాంతిం జెందితివి కాఁబోలు.

జయ—(పాదముఁ జేతితో బట్టుకొని)

ఉ. కొమ్మరో! పాదమందు ముళులు ♦ గుచ్చుకొనంగ దె యాపనోపనో
యమ్మరో! సద్వ్రజాల నిక ♦ నాపల నించుక యైనఁగాని పా
దమ్మున లక్కువేయ వ్రయన ♦ దారణముగ్గిగ వేసి నట్టుగాఁ
దివ్మిర లెత్తుచున్మనసు ♦ దిమ్ముగ జేయుచు నున్నదక్కటా. 12

చంద్రి—(కూర్చుని పాదముఁ జేతితో బట్టుకొని) అయ్యో! రక్తము వచ్చుచున్నది. (అని తన చేరుమాలును రెంటిగాఁ జీల్చి పాదమునకుఁ గట్టుచు) హా దైవమా! దీనరక్షకా! యాపద్బాంధవా! దీనశరణ్యా! "తగిలిన చోట నే నొగులుట" యనురీతిగా, నిదివఱకే బాధలచే గుందుచుండఁగ నిదియొక కష్టమునుఁ గూడఁ గలుగఁ జేసితివా?

(అని మూర్ఛవోవుచున్నది.)

జయ—(ఆమె చేఁజేయి నైచి దువ్వుచు శిరస్సుఁ దొడలపై నిడుకొని) అమ్మా! చంద్రిరేఖ! చంద్రిరేఖా! (అని పిల్చుచు విచారముతో)

ఉ. కాలుపట్టి భాకరాఖ్యునకు ♦ రాజిలు పత్నిసుశీలరాణికిన్
బాల నను గతాతువయి ♦ బాలరో! నాకును ముద్దుచెల్లెలై
నేలను బండుకొంటిగద ♦ వీరజగర్భుని వ్రాలు తప్పునే?
కాలవశంబదేరికిని ♦ గాకలొలంగునె బాలికామణీ! 13

ఆహా! "గోరుచుట్టు పయిరోకటిపోటు" యన్నటుల నిదివఱకుండు కష్టములకన్న నీ బాధయెక్కువయ్యెనుగదా. దైవమా నేనెందుఁబోదు! (అనుచునామెను ముద్దు పెట్టుకొనుచు విచారముతో)

సీ. అన్యాయమా! నామీద! నలిగినట్టిరీతి, నొప్పించెఁ జల్లగ ♦ వేమిచెల్లె
ప్రాణంబునకుఁ బ్రాణ ♦ బదమవీవిట్లుండ, ప్రాణంబు నన్ను ల! ♦ బాయదమ్మ

యొంటిగాఁ జరియింప ♦ జంటవైతివి నాకు, కడగండ్లని కేలఁ ♦ గలిగెఁ గూన
కలనంపు దేవుని ♦ కన్నులకీవును, బలువైతివే మవం ♦ గలసుదల్లి
తే. గీ. బాలనీరూపు నీసొరు ♦ బాలయును మరపువచ్చునె యెన్ని జన్మములకైన
నీకు నాకును నేటితో ♦ నిటులఋణము చెల్లఁజేసెనుఁ గాఁబోలుఁ ♦ జిన్నికూఁతు.

చెల్లెలా! ఇంక నేటి బ్రతుకు!

చ. జనకుఁడు నస్థరాత్రిమున ♦ జంపఁబడె న్బిన తండ్రిపుత్రిచే
జనని విచారసాగరము ♦ దైవకసాగరమందుఁ జొచ్చె నీ
వనమున మూర్ఛనొందెగుణ ♦ వర్ధని చెల్లెలు భీతచిత్తయై
యనఘ! దయామయాత్మ! నను ♦ నంతము సేయవె నీకు మ్రొక్కెదన్.

అన్నన్నా! ఎంతపని సంభవించినది.

సీ. అంతిపురంబుల ♦ నలరుచుండెడు బాల, ఘోరాటవులయందుఁ ♦ గుందవలసె
పాయసాన్నంబులు ♦ భక్షించు పసిబిడ్డ, యుపవాసములదూలి ♦ యుండవలసె
వీణావినోదియై ♦ విలసిల్లు లతకూన, ఘనమృగార్భటముల్ ♦ వినఁగవలసె
ధర్మడోలికలపైఁ ♦ బవ్వళించెడు బాల, బండఱానేలపై ♦ బండవలసె
తే. గీ. నకట! దుష్కీలు చేనిట్టి ♦ యార్తి వచ్చె ధాత నుదుటను వ్రాసిన ♦ వ్రాతయే మొ
వ్రాత గాదెది మాకర్మ ♦ ఘాతగాని కానియెడ నిట్టి కష్టముల్ ♦ గలుగుటున్నె.

ఆహా! యెంతప్రాలుమాలిన వాఁడనై దైవమును దూరుచుంటిని. కష్టదశలో నున్నప్పుడు మంచి చెడ్డలు తెలియవుగదా! ఈమె మూర్ఛవోయినది నిజముగాఁ బ్రాణములు పోయిన పక్షమున ముఖవర్చస్సు తగ్గదా? ఉచ్ఛ్వాసమాడుట మానదా? కావున వేగఁబోయి జలంబులు దెచ్చెద.

(అనియామెను ముద్దుబెట్టుకొని విచారముతో)

మందాక్రాంతవృత్తము.

తల్లిదండ్రుల్మరణమునసం ♦ తాపము న్నెపుడైనా
యుల్లంబేవేళలతహాతహ ♦ లొందుచుండన్ కటాయా
చెల్లెల్ వీడన్ హృదయ మెటులం ♦ జెల్లు నిట్లొంటిగా నా
కాళ్ళుంజేతుల్ గదలు టెటులీ ♦ కానపాల్ జేసిపోవన్. 17

ఔరా! నేనింక జాలముఁ జేసినయెడఁ దప్పక హాని రాఁగలదు. ఇచ్చట నెక్కడైన సరోవరంబుగల దేమో చూచెదను.

(అని వృక్షముపై నెక్కి నలుదెసలం జూచి) అదిగో! మాపుసరస్సు

క. స్థిరమైమునులకు శ్రేయస్కరమై యన్నిటికి ♦ సౌఖ్యకరమై కమలా
కరమై యతిరమ్యశ్రీ, కరమై విలసిల్లె నహహ! ♦ కాసారంబుల్.

కావున నచ్చోటికిం బోయి జలంబులం దెచ్చెద. (అని క్రిందికిదిగి చెల్లెలిని ముద్దుపెట్టుకొని) అమ్మా! నినువిడచి యేగుటకుఁ బ్రాణమొప్పుటలేదు. ఏలయన

చ. జనని సుశీలగర్భమున ♦ జన్మమునొందిన దాది ధాత్రిపై
ననయము నొక్కకంచమున ♦ నామెతగొందము నిర్వురుం సదా
నెనరుగ నేకమంచమున ♦ నిద్దురఁజెందితి మమ్మ యిప్పుడీ
వనమున నిన్నుఁబాసి చన ♦ వ్రాసెనె ధాత దయావిహీనుఁడై. 19

ఆహా! నాకు మతియొక యుపాయమేమియుఁ దోచకున్నయది.

చ. చెలియలనొంటిగా విడచి ♦ జీవనముల్ గదు వేగఁదెచ్చి యీ
సిలుగును దీర్తునన్ననిఁక ♦ జీవనమెట్టులు నిల్చు బాసినిం
జెలువరొ! యూరకుండు నెడ ♦ జీవముపోవు గదమ్మ నీకు ముం
గలి జన గొయ్యి వెన్కచన ♦ ఖాతము సామెత యయ్యెనియ్యెడన్.

కాని సర్వరక్షకుఁడైన దైవమున్నాఁడు ఆలస్యముఁజేసిన బ్రాణహాని రాగలదు. వేగబోయివచ్చెద. (అని యామె ముద్దుపెట్టుకొని లేచి నాలుగడుగులువేసి తిరుగ నామెచెంతకు వచ్చి కూర్చుండి ఆమె శిరముతొడపై నిడుకొని ముద్దుపెట్టుకొని)

ఉ. ఎంతలొ నెంతనిర్దయను ♦ హించితి నమ్మరొ నిన్నుబాసి కా
కాసింతయు బాళిలేక విడి ♦ యేగగ నెంచితి తల్లి దండ్రికై
వంతలు గుందుచుండమును ♦ వాటిలెనీకిపు డీవిపత్తు సా
మంతనమందు ప్రాణములు ♦ మానినిరో యిఁక నిల్ప జెల్లకో.

అకటా! నా యార్తారవము వినువారెవ్వరు? యేల యిఖాజాలము. కాలయాపనజేసిన తప్పక ముప్పురాగలదు. ఇచటనున్న కాంతారగణములకు నప్పగించిపోయి యొక్క నిముసములో జలములతో నిక్కడకేగెద.

[అని బిగ్గరగా]

సీ. హంసలార కపులార ♦ తరులార విరులార, కావరే చెల్లెలిఁ ♦ గరుణతోడ
మునులార వనులార ♦ గనులార కనులార, గావరే చెల్లెలిఁ ♦ గరుణతోడ
నదులార పొదలార ♦ గుదులార మధులార, కావరే చెల్లెలిఁ ♦ గరుణతోడ
అళులార పులులార ♦ వళులార శిలలార, కావరే చెల్లెలిఁ ♦ గరుణతోడ

తే. గీ. నిచట విడనాడి నీటికై ♦ యేగుచుంటి,నచ్చువఱకును చిలియలి♦నిచ్చలోడ
గావఁగదరయ్య యాశ్రిత♦గణములార,పోవ నెలవేని కొలనికిఁ ♦ బోదు వేగ.

[అని చెల్లెలను ముద్దుబెట్టుకొని లేచి]

అమ్మా! కఠినహృదయుఁడనై నిన్ను విడనాడిపోవుచుంటిని.

[అని యామె దెస తిలకించుచు వెనుకవడకగాఁ బోవుచున్నాఁడు.]

చంద్ర—(కొంతసేపటికి లేచి) అన్నా జయచంద్రా! జయచంద్రా! ఎచ్చటకుఁబోయి యుంటివి? సోదరా! నేనొక్కతె నిక్కాననంబున నుండఁగలనో లేనోయని నవ్వటాలకు నెచ్చటనైనను డాగియుంటివి గాఁబోలు. నేను నిన్ను విడిచి యొక్క ముహూర్తమాత్రమైనను నిల్వఁజాలను. రమ్మ. రమ్మ. (అని కేకలు వేయుచున్నది. విచారముతో)

ఉ. అన్నయ యిట్లుసేయతగు ♦ నా ? పగ నేదిగ నాడనీకయో
నన్నిటఁ బ్రోచు వారెవరు ♦ నాయెమెకానలపాలుసేత నీ
కన్నయనుంగులాఁప్రులిల ♦ గాంచగనున్న గదన్న లేచిరా
వన్న శమింపుమన్న శర ♦ ణన్నను సాక పదేమి సోదరా! 23

ఔరా! ఎంతపిల్చినను జాడలేదు. నామీఁదఁ గోపమువచ్చినది. ఏమి చేయుదును.

ఉ. అన్నయ! నిన్ను నెన్నడేదు ♦ రాడుటలేదు పరాకుసేయఁగా
జన్నె! కనన్నినుల్ జనకు ♦ నాయనెమున్ననఁ జేయుచుండఁగా
నన్నిటఁజూతునంచుకల ♦ నైనను నెన్నఁడుఁ గాంచనైతి నా
విన్నపమ్ములకించినను ♦ వేగమె బ్రోవఁ గదన్న వేడెదన్. 24

ఆహా! ఎన్నిసారులుపిలిచినను బలుకడు. ఏమిసేతును. (అనియేడ్చుచు)

మంజరీ. ప్రణుతాఖ్యనుతా ♦ వరశీలన స
జ్జనభూషణ దు ♦ ర్జనదూషణవే
వినుచెల్లెల నీ ♦ విపినంబున ద్రో
చను నీమదికిన్ ♦ జనువేయనుజా. 25

ఇంకనైనవచ్చి నన్నాదరింపవా? నేనేమి పగఁజేసితిని. ఒకవేళ నజ్ఞానినై చేసినను మన్నించుట నీకు యుక్తముకదా. నన్ను విడచుటకు నీకెట్లు మనసొప్పెనో తెలియను. ఏలనన

సీ. ఘనదుఃఖవారాశి ♦ మున్గువాడవొ కావొ,నాకుమై స్వస్థత ♦ లేకయున్న
నీవు నాతోపాటు ♦ నిరహారముండవో,కినుక నాహారంబు ♦ తినకయున్న
అమ్మతల్లియంచు ♦ నలమటజెందవో, యేనొక్కగడియు ♦ గాన్పించకున్న
నల్లత్తుమాటైన ♦ బల్కనొయ్యఁగవో,పట్టినపట్టు నే ♦ వదలకున్న

తే. గీ. ఏలనాపయి నేఁడిట్లు ♦ జాలివిడచి, తరలుట గన బుణానుబం ♦ ధమ్ముదీఱ
ప్రాణపదమయినవస్తువుఁ ♦ బాసివేగ, చనుదురనియెడు నార్యోక్తి ♦ సత్యముగద

అయ్యయ్యో! ఇంకనిన్నువిడి నేనీఘోరారణ్యంబున నెట్లుమనుదు. నాకెవరుదిక్కు, (విచారముతో)

పల్లరీ. అన్నయనాపై ♦ మన్ననవీడక
గ్రన్ననకానాపల్ ♦ జన్నెటుచేయక. 27

(కొంచెము ధైర్యముఁదెచ్చుకొని) ఆహా! నే విచారించినలాభమేమి! ఆతని గుణ రూపలావణ్యముల నానవాలుదెల్పి యీవృక్షముసముదాయంబునడిగెదను. ఓపాదపములారా!

సీ. కలనైననన్ృతంబు ♦ బలుకనేరనివాఁడు, ధర్మమే జయమని ♦ తలఁచువాఁడు
ఆర్యులఁగనుఁగొన్న ♦ నతినమ్రుఁడగువాఁడు, పరులసొమ్మునకిచ్చఁ ♦ బడనివాఁడు
ప్రజలసుఖమ్ములఁ ♦ బడయఁగోరెడువాఁడు, ప్రాణిహింసకునుజొ ♦ ప్పడనివాఁడు
జనులునిందించినఁ ♦ గినుకఁజెందనివాఁడు, సజ్జనమైత్రియె ♦ సలుపువాఁడు

తే. గీ. సుగుణగణవతిఁ జూడఁగ ♦ సొగసుమూర్తి, నరసినుతకీర్తిసంతతా ♦ నందవర్తి
శ్లాఘితబుధార్తిఁ సజ్జన ♦ చక్రవర్తిఁ, ఎచటకేగెనో తెల్పరే ♦ యిపుడుమీరు. 28

అన్నా! మీయెడ నేనేమిపగఁజేసితిని. నాపయి యింత చలమూనుట. (అని లేచి ప్రతివృక్షము చెంతకుఁబోవుచు.)

సీ. సహకారకాననవే ♦ సజ్జనసహకారు, సాలమకాననవే ♦ ఫాలనేత్రు
చందనకాననవే ♦ జయచంద్రచంద్రుని, మందారగాననవే ♦ మందగామి
కేసరకాననవే ♦ కేసరీపరిమళు, వకుళమాకాననవే ♦ వకులశ్రేష్ఠు
పున్నాగకాననవే ♦ పున్నాగతిలకుని, యర్జునకాననవే ♦ యర్జుననిభు.

తే. గీ. తాలతక్కోల తపనహిం ♦ తాలనీలి క్రముకకరవీరఖర్జూర ♦ కదళికాది
పాదపములార! నాప్రియ ♦ సోదరుండు బోవుమార్గంబుదెల్పరే ♦ సేవఁజేతు.

ఔరా! నేనెంత వేడినను బదులు మాటాడక తలలు విఱ్ఱవీగించుచున్నవి. అకటా వీనిని నిందింప బనియేమి?

తే. గీ. అధికులకుఁ గాలవశమున ♦ నల్పులసహాపలసి నేమియు గర్వించి ♦ పలుక రకట
కాననచరలు తరువులై ♦ గహనమందు పుట్టుదురని యార్యులుబల్క ♦ వట్టిదగునె.

గావునవీని కేటికరుణ? ఎక్కడిపరలోక చింత? వీని నడఁగుటనాదియే కదా బుద్ధిలోపము. (అని నలుచెంతలబరికించి) అదిగో! కిరాతుఁడొకఁడు [illegible]

విల్లు, వల, ఉచ్చులు, వింటిబద్దమొదలగు వానితోవచ్చుచున్నవాఁడు. వానినడగెదను (కిరాతుఁడు ప్రవేశించుచున్నాఁడు)

కీర్తన.

1. వనంబులందున - మనంబుచెడి - యిటు - వనర్
బొందనేలా? వృథావిచారించనేలా?
2. రమ్మానా - దుగ్ర - హమ్మునబెనచి - బలు
సొమ్ములిడిదెబాలా! లెమ్మిక - నిమ్ముగ జనబేలా!
3. అయ్యోనీమొర - కుయ్యాలించగనె - నెయ్యమొదవెతల్లీ.
ప్రియసూతువుగుణముల పాల్వెల్లీ!
4. జాగేలను బోవలె - బాగుగనాతో
వేగముగారమ్మా - సొగసుల శృంగారపుబొమ్మా! 31

చంద్ర—ఓయీ బోయీ! యెచ్చటనైనను మాయన్నయగు జయచంద్రుని గాంచితివా?

బోయి—(తనలో) వహ్వా! యీచిన్నకన్నియ నాకు బాగుగాలభించినది.

తే. గీ. సంతుకొఱకు నరబలియొ ♦ సంగు నేని కలుగునదియంచు బెద్దలు ♦ పలుకుచుంద్రు
దీనిఁగొనిపోయి కాళికా ♦ దేవి కేను బలియొసంగెద సంతాన ♦ పదవికొఱకు.

[ప్రకాశముగా]

పాదపవృత్తము. అన్న నెఱుంగను ♦ నమ్మ నెఱుంగని
దిన్నగఁ నేఁజను ♦ తెన్నున రమ్మా
పన్నగవేగులఁ ♦ బంపగ నేనీ
యన్నయు రాడెర ♦ యంబునఁ జూడన్. 33

(అని యా మెకరమునుబట్టి తీసుకొని పోవుచున్నాఁడు)

తే. గీ. అవనిగుణగణుఁడౌ బాపు ♦ నార్యాయణకు
రమణమాంబకును గనిష్ఠ ♦ భ్రాతయైన
యలఘుసుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపై ♦ వరలుగాత.

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

చతుర్థాంకము

ప్రవేశము—వింగుర్లాసముద్రము.

(జాలరివాండ్లోడమీదుంగా ప్రవేశించుచున్నారు)

తెడ్డుపదము. వేగ వసిన్నాది హైలేసా మేలిమిబంగారు హైలేసా.
మొగముసందురునిబోరు హైలేసా నగవువెన్నెలగేరు హైలేసా
చనులుబంతులు నేలు హైలేసా కనులుకల్వలగేలు హైలేసా
నడలుశరులనుమారు హైలేసా నుడులుయమృతమీరు హైలేసా
సింగారమేమందు హైలేసా చెంగావిసీరగట్టె హైలేసా
రంగుగకుస్సెళ్ళు హైలేసా ముంగలికి సీరాడె హైలేసా
సోయగమేమందు హైలేసా మాయూరకీల్బొమ్మ హైలేసా
కురులుచీకటినేలు హైలేసా మరలుకున్నది నిన్ను హైలేసా

మొద—(తోడివారితో) ఓరోరి! యెంతో రేతిరి లేదుగేందా. వక్కతూరైనా వలవేయులేదే?

రెండ—ఓరబ్బోసి! యింకా రెండు జేములు రేతిరుండేరా. కుళ్ళుతూరుకోని పోతున్నాయాపి.

మూఁడ—ఓరి నిద్రపోతా! ఔడుగొండలాగు మొగాలు బట్టి దడబడలాడుచుండ రేతిరుండనుకొంటివేర్రట్రా.

నాల్గ—ఓరీ! యిప్పుడేకాదంటోసి. జాముకోడి కుక్కురూయంటూ గూసింది.

అయి—జాము రేతిరి కన్నెక్కుడుండినేని నావల సేపలన్ని చెప్పుద.

మొద—(రెండవవానితో)

సుగంధి. ఏరసీకు యింతనిద్ర ♦ యేవరైనా సాగర.

రెండ— బోరబోర నిద్రయింటు ♦ పూటపూట యందువో.

నాల్గ— యోరిరేతిరి రెండుజేము ♦ లుండలేపుడేటిరా

అయి— మీరుమీరు గుద్దులాడ ♦ ఖింసిపోనదేమిరా.

మూఁడ—(తోడివాండ్రతో) మొన్నశనారం యేటకెళ్ళానుగందా. యెన్ని సేపల దొరకాయని సెప్పను. చౌర, పాలచౌర, కొమ్ముచౌర, గుమ్మడిచౌర, గున్నచౌర, యెన్నచౌర, తిండిచౌర, తిక్కచౌర, పెదచౌర, ముట్టచౌర, పండుగొప్ప, మాలతప్ప, ముసచెప్ప, తిక్కమొప్ప, తినిమొప్ప, చాకలిమొప్ప, యీతితిప్ప, చెమ్మిపాము, పెదచెమ్మిపాము, పులిపాము, ములుసపాము, ఓరబ్బోయింకాయెన్నో శెలగోశెలగ.

నాల్గ—ఓసియింతేనా? నాకుదొరికినవి లెక్కేలేదు జల్ల, బుర్రజల్ల, నల్లజల్ల, యర్రజల్ల, ముట్టిజల్ల, కోడెముక్కుజల్ల, బుర్రముక్కుజల్ల, గడ్డిజల్ల, పంతకోడిజల్ల, గొడ్డుపాటిజల్ల, బంగజల్ల, చీగిజల్ల, రాటిజల్ల, రేయి, గాజురేయి, పప్పురేయి, కండాప్పురేయి, యిలరేయి, దామరేయి, బుంగరేయి, సీలరేయి, ఏలెర్రయి, నీలకంతరేయి, తేటరేయి, కంకిరేయి, శింగిడిరెయిలున్నా, పీత, పులిపీత, యెలుగుడుపీత, మండపీత, పాలపీత, సనాయిపీత, రాతిపీత, యెర్రపీత, తుండిపీత, గుడ్డిపీత, సాలిపీతలున్న టేకి, యాలంటేకి, పాలటేకి, నరాలటేకి, నల్లముట్టిటేకి, పులుసుటేకి, కాకిటేకి, యింకా యెన్నో కుప్పతిప్పలుగా దొరికాయోసి. ఆయేలమా మంచి చకునం.

అయి—ఓరి యీమాత్రిన కేంటూ చంతోచం. మొన్నపోయి చోమారంప్తొద్దున్న యెన్నియెన్నిరా బాబు! సెప్ప ఆచ్చెరరె ఆతాడిపిను.

కొమ్మిరాయి, దుడ్డుకొమ్మిరాయి, నేతికొమ్మిరాయి, పాలకురాయి, ముళ్ళాకురాయి, అంతికాయి, కండబాయి, కాళ్ళకంకడబాయి, యింగలాయి, బుడ్డింగిలాయి, బొంబిడాయి, మేదరాయి, మసురు, కదుసు, యిలస, పులస, మట్టగిడస, తోకపరిగ, ఏలికపరిగ, తెల్లామ, యాలామ, మాగ, బుడంమాగ, సందువా, తెల్లచందువా, కచ్చిల, కలిమి, గొరక, కోయింగ, గంటుమేను, కొర్రమేను, చీరమేను, కాటుమేను, పండుచేప, వెండిచేప, యిసకదొంతి, బుగ్గదొంతి, వాలిగ, వాల, సావిడం, కుక్కవాల్క, మాత, కడిం, పార, రావ, చీంబోత్తు, తెల్లపొట్టయేట, వంజరం, తూర, యిని రకానకి ఎయ్యితక్కులేవు గందా. చెప్ప నాకు నాకె యద్భుతంరా.

రెండ—ఓలాలి తస్సాగొయ్యా నీ డబక్కులకేమి. ఓడ చముద్రం మయానకొచ్చింది. వల పరండొస్సె.

అయి—పరండోసి. పరండోసి. (అని వల వేయుచున్నారు.)

(అందరు వలలాగుచు) ఏలా జేలా మలేసా
హైలేసా వాలా యేలేసా
హైసా హైసా హైలేసా
చేసూ భాను హైలేసా.

మూఁడ—మొదటేతకే వల యీలాసిక్కిందేరా!
నాల్గ—మనపోట్లాటకు దెచ్చినఫలం కాబోలు.
మొద—దిగంటోసి.
రెఁడ—నీవే దిగరాడోసి.
మూఁడ—నీవోసి.
నాల్గ—నీవోసి.
అయి—పల్లకులాన్న బుట్టలేదంటా్రి, యింతభయ మేల.
(అని దిగి తడుముచు)

వసంతకోకిల. అరేయరేయరేయిదేటో ♦ యాచ్చరంబుగా
కరంబునందుజొస్సెపడ్డ ♦ గండునేపగా
బిరావరండురోసినాకు ♦ భీతిబుట్టురో
బరాబరీగయెత్తిపార ♦ నైత మొద్దుపై.

మూఁడ—(దిగి తడుముచు)
షట్పదము. ఏరనీవుపల్కులూను ♦ లెంతో యద్భుతంబురా
బారమంటు భయముయంటు ♦ పద్దబొబ్బలెట్టితా
తేరయింత వగసపుట్ట ♦ లేదెపల్లియానికి
ట్లోరిసిబ్బి తెవయవిన్న ♦ యొద్దుపైకినెత్తరా.
(అని యొద్దుపైనఁబడవైచి వలతాళ్ళు విప్పుచున్నారు)

మొద—ఓసీ ఘనుంసేపెమేరా!
రెండ—సాల్లే ఘనుంకాదోసి. ఘనుమైతె యెనుంలాగే వుటింది.
మూఁడ—తిమిరా.
నాల్గు—తిమికాదురా శీతమిసే ఆలాగనుకుంటున్నావు.
అయి—రావణహస్తమోసి.
మొద—రావణహస్తమా నీకు సేదస్తమా?
(అని వలవిప్పుచున్నారు.)

రెండ—సుగంధి, ఏళ్ళఖార దొంతిఖార ♦ ఘంతకాంతియుండెరా

మూఁడ— నేపగాదు పీపగాదు ♦ నేడియేమొ సూడరా.
నాల్గ— పీపగాదు జెల్లగాదు ♦ పీనుగేమొ చూడరా
మూఁడ— యూపిరాడుసుండెసూడు ♦ యువ్విదంసత్తురా. 6
[అని వలతాళ్ళు విప్పఁగనే సుశీలలేచి కూర్చుండి]
హా ప్రభాకర మహారాజరాజా! హా జయచంద్రా! హా చంద్రరేఖా! అను
చున్నది.)

అయి—అరే! దయ్యమోసి (అని పారిపోవుచున్నాఁడు)
తక్కినవారలు—అరేపిశాసమోసి. కామరా కాళిణుయేమో!
కాదసిపద్దశక్తి. కాదాసి మన్నిమింగడానికి వచ్చిన రాక్షసిరా.

(అని యొకరినొకరు గెంటుకొనుచు పారిపోవుచున్నారు.)

సుశీ—ఆహా! యిదియేదేశము. వీరలెవరు? (విచారముతో)
కవిరాజరంజనీ. ప్రభాకరా! ప్రభాకరా ప్రభాకరాన్వయా
సుభూషణా, సుభాషణా ♦ సుభూషితప్రభో
నిభావభాప్రభాసుభా ♦ న్వితాసభాకభా
విభూతిభూతిభూధరా ♦ విభావరీనిభా. 7

ఆహా! అమ్మహానుభావుని వర్ణింప సహస్రవక్త్రునికైనా యలవి కాదు. నాకు
శక్యమా?
తే. గీ. వసుధనభములు నేలుప్ర ♦ భాకరుండు
వరగుణ దయాపరుండు ప్ర ♦ భాకరుండు
పాపవనదహనుండు ప్ర ♦ భాకరుండు
అట్టి మహనీయుఁడిడ నాడి ♦ యెట్టులుండు. 8

అయ్యయో! పతివియోగమేగాక కడుపుచిచ్చున కేమందును.
ఉ. సంతతిగల్గగాకులము ♦ సంపదరాజ్యము బెంపునంచునే
సంతసమొందితిన్ విధివ ♦ శంబిటులుండ మదీయకోరికల్
పొంతము గాఫలించునెయ ♦ సత్యయభాగ్యపు హీనురాలనా
కంతటిభాగ్యమబ్బునెద ♦ యాపరసాధ్వికిఁ గాక భూస్థలిన్. 8

ఓకూనలారా!
తే. గీ. నాదుపొత్తిళ్ళయందున ♦ బోద్రిఁజేసి
ఘుడకు కానన ఘుందున ♦ దుంచ మిమ్ము.

బట్టికొనిపోవ గనుచున్న ♦ పాపినేను

తల్లినేమీకు మృత్యువ ♦ యిల్లుగాక 10

కటకటా! యేమందు.

చ. ఖరఖరదీప్తి తేజుఁడగు ♦ కాంతునిచావున కైనగుందనా

వరగుణ శ్రేష్టులయినపసి ♦ పాపలమిత్తికి దుఃఖమొందనా

చెరచెరులైన జాలరుల ♦ చేతికిజిక్కితి నేడు పోక్కనా

హరహర! యేమి నాబ్రితుకు ♦ సాదరమయ్యో! విచారమయ్యెడున్. 11

అకటా! నాయార్తారవము వినువారెవ్వరు. ఓ మహారాజా! నీయనంగు పుత్త్ర పుత్త్రికలతో స్వర్గంబున సుఖంబుగా కాలము పుచ్చుంటివా. నేను పాపాత్మురాల నా! మీచెంత చేరుట కావంతైనను నోచుకొని యుండలేదా? (అని నలుదెసలఁజూచి) ఓ జాలరులారా! నన్నేల బయిటకు దీసితిరి. తిరుగ నన్నెప్పటిచోటునుంచి వేయుఁడు.

[జాలరివాండ్లు ప్రవేశించుచున్నారు]

మొద—(తోడివారితో) అరే దయ్యముగాదోసి పిశాచముగాదోసి మంచి అచ్చరచై నస్త్రీరా.

[అందరునా మెచుట్టు తిరుగుచు చప్పట్లువేయుచు]

హ య ప్రి చా ర ర గ డ.

రెండ— మందయాన ♦ యందమోసి

మూఁడ— యిందిరైన ♦ యందజేసి

నాల్గ— మొగముకల్వ ♦ బోలునోసి

అయి— మగుపమ్మంచి ♦ మానసోసి

మొద— గళముధన్ను ♦ కంబునోసి

రెండ— బాలరూపు ♦ పచిడిరోసి

మూఁడ— దీనిజాడ ♦ గానెనోసి

నాల్గ— కనులుపండు ♦ గాయెనోసి

అయి— దీనిబెండి ♦ నేనుయాడ్త

[ఒకరినొకరు నెంటుకొనుచు]

మొద— నేనెయాడ్త ♦ నేనెయాడ్త

రెండ— నేనెయాడ్త ♦ నేనెయాడ్త

మూఁడ— నేనెయాడ్త ♦ నేనెయాడ్త

నాల్గ— నేనెయాడ్త ♦ నేనెయాడ్త

అయి— నేనెయాడ్త ♦ నేనెయాడ్త

మొద— నేనెయాడ్త ♦ నేనెయాడ్త 12

[అని అందరి తరిమివేయుచున్నాఁడు]

తక్కినవారు—నీవుాళ్ళోకిరారోసి. నీపనిచెపుతాం.

[అని నిష్క్రమించుచున్నారు.]

మొద—(సుశీలతో)

విచిత్రవృత్తము. నినుంబెండిలాడన్ ♦ మనంబందుబుట్టెన్

ఘనంబొప్పననీన్ని ♦ చ్చనంబేలుకొమ్మి, 13

సుశీ—(స్వగతము) దైవమా! దుశ్శీలుని బాధకోర్వలేక సంద్రంబునం జొచ్చినను నీ కూరిరులచేతిలోఁ జిక్కఁజేసితివా. ఇప్పుడీ దుర్మార్గుఁ డేమిచేయునోగదా! చావఁదలఁచితి. ఇంక నాకు భయమేమి? (ప్రకాశముగా) ఓరీ నన్నేలపయికి దీసితివి? ఎప్పట్టట్టుల జలరాసిలోఁ బారవేయుము. మాయట్టి రాజపత్నీపతివ్రతాశిఖామణుల నిట్టిదుర్భాషలాడవచ్చునా? పాపముచుట్టుకొనదా?

మొద—సేనసేన. రాజాపతులైతేమాకేం! మేసాపతులైతేమాకేం! నేనుతప్పక పెండ్లాడిదల్వాను.

సుశీ—ఛీఛీ నోరుమూయుము. ఇట్టికాఱులఅవకుము.

మొద—ఆ ఆ ఆ. అలాగా (అని ఆమెచెయి బట్టుకొని లేవలెత్తి)

స్రగ్విణి. ఇట్టియూనూలకేం ♦ యెన్నెనోసూసితిజ

జుట్టుపట్టావారు ♦ జూచియేంసేతురో

గట్టిగాకొట్టులో ♦ గట్టిపారేసినం

జెట్టపట్టినసుం ♦ సెప్పినట్టెందువో.

(అని యామెను గొట్టులోఁ బడనైచి తాళము వైచి తలుపుపైఁదట్టుచు)

అ—విభూతి. నోరికొస్సినట్టులం ♦ సీరిమాటలాడకజ

నోరుమూయుకూరకో ♦ నారికేసిచేతుగా. 15

(అని నిష్క్రమించుచున్నాఁడు)

(ఒకప్రక్కనుండి పల్లివానిభార్య గంపచేతబట్టుకొని ప్రవేశించుచున్నది.)

(రెండవప్రక్కనుండి మరియొక పల్లివానిభార్య ప్రవేశించుచున్నది.)

మొద-భా—వొదినా యెక్కడనుంచొస్తున్నా.

రెండ-భా—మాయన్నకేదో అచ్చరవైన తిర్రి దొరికిందని మీయన్న చెప్పితే చూడా
నికి కొచ్చానో.

మొద-భా—యీగొట్టులోపడేసి తాళంవేచాడు.

రెం - భా—యేదీతీయి యెంత చుందరంగావుందోచూతాం.

మొద - భా—(గంపవచ్చటదించి తాళముఁ దీయుచున్నది.)

(సుశీల నివతలకు వచ్చుచున్నది. వారలు పివ్వేరపాటుతో చూచుచున్నారు)

మొద-భా—ఇచ్చటుండక మరియేచోటికైనాపో. నామగడు మంచాడుకాడు. ఆ
డికినాకు పోట్లాటతెచ్చి సాకాపరం గంగలో దించినదాన వవుతావు.

(అని గంపతో సుశీలను గెంటుకొనిపోవుచున్నది.)

(రెండవపల్లీవానిభార్య ద్దానివెంక నిష్క్రమించుచున్నది.)

తే. గీ. ధాత్రి నేలకంట్యోఘ సుం ♦ దరశివాఖ్య
భావనారాయణులప్రియ ♦ మఱఁదియైన
యల్లఘు సుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపై ♦ వరలుగాత. 16

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము.

పంచమాంకము.

ప్రదేశము - అరణ్యము, కాళికాలయము.

[చంద్రరేఖయును, బోయివాఁడును, ప్రవేశించుచున్నారు.]

చంద్ర—ఓయీ! నన్నీకాళికాలయమున కేలదెచ్చితివి?

బోయి—తే. గీ. సంతుకొలుపు నవాలి ♦ యొసంగినేని
గలుగునవియందు రెల్లలు ♦ పలుకుచుంద్రు
గాన నిన్నిప్పు డీకాళి ♦ కకును భక్తి
బలియొసంగెద సంతాన ♦ పదవికొఱకు. 1

చంద్ర—(గడగడఁవడఁకుచు విచారముతో మనసులో) మహారాజరాజమహీమండ
లుండును, ఘనుతకీర్తి మంతుఁడును, నగుప్రభాకరుసకును, మహాపతివ్రతాశిఖా
మణియని పేరొందిన సుశీలకును, ముద్దుకూఁతునై మహాపరాక్రమశీలియగు జయచం
ద్రునకనుంగుచెల్లెలనై నేడుదిక్కు లేక యిక్కానసంబున నొక్కఁ ముక్కడివాని
చేఁ జావు సిద్ధించుచున్నదిగదా. హాదైవమా! మిమ్మనఁ బనియేమి? మాయన్నగా
రు చెప్పినచొప్పున విధాతవ్రాఁత దాటఁదరము గాదు గదా? అయినను నొక్క
మాట చెప్పెద. (అనిప్రకాశముగా)

తే. గీ. నీదుమేలుకొఱకు ♦ నితరుల బలినిష్ట
క్రాళియేలకోర్కె ♦ శాంతినిడును
యక్కఱకొలదిటుల ♦ మ్రొక్కు దీర్చుటె గాని
ఫలమదెల్ల కలుగు ♦ వరికి నీకు, 2

అదియునుగాక,

ఉ. వారక బోరిచువాఁడవని ♦ వచ్చితినమ్మిట నీదువెంటన
న్నారకజంప నెంచితివి ♦ యొప్పునె? నీమదికింత సాహసం
బారసి జూడఁగా నజము ♦ మర్త్యుని బాయక తోడు నీడగా
కూరిమితోడ తిర్గునతి ♦ క్రూరముతో బలి యిచ్చుటేకదా. 3

ఏల? నాయందు దయమాలి మడియింప నెంచెదవు. నామాట లాలించి నీయింటఁ బెంపుము. ముందుసంతతి యొనఁగూడుట పట్టెదిగాని మొనగూడుట ముఖ్యము.

బోయి—తే. గీ. పూర్వకాలము సన్మునుఁ ♦ బూర్వులబల
వరములనుఁ బొందఁగా నెంచి ♦ వరమతులయి
మహింపములు మక్కుటమ్ములు ♦ మనుజులాది
బలియొసంగిగటించును ♦ బల్కు చినమొ. 4

పాపమున్నచో నటులఁ జేయుదురా. నీనిమున్నిటికన్నను నరబలి ముఖ్యము. దాని నొసంగఁగా నేతత్కాలమే దేవి ప్రత్యక్షమై కోరిన కోర్కెలు కొఱంతలేకుండ నిడును. కావున నాలస్యముఁ జేయరాదు. శిరస్సువంచి నమస్కరింపుము.

చంద్ర—(విచారముతో)
రుగ్మతీ. ఆరఘుభూషా ♦ యాశ్రితపోషా
నేరములేకన్ ♦ నేడిటజంపన్
గోరుచుండెన్ ♦ క్రూరుడు నన్నున్
భారము నీదే ♦ బాగుగ బ్రోవన్. 5

(కోపముతో) నీవసలే కిరాతవంశజుఁడవు అందులో గొడ్డువాఁడవు. నీకు మంచిచెడ్డలు దెలియు టెట్లు? నే నిదివరలో నెవరికిని మ్రొక్కియుండలేదు. మ్రొక్కెడు పద్ధతిం గనపర్చుము.

బోయి—పాపము మ్రొక్కించెదఁజూడుము (అని కత్తిగిరగిరం ద్రిప్పుచున్నాఁడు.)

చంద్ర—(గడగడవడంకుచు కన్నీరునింపుచున్నది)

(తెరలో) ఓరీ! నా పేరు సుశీలుండని యెఱుంగవా?

[అని సుశీలుఁడు ప్రవేశించుచున్నాఁడు]

ఉత్సాహ. ఘోరకాననంబునందు ♦ క్రూరమతిని బాలిక
న్నేరమేమి లేక యెటుల ♦ నేఁడు చంప నెంచితో
చీరివైతు వాడలు రెండు ♦ చెక్కలుగను నిప్పుడే
పోర (అని గుండెలపైఁ జేయవేసి గెంటి)
దిక్కు కల్గియున్నఁ ♦ బోయి చెప్పుకోవలెన్. 6

బో—(కోపముతో) ఉత్సా. ఇటుల దంభములనుబల్కు ♦ నిప్పుడే నిను స్వైరక
చిటికెలోన ద్రుంచివైచి ♦ చిన్నికన్నెఁ బిమ్మటన్
తటుకున న్శిరంబుఁ గోసి ♦ ధన్యకాళికీయ నీ
వెటులఁ బోదువెందు జొత్తు ♦ వేమిసేతు మూతురా.

[అని సుశీలునిమీఁదికరుగుచు]

బోయి—పంచ. శిరంబుడంబుమీఱ నేఁడు ♦ కత్తిమీద కత్తితో
సుశీ— శిరంబుఁ గోయకున్న నిష్ఠ ♦ తీయటంచుఁ బిల్వరా
బోయి— పరాక్రమీవపల్కులేలఁ ♦ బట్టుపట్టు వేగమే

[అని యిర్వురుఁ గలియబడుచున్నారు]

(సుశీలుఁడు బోయిని పడద్రోచి మీఁద కూర్చుని కత్తిపైకెత్తి)

దురాత్మ చావుచావు ♦ దుడుకులన్ని నీడుచుక్.

[అని పొడుచుచున్నాఁడు]

చంద్ర—ఆర్యా! నాపుణ్యవశంబున మీరడ్డుపడుటచే నాకు మారుగా నీకిరాతుఁడు పరలోకగతుఁడయినాఁడు.

సుశీ—(పైకిలేచి బట్టసవరించుకొనుచు) అమ్మా! నీకిఁక భయములేదు. (అని నిలువఁబడి) నీవు రాజకుమార్తెవలెఁ గాన్పించుటయే కాక నాప్రియబంధువర్గములోని దానివలెఁ గన్పట్టుచున్నావు.

ఉ. ఎక్కడకన్నె నీవు కుల ♦ మెయ్యది నీతలిదండ్రు లెవ్వరో
యక్కటరయొంటిగా గహన ♦ మందుఁ జరించుట కేమి బోయవాఁ
డెక్కడ నీకుఁ దారసిలె ♦ నిచ్చటఁ జంపఁ దలంచు టాదిగా
నిక్క మెఱుంగఁ దెల్పు మిఁక ♦ నీరజనేత్ర శుభంబు చేకురున్. 9

చంద్ర—ఆర్యా! నా పేరు చంద్రరేఖయందురు.

సుశీ—(మదిలో) ఆహా! రూపునకుఁ దగిన పేరె.

చంద్ర—నా తండ్రి రత్నగిరి దేశాధీశుండైన ప్రభాకరుండు.

సుశీ—నీజనకుఁడు ప్రభాకరుఁడేనా? అటులయిన తర్వాత, తరువాత.

చంద్ర—నా జనని సుశీల నా (—)

సుశీ—(ఆమెను కౌగలించుకొని) నాతోబుట్టుకూతువే! నా ముద్దుల మేనగోడలవు (అని యామెను ముద్దుబెట్టుకొని) ఏదితరువాత తరువాత.

చంద్ర—అన్నయ జయచంద్రుఁడు (అనియేడ్చుచున్నది)

సుశీ—ఉ. అమ్మ! విచారమేలవిను ♦ హాయిగ నీస్వజనంబు చెంతశీ
ఘ్రిమ్ముగ నిండఁజేయుటకు ♦ కన్నియ నాదిక భారమమ్మ మీ
యమ్మరొ మత్సహోదరియు ♦ నా సుప్రభాకర రాజు భూప యే
నమ్మ తదీయభార్యయగు ♦ నా జయచంద్రుఁడు భాగినేయుఁడీ
యమ్మరొ భాగినేయి విఁక ♦ నంజక లేటికి దుఃఖమేలికన్. 10

చంద్ర—(స్వగతమున) ఇంచుగ హెచ్చుతగ్గుగా మా యమ్మను బోలి యున్నాఁడు. ఒకవేళ బోయివలె మోసము జేయఁ దలఁచినవాఁడేమో. (ప్రకాశముగా) నీవు మా మేనమామ వయినపక్షమున మా జననికిఁగల రూపలావణ్యాదుల దెల్పుము.

సుశీ—సరే మంచిది.

సీ. భూరిమధ్యమందున ♦ బొట్టురీతిగ నుండు, పుట్టుమచ్చయు లేదు ♦ పుణ్యసతికి
నగినచోఁ జెక్కిళ్ల ♦ సొగసుగా గుంటలై, నిగనిగలాడవే ♦ మగువ కెపుడు
కుసుమమాలికరీతిఁ గొమరుగా గళమున, మూఁడు రేఖలు లేవె ♦ ముదితకరయ
చికురముల్ వ్రేలాడు చెన్నుదలంపంగ, మడమలు నంటవే ♦ మానినికిని
తే. గీ. చారురుచినొప్పు చామన ♦ చాయ మేను, వయసు ముప్పదిరెండేండ్ల ♦ వరకునుండు
పొడవుఁ బొట్టియుఁ గాక స ♦ న్నబలియుండు, బాలగుణజాల ఘనలీల ♦ వరసుశీల. 11

అదిగాక మీ మాతయు నేను గవలలమగుటచే మాకిరువురకు నొక్కపోలికే యుండినారు.

చంద్రి—(ఆశ్చర్యమును విచారమును మనంబునం బెనంగొన) ఆహా! "పుణ్యవశము చిన్నదయినచోఁ నరణ్యమునందైనను జుట్టములలవడుదుర" నుమాట నిజముకదా. (ప్రకాశముగా) మామా! ఏమని చెప్పుదు. మా తండ్రిని గ్రూరుండగు దుశ్శీలుండు నిద్దురలోఁ జంపె.

సుశీ—(ఆశ్చర్యముతో) దుశ్శీలుఁడా తని పినతండ్రి కొమారుఁడేగదా! అటుల గావింప జేయ నెటులాడెను.

చంద్రి—అతఁడుఁ పరదారాపహరణ పాపమునందై యూరివారలం బాధింప మాజనకుండు దండించి కలఁగి వానిని కారాగృహబద్ధునిగా జేయ భటుల కాజ్ఞయొసంగెను. ఈ వృత్తాంత మాతఁడు తెల్లంబుగా నెఱింగ నారేయి మందిరముం జొచ్చి యందు నిదురించుచున్న మా తండ్రినిం జంప మార్గంబు జేపట్టె నుంకించె.

సుశీ—(కోపముతో)

శా. ఏమేమీ వెఱపింత లేక నెపదే ♦ యట్లాడె దుర్మార్గ నీ
కామక్రోధమదాంధకార తులువా ♦ గర్వాతిరేకాకృతా
యీమర్త్యేశుపదంబునం బెరిఁగియ ♦ న్యాయంబుగా దుర్నింపుటల్
పాముం బెంచగ కాళ్ళపీకుకరణి ♦ న్పాపాత్మ నీకృత్యముల్. 12

కానిమ్ము. దుష్టా! నీరోజు దగ్గరకు వచ్చినది. నేనిప్పు డెన్ని కేకలు వేసినను లాభమేమి? కంఠశోషే గాని. అటుపైని యా మీదుస్థితియేమయ్యె.

చంద్రి—ఏడువ నారంభించెను. మా యన్న యదిచూచి కన్నడఁ బొన్నునుండి డిగ్గి ఖడ్గమును బూని వానిఁ జంప యత్నింప వాఁడదెఱింగి మమ్ముల నిద్దరిని గానమందు దెగటార్పుఁడని తలవరి కొసంగెను. అందులకు మాజనని కడుగుంది జలరాశిలోఁ జొచ్చెను.

సుశీ—(విచారముతో)

సీ. మిన్నొక్కపెట్టున ♦ మీదఁబడ్డనుగాని, ధైర్యంబువీడనియు ♦ దారమతులు
లేని నేరముపన్ని ♦ మానవాధము లెల్ల, దూషింపరోషంబు ♦ దొరనిబుధులు
కలిమిగలదనుచు ♦ గర్వించి పరిజలకు, హానిజేయని యట్టి ♦ మానఘనులు
జలవంతముగ తమ్ము ♦ పైబడి మోదిన, కినుక చెందని యట్టి ♦ కీర్తిధనులు
తే. గీ. కటకటా రొంచనొక చిల్లి ♦ గవ్వకైన, మారకుండెడు దుష్టుచే ♦ మాన్యవరుల
కెట్టియాపదఘటిల్లె ♦ నేమనందు, కనఁగ చిన్నచిల్లికి నోడ ♦ మునిగినటుల.

ఇప్పుడు నేవిచారించ లాభమేమి? మీ యన్న యేమయ్యె.

చంద్రి—మమ్ము నుజంప యత్నించిన తలారి దైవికముచేఁ దనకత్తి తన కుత్తుకకేఁ దగుల మృతినొందెను. అంతటఁ గాంతారంబున మేమిరువురమును చరించుచుండ నే మూర్ఛనొందితిని. మా యన్న యెటకుబోయెనో, ఈబోయ మీ యన్నను జూపెద నని మాయోపాయము పన్ని సన్నికాళికకు బలియిచ్చుటకుఁ దెచ్చెను. మీ రడ్డుపడితిరి.

సుశీ—(కోపముతో) ఔరా దుశ్శీలా! దుర్గుణగణ జనపాలా! క్రూరా! ఛండాల

చ. ఎఱుఁగవొ నా భుజాబలము ♦ నేటను మున్గిన నేడ్డకేగినం
బరుగిడి మూఁడు మాతులలను ♦ బారిపుగఁ జేకొని నిల్చియుండినన్

దురమున నిన్నుబట్టి తల ♦ ద్రుంచకయుండిన నాదుపౌరుషం
బరయఁగఁ గాల్పనే రోమలు ♦ బాయనె మీస మిదేలకాల్పనే. 14

(అని ఆమెతో) అమ్మా! పోదము. మీయన్న నరసి యాదురాత్ముని, మద మడఁగింతము.

(అని యామెచేతిని బట్టుకొని యిర్వురు నిష్క్రమించుచున్నారు)

తే. గీ. అవని నయినాపురపు బాప ♦ నార్యసుతుఁడు
నీలకంఠి సుందరరామ ♦ నిలయసుతుఁ
డైన సుకవి సుందరరాము ♦ డాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపై ♦ వరలుఁగాత. 15

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

షష్ఠాంకము.

ప్రదేశము — వింగుర్లాకోట.

జయ — (కోటను కొంతదూరమునుండి చూచి) ఆహా! దారితప్పి యిటవచ్చితిని. ఇదియెద్దియో. మహారాజపురమువలె నున్నది.

[విచారముతో]

నలసగతివృత్తము. చెలియలను గానము ♦ చెంతఁబడి నేనున్
సలిలముల కేగినది ♦ జాడఁగనలేకన్
కలఁతమది జెంది యతి ♦ కష్టములపాలై
సలలితపుప్రోలుదరి ♦ సాలమునుగంటిన్. 1

ఆహా! నా ముద్దుచెల్లెలను

కవిరాజవిరాజితము.

మదగజయానను ♦ మంజులభాషిణి ♦ మానధనాగ్రిణి ♦ మానినినిన్
వదనసరోజను ♦ పంకజనేత్రిను ♦ భవ్యసుకీర్తిని ♦ బాలను నే
వదలితిగండక ♦ వ్యాఘ్రమృగేంద్రకి ♦ వ్యాళివరాహుల ♦ సంగతిలన్
మునమునఁ గావలె ♦ ముగ్ధలసోదరి ♦ మోహనరూపుఁడ ♦ మోదకరా. 2

ఆహా! ఉ. పోదమటన్న దారిఁగని ♦ పోల్చగజాలనిఁ కేమిచేతునే
మాదిరిగాంచువాఁడవన ♦ మధ్యమునందున నేరుదిక్కు హా
సోదరబుద్ధివీడుమను ♦ జన్యునఁ జేరితి నిట్టిచోటనా
గాదిలిచెల్లెలేమగనొ ♦ కట్టడికైతిని గాదె దైవమా 3

అన్నన్నా ! ఇప్పుడు నేఁ జేయవలసినదేమి,

సీ. చెలియలనీమార్గ ♦ దెలుపఁగ నే నెంచి, వార్తికై యేతెంచి ♦ దారితప్పి
వచ్చితి కీవేళ ♦ వనమున నేమైతొ, కూర్మితమ్ముఁగావలి ♦ చుక్కిబడితో
గాహంబుచేసను ♦ త్యాగంబుచేసితో, బందెగాండ్రచేత ♦ పట్టుపడితో
తెలివొందినాకయి ♦ విలపించుచుంటివొ, యటవిమధ్యంబున ♦ నడలుచుంటొ

తే. గీ. ఆకటవస్తువ్రుఁజేసేత ♦ నర్థియందు, విసిరినైచినభంగిని ♦ న్విపినమందు
విడచివచ్చితి నావంటి ♦ వెడఁగుగలఁడె, నేమి సేయుదు నేమందు ♦ నెందుఁజొత్తు. 3

(అని కొంచెము ధైర్యము దెచ్చుకొని) ఇఁక మించినదానికి చింతించిన లాభమేము న్నది? కావలఁచిన పనికాకమానదు. (కోటవంకఁ గొంచెముదూరముగ కేగి సంభ్రమముతో) ఇయ్యది చూడఁగానే నాదు.

సీ. సమసినజనకుని ♦ సంప దబ్బినయట్లు, కడలేఁ జొచ్చినతల్లిఁ ♦ గాంచినట్లు
దుర్గమునవిడిన ♦ తోఁబుట్టు గనినట్లు, దుష్టదుర్ముఖులని ♦ దునిమినట్లు
నాగుసదివులతో ♦ నగరమేలినయట్లు, యన్యదేశపురాజ్య ♦ మబ్బినట్లు
సిరిమంతులచేత ♦ ఖ్యాతిబొందినయట్లు, కష్టచయము ♦ నేఁటఁగలసినట్లు

తే. గీ. తోఁచుచున్నది యీసాల ♦ గాంచగానె, సత్కృతమునిన్నమైనచో ♦ సకలవాంఛ
లనితలంపుమున్నమ ♦ తాత్ర్యధిపతులు, దుఃఖముఁగాంచిరి రాజ్యమ్మ ♦ దొరకలేదె.

కావున వారుగూడ నిట్టియిక్కట్టులువడలి సుఖమునొందు రోజులుదాపయినవని తలంచెద (కొంచము దూరమరిగి) ఏమి? నామూఢత్వము.

తే. గీ. పుట్టుగ్రుడ్డియటులైన ♦ మూఁగయైన
యునిబధిరుండటగాకర ♦ రిదుర్రిఁడెంచ
కుంటియైన్నఁగ కుష్ఠుఁడో ♦ కోఁతికాఁడు
పృథ్వి నేకచక్రింబుగా ♦ నేలుటకును
తలఁచియత్నించుభంగి నా ♦ తెలివిదలఁప.

(కోటదగ్గఱకేగి) ఔరా! ఎంత విచిత్రముగనున్నది.

సీ. ప్రాకారప్రాకార ♦ ప్రాసాదములతీవి, యంబరవీథికి ♦ నంటియుండె
ఖాతమఖాతమై ♦ కల్లోలకూపార, కల్లోలముగఁజుట్టు ♦ గదసియుండె
ధూళికుట్టిమములు ♦ హాళినద్దెసలను, శృంగిశృంగములన ♦ నెగసియుండె
గోపురగోపుర ♦ గోపురాకృతులుఁగో, చనములకును గోచరములయ్యె

తే. గీ. భళిర! విస్మయంబయ్యెనీ ♦ పరిధిఁజూడ, నహహపాలించునట్టియా ♦ యధిపుభాగ్య
మమర గణుతింప నమరవిద్యాధరాహి, సిద్ధసాధ్యులకలవియే ♦ బుద్ధిదలఁప.

(అని దగ్గరకుఁబోయి) మాయురే? ఇదియంతయు నాబ్రతుకువలెనే మాయగా నున్నది. ఇది నిర్జనప్రదేశముగా నున్నయది. కాదు కాదు. నిర్జనప్రదేశమయినచో నంత శుచిగానుండునా? లోపల జనంబులుండవచ్చును.

ఉత్కలిక. ఘనుఁడుసజ్జన సన్నుతుండును ♦ ఘనజనావళిపరివృతుండును
శాతకుంభశరీరయుక్తుఁడు ♦ శాంతవక్త్రవిశాలనయనుఁడు
సుగుణపూజ్యుఁడునమిత తేజుఁడు ♦ విగతదూష్యుఁడుసత్యభాషుఁడు
నైనయానృపుఁజూడవేఁడెద ♦ నాదుదుఃఖముఁ దెల్పఁగోరెద. 7

నాభాగ్యమెట్లుండెనోగదా. వామలోచనలకు వామలోచనంబును, పురుషులకు దక్షిణనయనంబును నదరినచో మేలుకలుగునందురు. ఇప్పుడు నాకు కుడినేత్రంబదరుచున్నది. ఏమిలాభము కలుగునో!

(అని లోపలఁ బ్రవేశించుచున్నాఁడు.)

[అకోటనుండి మంత్రి, జయచంద్రుఁడు, ఇద్దరు భటులును, నలుగురు వారకాంతలును, కోటద్వారముయొక్క ముంగలకు వచ్చుచున్నారు.]

మంత్రి—ఆర్యా! నేనీదేశాధీశుని మంత్రిని. నాపేరు కృతశర్మ.

అశ్వగతి. పంతులువాసిను బంధులు ♦ వరశము దేశమునున్
సంతసమొప్పగ బాలుఁడ ♦ సాంతముగా మఱి యీ
చెంతకు రాఁబనియేమొకొ ♦ శీఘ్రమెదల్పుమిమా
కంతయుఁజూడగఁ మిమ్ములఁ ♦ గౌతుకమయ్యెఁగదా.

జయ—(మంత్రిదెసఁజూచి విచారముతో) సచివాగ్రణీ! నన్నేల దుఃఖవారాశిలోఁ బారవేసెదవు. నాబ్రతుకు నాసంగతి విన్నవారికేఁ గన్నవారిఁగూడ విచారము కలిగింపకపోదు.

కృత—ఆర్యా! తమకీవిచారమేల? సాధ్యమైనంతవఱకు తమదుఃఖనివారణమునకై ప్రయత్నించెదము. కావున నాతో కొంచెము సెలవిండు.

జయ—(విచారముతో)

ధ్రువకోకిల. ప్రణుతసజ్జనసన్నుతుండు ప్ర ♦ భాకరాఖ్యుఁడుదండ్రిమా,
జనని భూనుత శీలచారువిశా ♦ ల నేత్రి సుశీలమా,
యనుఁగుచెల్లెలు చంద్రరేఖను ♦ భాంగి రత్నపురంబునన్
జననమొందితి శ్రీమణీ జయ ♦ చంద్రుఁడన్ నృపపుత్రుఁడన్.

వారకాంత—(తోడివారితో) ఈతండు రూపలావణ్యములలోఁ జయచంద్రుని జయించినవాఁడే!

రెండ—అందువలనే యీ పేరు వచ్చినది.

మూఁడ—చెచ్చెలులారా!

ఉ. కన్నుముఖంబు హస్తపద ♦ కాంతుల సంతతికెంతయుఁ దగన్
బన్నుగనోటుచెంది జల ♦ మధ్యమునందునఁ జొచ్చెఁబద్మ మ
న్నన్న విలాసమాసొబగు ♦ నారయుయారము జన్మమధ్యమం
దెన్నఁడుఁ గాంచలేదిఁకను ♦ నెన్నఁడుఁగన్గొన మిట్టిబాలునిన్.

శ్రుత—మహారాజా! ఇటరాఁబనియేమి?

జయ—అమాత్యరత్నమా! నను దిరుగఁ గుక్షిసముద్రములో ముంపదలంచితివా!

శ్రుత—బాలకా! అయ్యది నా యభిప్రాయముఁ గాదు. రత్నపురీశుండగు ప్రభాకరుని గారాబుపట్టివయి చెప్పలేక పాదచారివై యిటువచ్చుటకుఁ గారణంబడగితి. అంతియేకాని మఱియొందులకు గాదు.

జయ—(విచారముతో) నాయవస్థ నేమి చెప్పుదు.

సీ. జనకుండు నడిరేయిఁ ♦ బినతండ్రిపుత్రుచే, స్వర్గస్థుఁడౌటకుఁ ♦ జాలఁగుంది
జననిప్రాణముబాయ ♦ జలధిలోఁ జొచ్చె, నన్ను నా చెల్లెల ♦ నలికసెంచి
తలవరిపిఁసినమధ్య ♦ మునకుఁ గొనిపోవ, దైవయోగముచేతఁ ♦ దానెమడసి
ముద్దులతోఁబుట్టు ♦ మూర్ఛవోవఁగ నట, జలముల కొలకునై ♦ కొలను చెంత
తే. గీ. కరుగ సెంచి యేగంగ మా ♦ స్తంభుఁడప్పి,యీపురిని కోటదరిజేర♦నృపుని జూఁడ
బుద్ధియెడమంగవచ్చితిఁ♦బుణ్యపురుష,యకట! చెలియ లేమయ్యెనో♦యటవియందు

(అని కన్నీరు నింపుచున్నాఁడు.)

శ్రుత—రాజా! యెట్టివారలకయినను గష్ట సుఖములు, కలిమిలేములు కలుగుచుండును గదా. అందలికలిమి సుగములకు సంతసించి లేమి కనుటలకు విచారమొందరాదు. రెంటిని సమానముగా జూడవలయును. అదిగాక,

తే. గీ. మున్న భాస్కరాన్వయమందు ♦ బుట్టినట్టి
యుర్విపతులెల్ల గష్టము ♦ లొందితుదకు
సౌఖ్యము లొందె యేలెరా ♦ జ్యమ్ము గాన
వారివలె నీవు సుఖములు ♦ వడయఁగలవు. 12

యిందులకయి యింతగుందనేల? ఇట్టిది మీవంశపరంపరా వచ్చుచున్నదియే కాన నా కోర్కె నెరవేర్చితిరేని మీ కష్టములు గట్టెక్కఁగలవు.

జయ—నా కలనయినచో శీఘ్రముగా నెఱవేర్చెద.

శ్రుత—(విచారముతో)

సీ. ఏసార్వభౌముని ♦ నెడయక చేపట్టె, కవితకన్యాతల్లి ♦ గల్పవల్లి
ఏసార్వభౌముని ♦ నెడయక చేఁబట్టె, సిరికిబట్టఁపుచేడి ♦ చిగురుబోఁడి
ఏసార్వభౌముని ♦ నెడయక చేఁబట్టె, ధైర్యసాహసరమా ♦ ధుర్యగరిమ
ఏసార్వభౌముని ♦ నెడయక చేఁబట్టె, దానగుణస్ఫూర్తి ♦ ధర్మకీర్తి
తే. గీ. యట్టివినుతమూర్తి సుశీలుఁ♦డలఘునృపుఁడు,దైవగతిచేత మతిలేక ♦దనదు రాజ్య
మంతవిడనాడి కాంతార♦మధ్యమందు,దిరుగఁజొచ్చెను విధివ్రాఁతఁ♦ద్రిప్పవశమె.

కావున నమ్మహానుభావుని రాజ్యలక్ష్మికి మేమేర్పరచుకొన్న కాలనిర్ణయప్రకార మెవ్వరయిన నీద్వారములోఁ బ్రవేశించినచో రాజ్య పట్టాభిషిక్తునిఁగాఁ జేయ నెంచితిమి.

జయ—(ముఖవికాసముఁ జేయుచున్నాఁడు).

[పరిచారకుఁడు లోననుండి కిరీటమును దీసికొనివచ్చి మంత్రి కిచ్చుచున్నాఁడు.]

శ్రుత— మయూరరుతము. శ్రీపతికృపచేన్ మాభాగ్యమునన్
చింతలబాపన్ జేరితిరిటకున్॥ శ్రీపతి॥
భూపకులాగ్రణి రసనరసాగ్రణి
భూపుణ్యాగ్రణి బుధలోలాగ్రణి॥ శ్రీపతి॥
మాపయిభారం మాకువిచారం
మాకిఁక లేదే మీదే కాదె॥ శ్రీపతి॥
నృపవరశీలా రాజ్యమివ్వేళ
యిచ్చితిబాలా యేలుకో లీలన్॥ శ్రీపతి॥ 14

[అని కిరీటము శిరముపైనిడ బోవుచున్నాఁడు]

వారకాంత—(తనతోడివారితో) ఆహా!

తే. గీ. డంబుగా నీనృపునకుఁబ ♦ ట్టంబుఁ నిడుట
టిక్కలకు నీని కాంతిని ♦ ధిక్కరించి
విరియఁబారిచూపరులకుఁ ♦ బ్రీతిని డెడి
పువులకుఁ దావియొసగూడు ♦ పోల్కి గాదె. 15

రెండ—చాలుచాలు. ఇదియేనా నీసరసోక్తి వారకాంతలింక నెంతయో వింతగమాట లాడుదురని సరసులనుకొను పలుకులు వృథాజేసితివి. ఇదివినుము.

తే. గీ. రాజ్యలక్ష్మిని బొందుట ♦ రాజసుతుడు
సకలసౌభాగ్యసంపద ♦ సౌఖ్య మిడుచు

నెల్లరను దల్లిరీతి ర ♦ క్షించునట్టి
యుర్విరను బొందు నాశిష్యు ♦ చంద మబల. 16

మూడు—(రెండవవారకాంత వైపుచూచి - బుగ్గలుపొడచుచు) చాలుచాలు నీవ్యర్థికేఁజాలసంతసించినాను.

శాల్గ—ఓహో! రాజ్యలక్ష్మియనుమాట నీనామమునకును రాజ్యమునకును నర్థద్వయముకలిగియుండుటచేతనా,

రెండ—ఎవరనుకున్నకోరికవారిని బయలుపుచ్చకమానదు గదా.

జయ—తే. గీ. నాకుపట్టాభిషేకంబు ♦ వీకతోడ
చేతునంచును దెగువతోఁ ♦ జెప్పుమాట
“మంగలికిప్రధానసత్వము ♦ సంగినట్టు”
లనెడునార్యోక్తిగదసచి ♦ వాగ్రగణ్యా! 17

శ్రుత—ఈరీతిని సెలవిచ్చుట మీవంటి బుధాగ్రేసరులకు ధర్మమేనా? మీరురాజ్యపరిపాలనకర్తలుగనుకనే మే మేర్పఱచుకొన్న కాలనిర్ణయములో నీప్రాకార ద్వారముగుండ దైవము మిమ్ములఁ బనిచినాఁడు.

అన్నియునుంగాక. తే. గీ. ఆదిశేషువు శిరముపై ♦ నవనితలము
మోయవలె నున్న ఫణులెల్ల ♦ మోయగలవె
యట్టులె భూభరంబును నెప్లు ♦ యధిపశ్రేష్ఠు
లేలవలె నున్న నరవరు ♦ లేలఁగలరె. 18

(అని కిరీటము శిరముపైనిడి మంత్రి కూర్చుండినాడు)

వారకాంతలు—జే జయచంద్రమహారాజా!

పంచచామరము, ముక్తపదగ్రస్తము.

సురేంద్రవైభవా బుధాళి ♦ స్తోత్రపాత్రభూవరా
వరా యశోవిహార ధీర ♦ వైరిసంహరాహరా
హారపరిపూర్ణపూర్ణచంద్ర ♦ హంసవంశభాసురా
సురాహణతుల్యగాత్రనాయ ♦ శోభనానుభాషణా 19

తోటకవృత్తము. జయచంద్రునకున్ గుణ ♦ సాంద్రునకున్
భయహీనునకున్ జయ ♦ మంగళమో
నయవిద్యునకున్ జన ♦ నాథునకున్
బహుకారుణకున్ శుభ ♦ మంగళమో. 20

(అని మీఁదపుష్పములుజల్లి నృత్యము జేయుచున్నారు.)

జయ—వహ్వా! బాగుగనున్నది.

ఉ. సుందరులార! మీదగువ ♦ చోరచనాకృతి వీణనాదముల్
పొందగ నాటపాటలయి ♦ పొల్పెసలారెడు జావళీల్ కృతుల్
మందర మెచ్చు నుజ్జనటన ♦ మద్భుతమున్ గనువేఁగలున్ బలే
నందము పొందుచున్నదిది ♦ నంగనె దుఃఖము బాసినామదిన్. 21

వారాంగనలారా! నృత్యమ్ముచాలు.

శ్రుత—రాజుగారియొద్ద సెలవుఁ దీసికొని మీమీమందిరములకుం జనుఁడు.

వార—మహారాజా! సెలవు.

జయ—మంచిది.

(వారకాంతలు నిష్క్రమించుచున్నారు)

జయ—(మంత్రి నుద్దేశించి)

తరల. కలవు నామది రెండు కోర్కెలు ♦ కామసన్నిభరూప నీ
పలనఁగానని యంటివేనియు ♦ వచ్చువారిని బట్టిపో
దలఁచినాఁడను నమ్మునీమదిఁ ♦ దక్షిణంబ యొనర్పఁగా
వలయుఁగావునఁ జెప్పెద న్వినుము ♦ వారకన్సచివాగ్రణీ! 22

శ్రుత—రాజా! మీ యిచ్చను వచ్చిన తెఱంగున వర్తించుచున్నాఁడను. అవి యెద్దియో సెలవొసంగుఁడు.

జయ—తే. గీ. వినుము చెల్లెలి విడచితి ♦ విపినమందు
బంటులను వేగఁబోత్తేరఁ ♦ బనుపుటొకటి
తక్షణమ్ము దుష్టులపై ♦ దండు వెడల
కార్యమట రెండవదినమ్మి ♦ ఘనగుణాఢ్య! 23

శ్రుత—ఆర్యా! అదియెంతపని. ఇప్పుడే తమకోర్కెలు నెఱవేర్చెదను. రండుకోటలోనికిఁబోవుదము.

(అని యిరువురు నిష్క్రమించుచున్నారు)

తే. గీ. అవనిగుణసూర్యకోట య ♦ నంతశాస్త్రి
వర్యునకు గూర్మిశిష్యుఁడై ♦ వరలునట్టి
యలఘు సుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిటిభూమిపై ♦ వరలుగాత. 25

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

సప్తమాంకము

ఉద్యాన వన విహారము.

[బాలికలు బంతులుదూలించుచు నొకరివెంబడినొకరు ప్రవేశించుచున్నారు.]

కమల—(తోడివారితో) ఇప్పుడెన్నిగంటలయినది.

రేవతి—సాయంకాలము నాలుగు గంటలయినది.

కమ—ఓచెచ్చెలులారా! మనము చెండ్లాట మానిచి యీపుష్పవాటికలకు నీరుపోయవలెను.

చెలికత్తెలు—మంచిది. (అని బంగరుకలశంబులు చేతితోఁబుచ్చుకొనును)

రేవతి—అక్కా! నాకామొలకల పేర్లను బ్రత్యేకముగాఁ జెప్పుము.

కమల—మంచిది.

సీ. కేసరీ మధ్యరో ♦ కేసరి యయ్యది, తిలపుష్పనాసిక ♦ తిలకమదిరొ
అంబుజవదనరో ♦ యంబుజమలది,చంపక పరిమళి ♦ చంపకమిది
కర్కగండద్వయీ ♦ కరకమదేకమ, గుణగుణాతీత ♦ గణికమదిగో
పౌండ్రకలోచన ♦ పుండ్రకమియ్యది, సుమనఃమనోహరీ ♦ సుమనమిదిగో
తే. గీ. అల్లవేచూడు కరవీర♦యామ్రబిల్వ,నకుళవంజుళ చాంపేయ♦పనసజంబు
పారిజాతకస్యందన♦శారదాది, పుష్పరస పరాగములతో ♦ పొల్పెసంగు. 1

అదిగాక.

లయగ్రాహి. చెల్లెలరసాల మది ♦ యల్లజను పాంథులకుఁ
జల్లగను నీడలిడు ♦ నుల్లము లెలర్పన్
గొల్లలవె మల్లికమ ♦ తల్లికకదంబమను,
నెల్లి బదరీవకుళ ♦ వల్లరినులన్మా

మల్లెలు సమీరణను ♦ మొల్లలు సుజాజి విరు,
లెల్లను సువాసనలు ♦ జల్లును గదమ్మా
యెల్లెడలఁజూచినను ♦ వల్లరిలు వల్లులును,
నల్లుకొనియున్న పొద ♦ రిల్ళు గనుబాలా.

(నీళ్లు పోయుట నభినయించుచున్నారు)

లయవిభాతి.

రోహిణి— నెలత విరజాజివిరుల ♦ లలిఁ దిలకించు మది
నలుదెసలగ్రమ్మి యల ♦ పులకునిరువయ్యెన్
శ్యామ— మెలఁతపొదరిళ్ళు మన ♦ యలతలనుబాపుటకు
నెలఁత నెలవయ్యెగదె ♦ నళినపదయోషా
సుందరి— పొలఁతిమరుకేళికిది ♦ చెలువమగునీకునిటఁ
గల లతలువల్లరిలు ♦ జిలిబిలిగ నుండెన్
(అని శ్యామలను బరిహసించుచున్నది)
శ్యామ— చెలివయసుగుబ్బలన ♦ వలపువిటకాండ్రగవఁ
గలయు టదిగల్గెపెలు ♦ పలుకులిఁక నేలన్. 3

(అని నవ్వుచున్నది తోడివారు చప్పెటలుకొట్టుచున్నారు.)

కమల—మీమీపరిహాసములకేమిగాని.

సీ. ఆకసంబనులక్ష్మి ♦ కందెలకై పైడి, పారసికరఁగు కుం ♦ పటియనంగ
సురలురక్కసులును ♦ సురకుఁబోరాడఁగ, సమరభూమినిగాలు ♦ క్షతజ మనఁగ
గగనమండపమను ♦ కల్యాణవసతికి,సింగారముగఁబూయు ♦ జేగురనఁగ
చూపఱ్లమదులకు ♦ సొబగుగాగన్పించు,పూచిన మోదుగు ♦ పూతయనఁగ
ఆ. వె. తోవకువన్నెతాల్చె♦తోయజమిత్రుండు,తనదురాణిపొందు♦తలఁపుహెచ్చి
పడిగఁదేరితోడ♦పశ్చిమసాంద్రంబు,జేరుచుండెగనుఁడు♦చెలియలార. 4

కావున మనమాలసింపరాదు. వెంటనేపూవులఁ దునుముకొని యింటికిఁబోవుదము.

(తోడివారు) మంచిది. (అనికలశము లచ్చటనుంచి పుష్పగుచ్ఛములగోయుట మొదలుపెట్టిరి)

హాయగతిరగడ.

కమల—రామరమ్మిటు గుందకుట్మల ♦ రాజిరాజిలుచుండెగాంచుము

(అని చెలికత్తెలకుఁజూపుచు మల్లెమొగ్గలు గోయుచున్నది.)

రేవతి—శ్యామచామపవిత్రావాళరక్తిమ ♦ సౌరసౌరభ మెంచు మెంచుము
(అని పగడపుఁ గాయలనుగోసి శ్యామలకుఁజూపుచున్నది.)

సుందరి—బాల బాలసమీరణంబడె ♦ ప్రాయపాయము గా నలందెను
(అని మణిమాలకు మల్లెతీగెలను జూపుచున్నది.)

మణి—లీల లీలప్రసూనముల్ నవ ♦ లీలలీలగఁ గోయుమందును
(సుందరితో ననుచున్నది.)

కమల—చెలియ చెలియలగంధఫలిబల్ ♦ చెలగి చెలఁగు చునుండెఁగనుమది
(అని చెల్లెలకుజూపుచున్నది)

రేవతి—చెలువ చెలువముఁజూడుసంపెంగ ♦ జిలుగుజిలుగుకఁబూచెనమ్మది
(అని అక్కయైన కమలకుసంపెంగ చెట్టుఁజూపి పూవులు గోయుచున్నది.)

శ్యామ—వామవామరపారిజాతము ♦ వన్నెవన్నెలుగులుకు శ్రీయము
(అనిరోహిణికిఁ బారిజాతభూజమును జూపి పూవులుగోయుచున్నది)

రోహిణి—చామజామిని శేషముగ విర ♦ జాజిజాజులుగోయుమందుము
(అని శ్యామలకుఁజూపి విరజాజపూవులుఁ గోయుచున్నది.

కమ—చానజాణరో వైకొనఁగదె ♦ చాలమేలగు సూనముల్ నివి
(అని పుష్పములు సుందరికిచ్చుచున్నది.)

సుంద—వీణగానాదివినోదినీ యీ ♦ పికపికంబుల నాదమునువినుము
(అని రసాలసాలమీఁదికోయిలలనుఁ జూపుచున్నది.)

మణి—మదనసదనవె యాఘ్రాణించుము ♦ మరువకురువసువాసనంబులు
(రేవతికి మరువ కురువ పత్రినిగోసి యిచ్చుచున్నది)

రేవతి—పడపడల్లడె పట్టిజూడుము ♦ బాలమాలతీపుష్పచయమును
(మణిమాలను కొంచెముదూరము దీసికొనిపోయి మాలతిపుష్పముల జేతికిచ్చి చూపుచున్నది)

శ్యామ—చారుసారసముఖిము నేలెడు ♦ పరసరసమణిదమన మదిగను
(అని రోహిణికి దమనముగోసి యొసఁగుచున్నది)

రోహి—దూరబారుల నడకదిద్దెడు ♦ తొయ్యలియ్యది దులుముతులుమున
(శ్యామలకు దమనమును గొప్పననుంచుచున్నది)

సుందరి—నిబ్బిగుబ్బెతవిరులువేయిటులు ♦ చెడి వీడక కాసుకొమ్మిక
(అని మణిమాలను పుష్పచయముచే కొట్టుచున్నది)

మణి—యచ్చె బెబ్బులిరీతినుంటివి ♦ యాగుమాగుమునావాతో సరసమె
(అని పారిపోవుచున్నది)

శ్యామ—యేదియేదిటు తిరుగుమా సా ♦ యేటుకేటుకు పారిపోయెదు
(అని సుందరిని బుష్పములచేఁ గొట్టుచున్నది)

సుందరి—మీఁదిమీఁదికి వచ్చుచుంటివి ♦ మున్ను మన్ననుగాన కటునిలు
(అని శ్యామలను విరులచే గొట్టుచున్నది)

శ్యామ—మాటలేటికి చేతనైనచో ♦ మారుమారొక్కని తిరుగపోకుము
(అని సుందరిని తిరుగబుష్పములచే ముంచుచున్నది)

సుందరి—బోటి సూటిగ సూనముల్ ప్రతి ♦ మీటి గొటుమగింతు నిల్వవె
(అని శ్యామలను మఱింతపుష్పములచేఁ గొట్టుచున్నది)

శ్యామ—కాలుగాలిన పిల్లికైవడి ♦ గంతుగంతులు వైచిదేలకో
(అని కోపముతో నుడికిపోయి బల్కుచున్నది.)

సుంద—ప్రాలుమాలిని పల్కులేటికి పట్టుబట్టుము నాతో వేగమె
(అని కచ్చబిగియగట్టుచున్నది)

కమల—తాళుతాళుడి దేటివాక్కులు ♦ తప్పులొప్పులుగానకుండగ
(అని సుందరిని దూరముగా గెంటివైచుచున్నది)

రేవతి—చాలుచాలును సెంతలోపల ♦ సగసము శ్రీరసములం జేసిరి.
(అని శ్యామలను దూరముగా గెంటివైచినది)

కమల—(తోడివారితో) అదిగో! మాదాదియగు చంద్రిమణి వంటకములం దెచ్చుచున్నది. మనమా పూపొదరింట చెంగటఁగూర్చుందమురండు.

తోడివారు—మంచిది. (అని యందఱుఁ గూర్చుండిరి)

చంద్రిమణి—(ప్రవేశించి) అమ్మా! ఇదిగో! తినుబండములు మీ సవతితల్లిగారు యిచ్చినారు.

కమల—చెలియలా వీనిని దీసికొనుము.

రేవ—మంచిది. (అని తీసికొని) యీపెద్దమిఠాయి యుండ యెవరికి ?

చంద్రి—మీయక్కగారికి.

రేవతి—(అందరికి నిచ్చుచున్నది)

చంద్ర—అమ్మగారు త్వరగారమ్మని యానతిచ్చినారు. సెలవుఁదిసికొనిపోయెద.

కమల—మంచిది.

చంద్రి—(నిష్క్రమించుచున్నది.)

శ్యామ—(మిఠాయి చేతితోఁ బట్టుకొని సుందరినిజూచి)

చం. తిలఁపగ నీదుచాచులకు ♦ దధ్యముసాటిగ నున్నదే కదా
యిలపయి రెండుపట్టునలె ♦ యీడగు రూపమునందు గాని యిం
దుల నిచి మాకు పేరిమసుమి ♦ తోరము గాఁగను పన్నె కాండ్రికున్
గలుగజేసియురచ్చెదము ♦ గాంచినచో నెదయందు సుందరీ

సుంగ—(కొంచెముకోపముతో) ఔనౌను.

ఉ. ఎచ్చటనున్న పూవుపోడ ♦ రిందులయందున సందుగొందులన్
గెచ్చన డొంకదేవళము ♦ గేడగిచెట్లను నాదువాసమే
మచ్చర మెచ్చిపేరిలెదవు ♦ మాటలు నేర్చితి సంచుచాలు ఛీ
పుచ్చటికంబువీడిభువి ♦ పుట్టుటకంతెను జావుమేలకో. 7

(అందరు నవ్వుచున్నారు.)

గోపి.—ఏమిటీ మొన్నటి సాయంసంధ్యవేళ,—

ఉ. కచ్చలువీడిపోవఘులు ♦ ఘుల్లనియందెలు మోయఁ జైటలో
మచ్చరిచాటినోయి నతి ♦ మంపుగ నాట్యము నాడముంగురుల్
హెచ్చుగ మోము పైపిరియ ♦ నెవ్వరు చీరిన మాటలాడకన్
పచ్చుట నీదు చేష్ట లిపు ♦ వారక చూచెదు హా రెఱుంగరే 8

మణి—మొన్నటిసాయంసంధ్యా పరిశీలనయేల నిన్నటి మధ్యాహ్నకాలమున రెండవ యామము వేళ,—

ఉ. వాడినమోముతోడ దలి ♦ వాలికకన్నులతోడఁజంపకున్
వీడినకొప్పుతోడ మెయి ♦ వీడినసొమ్ములతోడ యార జ
వ్వాడెడుకానుతోడ నెదఁ ♦ బాసిన వయ్యెదతోడ మేనునం
గూడినధూళితోడఁగను ♦ గొంటిని పూపొదరింట చెంగటన్ 9

క. ఆమూపురేఖ సొగసే, వారలుగన్న నిజమియు ♦ వతిమారునిబల్
కూరిగశరవాత్రిముచే, నిరీతిండనరెవంచు ♦ నెంచరె మదిలో 10

రేవతి—ఇసీ. సిబ్బితలేక మీకడుపుబ్బుతనంబుచే నోటికివచ్చినట్లు మాటలు పేరిలెదరేల! మిన్నకుండుడు. పుట్టినది మాటుపుట్టక కదా!

కమ—చెల్లెలరేవతీ! నా నాలుక జిలజిలమని లాగుచున్నది. దాహము మిక్కుటముగా నున్నది. ఇక జీవము నిలువనట్టు తోచుచున్నది.

(అనిపరున్నది.)

రేవతి—చెలీ! రోహిణి. మా యక్కగారికి మిక్కుటముగా తృష్ణగలిగి యున్నది. జలములందీనుకొని గ్రక్కునరమ్ము.

గోపి—మంచిది. (అని నిష్క్రమించుచున్నది.)

రేవతి—(విచారముతో) ఓసఖీమణులారా! మాయక్క నోటమాట, కంటఁజూపులేక యే పడియున్నది. అదియేమో కారణము తెలియదు.

(అని కన్నీరు నింపుచున్నది)

చెలికత్తెలు—ఆహా! మరణసూచకములగు చిహ్నములు గాన్పించుచున్నవి. ఎంతలో నెంతకష్టదశ ప్రాప్తించెను. (అందరు నొక్కసారిగా)

కాచారలాహరి. ఓసఖీసఖీసఖీ ♦ బాసిపోవ మేలటే
మీస మైనజాలిలే ♦ కాసవీడఁగా ముముల్ సఖీ

2. చిన్ననాటనుండి నిల్ ♦ మన్ననాతోఁ జూడఁగా!
జన్నె మమ్ము బాసి య ♦ న్నన్న నీతోఁగూర్పకల్. సఖీ 12

3. పాలుమాలినట్టియీ ♦ నేల నీకువింతగా
పూలపాన్పు జేసినా ♦ కూళ దైవ మోర్వకల్. సఖీ 13

4. పంతమేల నే యిదే ♦ చింత దీర్పగా మముల్
గాంత వేగిరంబునీ ♦ చెంత జేర్చుకోవలెల్. సఖీ 14

మణి—మన మెంత విచారించినను లాభమేమి?

రేవతి—(కమల పైఁబడి) అక్కా!

చ. ఘువతరలీల నిన్ను నతి ♦ కాంక్షను బెంచెడు తండ్రి యీపయిన్
మనుటయిఁ కెట్టులీసఖులు ♦ మానినిరో చరియించు టెట్టునే
ననువుగ నీదుపాదము ల ♦ హర్నిశముల్ విడనాడకుంటి నా
వనటుల సౌందర్యమందు మము ♦ వైచితి నేనిక నిల్చు టెట్లొకో. 15

అదియునుంగాక.

సీ. జననికుఱింకెనను వి ♦ చారము లేకుండ, ననువునఁ బెనిచెఁగా ♦ నాదుతల్లి
మాతపోయిన బాల ♦ ఖ్యాతిగానిన్ప్రీతి, ననయంబు బోరివడే ♦ మనదుతండ్రి
సవతి పైదోడని ♦ జవదాటి నీమాట, లెంచక నడుతునే ♦ యెన్నఁడైన
ఘనముగా నీయాజ్ఞఁ ♦ గైకొనియేకదా, పనులు గావింతురే ♦ పద్మముఖులు

ఆ. వె. కటకట! నినుఁబాసి ♦ యెటుల జీవింతు నా కేటిబ్రతుకి కేటి ♦ కేటూడవులి
కేటికే కుసుమము ♦ లేటికి నా మెతో ధాత నన్నుగూడ ♦ దరికిజేర్పు.

శ్యామ—అమ్మా! యేలవిచారించెదవు.

తే. గీ. అప్పుడీటిన వస్తు వ ♦ ద్దానినైన
వజ్రపేటిక నిడిముద్ర ♦ వైచి పదిల
పరచిననుబోడ మనము గ ♦ న్పట్టగలమె
సఖియ నీటఁబోయినచాప ♦ చందమునను. 17

కాఁబట్టి నీదుఃఖమునుజాలింపు, ఈమె విషపూరితమైన మిఠాయి దినినటుల నా మనంబునకు దోచుచున్నయది. లేకున్న యింతలో యంతపని జరుగదు. ఈసంగతి మీనాన్నగారికి శ్రుతపరచవలెను. లెమ్మా యిచ్చటనుండిన నీవిచారమువాన్ప మా శక్యముగాదు. (అని యామెహస్తమునుం బట్టుకొని తీసికొనిపోవుచు (మణిమాల, సుందరినైపుఁజూచి) మీ రిచట భద్రముగానుండుడు. వాహకులను బనిచెద.

(అని రేవతితో నిష్క్రమించుచున్నది)

సుంద—అన్నన్నా! చెల్మికి సాటియగు పదార్థమెద్దియు గానరాదుగద.

సీ. ఆపదలను మహా ♦ యబ్ధినిమున్గుచో, తరణియై రక్షించు ♦ ధరను జెల్మి
యెంత మర్మమునైన ♦ మంతనమున దాచ, వజ్రపేటికయన ♦ వఱలు జెల్మి
యజ్ఞానమను మహా ♦ యంధకారముబాప, భాస్కరకాంతియై ♦ ప్రబలుఁజెల్మి
యిచ్ఛానిహారేచ్ఛ ♦ స్వేచ్ఛగా మాటాడు, ఘనుల పాలిఁటగ్రంథ ♦ కర్తచెల్మి

తే. గీ. అహహ యిట్టిసుఖంబుల ♦ కాస్పదమయి తనదు జీవముకన్నను ♦ మనల నెపుడు
కరుణతోఁబ్రోచిరక్షించు ♦ కమలఁబాసి బ్రతికియుంటిని నిర్జీవ ♦ ప్రతిమలట్లు

మణి—సుందరీ! యింతలో నీమె విగతజీవియగుటకు గతంబెద్దియో నీకుఁదెలియునా?

సుంద—సఖీ! నాకేమియుఁ దెలియదు.

మణి—ఈమె సవతితల్లియగు చిత్రరేఖ పన్నుగడవలన సమసెనని నిశ్చయించెద.

సుంద—ఎట్లు.

మణి—చిత్రరేఖ కమలకు సవతితల్లియగుటచేతను, జనకునకు నీకమలయందతి ప్రీతిశయంబు లుండుటచేతను, రేవతియందంచుక ప్రీతి తక్కువుగా నుండుటచేతను, నామెచే జరిగెనని యోచించెద.

సుంద—నేనును అటులనే తలంచెద (అని యిటునటుజూచి) అదిగో వాహకులు వచ్చుచున్నారు.

వాహకు—(ప్రవేశించి) అన్నన్నా! చిత్రరేఖమహిమగాని మఱియొకటిగాదు. అకట పతితనమందుయెంతపగవారికైనను తల్లి చనిపోరాదు.

మణి—(వాహకులతో) ఈమెను బహుజాగ్రతగా ధర్మవైద్య శాలకుంగొనిపొండు.

వాహ—మంచిది. (అని యామెను దీసుకొనిబోవుచున్నారు)

(సుందరిమణిమాలలు నిష్క్రమించుచున్నారు)

తే. గీ. కొమరిపురఫాలశ్రీవేణు ♦ గోపబాల
వరప్రసాదలబ్ధకవిత్వ ♦ సరసుఁడైన
యలఘు సుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపై ♦ వరలుగాత. 19

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

అష్టమాంకము.

జయచంద్రుని కోర్టు.

(జయచంద్రుఁడు, శ్రుతశర్మ, నారాయణశాస్త్రి వేంకటశాస్త్రులుగార్లు నిరుపక్కల నుంచుకొని సింహాసనముమీదఁ గూర్చుని యుండె)

జయ—మంత్రిపుంగవా! నేటిదినమునఁ దీర్పవలసిన తగవులేమి?

శ్రుత—దేవా! మానవవర్మగారాబుపట్టికి విషమిడి చంపినదని యపవాదుపడిన చంద్రమణికేసు విచారించవలెను.

జయ—వాదిప్రతివాదులు హాజరయినారా?

శ్రుత—దేవా! హాజరయినారు.

జయ—అయినచో బిలిపింపుము.

శ్రుత—చిత్తము. (అనిబంటుతో) ఉభయపక్షములవారిని హాజరుపెట్టుము.

బంటు—చిత్తము. (అనీ ద్వారము కడకువచ్చి) మానవవర్మ! మానవవర్మ! మానవవర్మ! (కేకలు వేయుచున్నాఁడు)

మాన—చిత్తము. (అని రాజునెదుట నిలువఁబడుచున్నాఁడు)

జయ—నీవేనా! వాదివి.

మాన—చిత్తము.

జయ—ప్రతివాదినిగూడ పిలువుము.

నారా—దేవా! ఆమెఘోషాస్త్రీయగుటచే నామెపై నేరమారోపణ యగువఱకు నామెను రచ్చకు బిలిపించరాదు. అందులకు భరణమెవరో సంగెదగు?

జయ—దానికిఘోషాయేమిటోయి.

వెంక—వారి న్యాయమునకుఁగూడా యిట్టిఘోషాకలదేమో?

జయ—పోనిమ్ము. వాదివాజ్మూలానంతర మామెను రప్పించవలసి యుండునెడ రప్పించెదము.

శ్రుత—(మానవవర్మతో) ఓయీ మీకేవరైన సాక్షులున్నారా?

మాన—చిత్తము. దేవగుప్తుఁడను కోమటి గలఁడు.

శ్రుత—హాజరయినాఁడా?

(అంతట దేవగుప్తుడు ప్రవేశించును)

మాన—దేవా! యితఁడే. (యనిచూపుచున్నాడు)

దేవ—(మానవవర్మ చెవిలో) సాకీయవలసిన లంచమిప్పుడే ఘయాసలు చేయకున్న నేను నీవు చెప్పినట్లు పల్కను.

మాన—సాక్ష్యమనంతరము తప్పక యిచ్చివేసెదను.

దేవ—నేను సాక్ష్యానంతరమందే నీవు చెప్పినట్లు చెప్పెద. కోమటి సాక్ష్యమని యెఱుంగవు కాఁబోలు.

బంటు—(దేవగుప్తునితో) యీబోనుపై కెక్కుము.

దేవ—మంచిది. (అని బోనుపైకెక్కుచున్నాఁడు)

బంటు—(రామాయణముఁ దేవగుప్తుని జేతికిచ్చి) శిరముపై నిడుకొమ్ము, (అటులఁ జేయుచున్నాఁడు) ముమ్మాటికి దేవుని యెదుట. అను (అటులనుచున్నాఁడు) న్యాయము జెప్పుతాను. అను.

దేవ—ఆ, న్యాయముఁ జెప్పుతాను!

నారా—మానవవర్మకుమార్తె యాకస్మికముగా మృతినొందుటకుఁ గారణమేమి?

దేవ—విషపూరితమగు మిఠాయి భక్షించుటవల్ల.

నారా—అదియామెకెట్లు వచ్చినది?

దేవ—చంద్రమణి పెట్టుటవల్ల.

నారా—చంద్రమణి కెట్లువచ్చినది?

దేవ—(ఊర్ధ్వదృష్టితో) ఛి. కాదు. చంద్రమణియే స్వయముగా గొనితెచ్చి విషమిడి యుండవచ్చును.

నారా—దేవగుప్తా! మొదట ఛి. తరువాత. కాదు. చంద్రమణియని వచించుటకు గతంబేమి?

మాన—(నులోచనములు సన్నరించుకొనుచు తత్తరపాటుతో) ఇస్! సాక్ష్యము తేలిపోవునట్లున్నాదదబడుచున్నాఁడు.

దేవ—అయ్యా? నేనేమన్నాను ధి. కాదు. త్రి. లేదు. ఖ. అవును. కాదు. లేదు. అవును. అన్నానా యేమి? అయినతు క్షమింపుడు. ఒడలు కంపమొందుచున్నది. చివరమాటయే సత్యము. ఇంక సాక్ష్యమీయఁ జాల.

(అని గడగడవడఁకుచు బోనుపైనుండి దిగబోవుచున్నాఁడు)

శ్రిత—~~[illegible]~~ సాక్ష్యమానంతరము గాని బోనుపైనుండి దిగుటకు వల్లగాదు.

దేవ—సరిగా నిలుచున్నాఁడు

వెంక—ఓయుభయమేల? అబద్ధపు సాక్ష్యము కనుక నా! సరిగా నాలోచించుకొని చెప్పుటకు.

దేవ—మీరెట్లుగ్రహించితిరి.

శ్రిత—ఏమోయి అటులను చుంటివి?

దేవ—దేవా! యేమంటివి ?

జయ—(కోపముతో) వీనిసాక్ష్యమింకఁ జాలు. తాగుబోతువానివలె పేలుచున్నాఁడు. కొట్టులోఁ బడవేయుఁడు.

శ్రిత—(బంటువైపుఁ గూచి) వేగమే వీని కారాగృహమందుంచుము.

బంటు—చిత్తము. (అని వానిని దీసికొని పోవుచున్నాఁడు.)

దేవ—అయ్యో! నేనీయబద్ధ శాక్ష్యమిచ్చినందులకు శిధిగానన్ను గొట్టులో బెట్టవలసినదే. (అని బంటుతో నిష్క్రమింపుచున్నాఁడు.)

జయ—చాలు. వాదియొక్క సాక్ష్యమవసరము లేకుండఁగనే నిజము తేలినది. వాదియైన చిత్రరేఖను గూడా కొట్టులో బడవేయుఁడు. ప్రతివాదియైన చంద్రమణిని యొక్కసారి పిలిపింపుడు.

శ్రిత—(బంటుదెసఁ జూచి) చంద్రమణిని తోడ్కొనిరమ్ము.

బంటు—చిత్తము. (అని చంద్రమణితో ప్రవేశించుచున్నాఁడు.)

జయ—అమ్మా! మీకేసు విచారణయైనది. మీరు గెల్చినారు. గాన మీనివాసమునకుం బొండు.

చంద్ర—(విచారముతో) నాయనా! యింక నామందిరము మరలసందర్శమే?

శ్రిత—ఏమమ్మా.

చంద్ర—(విచారముతో)

సీ. సరససద్గుణ గణా ♦ సంయుతుండైనట్టి, రత్నపురాధీశు ♦ రాణినయ్యు
జగతుఁడునిమెడు ♦ బలుఁడగు కంగన్ల, ప్రభునకుగారాబు ♦ భగినినయ్యు

రతనంపుమైకాంతి ♦ రాజిల్లు జయచంద్ర, చంద్రరేఖలకునే ♦ జననినయ్యు
పరులనుసోదర ♦ భావంబుగానెంచి, శిరమెత్తి చూడని గరితనయ్యు

తే. గీ. బ్రహ్మవ్రాసినవ్రాతఁ ♦ ద్రిప్పంగవశమె, యొకరియింటనుదాసినై ♦ యుంటగాక
నిందలకుఁ గూడ బాలైతి ♦ నేమనందు, కష్ట! నాజన్మమింకేలఁ ♦ గాల్పనహహ

దైవమా! ఆనాఁడు దుశ్శీలుఁడు ప్రియునిఁ జంపి బిడ్డలను గాననమందుఁ గడతేర్పమని యాజ్ఞనొసంగినప్పుడు బ్రతుకువైరోసి వారాసిలోఁ బడితినిగద. ఏల జాలరివాండ్ర చేతిలోఁ జిక్కితి. తిరుగ పారావారంబునఁ జొరక నీరాజు నొద్దసుశీలయను నామంబునకు మారుపేరు గల్పించుకొని దాసిగానుంటి. ఛీ. ఇట్టి యిక్కట్టులకు లోనగుటకు కాఁబోలు. ఇంక నేమిబ్రతుకు. (అని విచారించు చున్నది.)

జయ—ఏమేమి! మరలనొకసారి యిప్పుడన్న వాక్యంబులు వాక్రుచ్చుము.

చంద్ర—మహారాజా! నేనేమియుఁ దప్పులు వచింపలేదు. నా బ్రతుకును గురించి నిందించుకొనుచుంటిని.

జయ—అదికాదు. మరల వినవలెనని తాత్పర్యమున్నది.

చంద్ర—(విచారముతో తిరుగ)

"సీ. సరస సద్గుణగణ ♦ సంయుతుఁడగునట్టి
రత్నపురాధీశు ♦ రాణినయ్యు" [అను పద్యము చదువుచున్నది]

జయ—(సింహాసనమునుండి దిగి తల్లిని గౌఁగలించుకొని)

ఆహా! నాపూర్వపుణ్యసంచితంబు.

మ. వనమధ్యంబున జంపుమంచుఁ బరితో ♦ వైరంబ మమ్మంపఁగా
వనమధ్యంబున నీవుజొచ్చితిగదా ♦ ప్రాణంబులం బాయఁగా
వనమధ్యంబున దైవయోగమున జీ ♦ వంబుల్ విడెక్ బోయికిక్
వనమధ్యంబున నీవు జాలరులచేఁ ♦ బట్టం బడం బుణ్యమా. 2

అదియునుంగాక.

మ. కలనైనన్ నినుజూతు నంచు మదిలోఁ ♦ గాంక్షింప వీలేది యా
జలరాసి న్బడుట న్మము న్నటవిం ♦ జంపంగనంపించుటల్
దలఁపవ్వచ్చునె యెన్నఁడైనదిరుగక్ ♦ దర్శించుటొండ్గకున్
గలుగవ్వచ్చునె యెట్లుదల్చెద మహా ♦ కంసారిమాయల్ గదా.

మంత్రిపుంగవా! మదీయభాగ్యంబు కతనకన్న జననిని గన్నులారఁ గాంచుటగలిగె. దైవయోగంబునకు నసాధ్యంబు కలదా? ఇదియంతయు మాయగానున్నది. మా చెల్లెలుకూడ మమ్మును కలసికొనుట యొక్కటి యున్నది.

చంద్ర—కుమారా! చెల్లె లేమయ్యె?

శ్రుత—రాజా! మీయంబ గారని తెలుసుకొన్న తరువాత యిచ్చట నా మెను నిల్పుట కర్జంబుగాదు. రండు పోదము.

జయ—మంచిది. (అని యందరు నిష్క్రమించుచున్నారు.)

తే. గీ. పృథ్వి సూరన నూరన ♦ భీమనాఖ్య
సుమతి సీతయార్యులభ్రాత ♦ కొమరుఁడైన
యలఘు సుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపైఁ ♦ వరలుగాత.

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము

నవమాంకము.

[ప్రదేశము.—రత్నగిరి, దుశ్శీలుని కుటిలాలోచన సభ.]

(దుశ్శీలుఁడు, దుశ్చేష్టుఁడు, దుర్బుద్ధి, మతిమంతుఁడు, సత్యసేనుఁడు, జనార్దనసింగు, నారాయణసింగు కూర్చుని యుండఁగా)

దుశ్శీ—జయచంద్రుని యుద్ధవార్తాపత్రిక వారము దినములక్రిందటనే జూచి యుండిరిగద. పమర సన్నాహులు గాక యేలయూరకుండిరి? మీయూహ లేమియో తెల్పుఁడు.

మతి—రాజా! మీకాగ్రహము వచ్చినను సరేకాని.

ఆ. వె. నిజము దేవుఁడెఱుంగు ♦ నీరు పల్లమెఱుంగు
ననెడు నార్యపల్కు ♦ లనఘ వినమె
యెన్ని కష్టచయము ♦ లెనయించినను గాని
తుదకు బాలుఁడు సుఖ ♦ మొందవునుమ్ము. 1

అందుల కుదాహరణము కావలెనంటివా.

తే. గీ. మున్ను దుర్యోధనాధులు ♦ పన్నరారి
పన్నికలు పన్ని యటవుల ♦ పాలుఁ జేయ
పాండువంశజు లేలరే ♦ వసుధయెల్ల
నంచు భారతకథ లెఱిఁ ♦ గించ వినమె. 2

కావున యికనైన నన్యాయపు ప్రవర్తనము మాని, యాతని తండ్రి రాజ్యము యాతని కొసంగుము.

దుశ్శీ—కం. పుట్టినది రాజవంశము, పట్టణము న్విడవ తాను ♦ బవరంబున నక్ష
గిట్టించఁగవలె నంతయు, నిట్టులమిది వమ్ము మింక ♦ నెట్టికశిలా

సత్య—(స్వగతమున) అదియెంతపని?

నార—నృపా! తే. గీ. పల్కవచ్చు నెన్ని ప్రగ ♦ ల్భ్యములనైనఁ
గష్టమవిచేయు టేలాటి ♦ ఘనులకైన
మున్ను రాజ్యము మీరుగై ♦ కొన్నరీతి
నెఱుఁగమే యిటుపల్కెదో ♦ నృపవరేణ్య. 4

సత్య—పృథ్వీశా! యిటువిను.

చ. కపటముఁ బన్ని రేనడుమ ♦ గాఢముగా నిదురించుచున్న మా
నృపతిని జంపి రాజ్యరమ ♦ నేలితివంతియెగాక యిట్టులీ
శపథ మదేలబాలకుని ♦ సంగర రంగమునం జయింతునం
చిపుడ లుగంగఁ బౌరుష ము ♦ దేకడ నిల్చెను మున్ను భూవరా. 5

దుశ్శీ—సచివా! ఇంచుక మంచిచెడ్డలుయోచించక పచించుచుంటివి. ఆ ప్రభాకరుం డుసకలజన వశీకరుండు, రాజ్యాధిపతి, సకలసైన్యమాతని పట్టయి యుండును. నేను యొంటిరిని కావున నర్ధరాత్రింబున నిద్దురఁబోయెడు వానిం బరిమార్పవలసివచ్చె. ఇప్పుడన్నో యీజయచంద్రుఁడు నేనును సమానముగాపోరాడుటకుఁ దగిన సేన యున్నవారమే కదా.

దుశ్శే—(కోపముతో)

క. ప్రగ్గడకొంచము హెచ్చుం, దగ్గలు లేకిటులనాడఁ ♦ దగు నేనగరే
సిగ్గేల లేకఁ బల్కెద, వెగ్గొనరింపగఁదల్చి ♦ తేమిటి యొకో.

జనా—(కోపముతో దుశ్చేష్టునిఁజూచి)

శా. ఔరా గర్వమదాంధకార యిటు యు ♦ క్తాయుక్తము ల్గానకన్
కారుల్ ప్రేలెద వేల మాసచివునిం ♦ గానిమ్ము క్రూరాత్మ యీ
సారిం సైరణచేసినాఁడ నిక నీ సా ♦ మంతము న్మాని నీ
నోరన్మూసుక నూరకుండు మిటపై ♦ నోరెత్తినంజూడుమీ. 7

[అని పిడికిలిం గనపరచుచున్నాఁడు]

నార—(జనార్దనసింగు వైపుఁజూచి)

ఉ. కూళుఁడు దుష్టనాళి కను ♦ కూలుఁడు క్రూరుఁడు నోర్వలేక చం
డాల స్వభావముం దెలియ ♦ డంబుగఁ జేరిన నేమి మత్తశుం
డాలము వీధిఁబోవ వెను ♦ డాయుచు నక్కలుసాచి గ్రామ శా
ర్దూలము లెల్ల గేకయుయి ♦ రోదనఁ జేసిన గొప్పబోవునే. 8

దుశ్శే—ఓరీ! రాజద్రోహులారా! హీనవంశ సంభూతులారా! మీయిచ్చకు వచ్చిన తెఱంగున మచ్చరంబులుచ్చరించుచుంటిరిదద్దా. కానిమ్ము సమయమువచ్చు వఱకును మీరాఁడుమాటలకు నోడియొగ్గవలెనె.

(అని వారలవైపు కోపముతోఁ జూచుచున్నాఁడు.)

నార—భుజంగప్రయాత. ఒడిన్ గట్టకన్మూర్ఖ ♦ యొక్కింతమవిమ్మా
యొడన్ నీవు నేడిట్టి ♦ యెగ్గుల్వచింపన్
దుశ్శే— పొడింజేతుమే మొక్క ♦ మూతఙంబులో
జనా— నీ గడింరమ్ము లేలెమ్ము ♦ కౌటిల్యబుద్ధి. 9

దుర్బు—ఏల? మీమీక్రోధంబులెల్ల వెళ్లడి చేసికొనియెదరు.

దుశ్శే—దురాత్మా! (లేచి) పద్మనాభ వృత్తము.
ఈమారునీలాగు దుర్భాషలంబల్క ♦ నీ రేఁడు లోకంబులం డాగియున్నన్
భూమీశవాణీశ లక్ష్మీశగౌరీశ ♦ ముఖ్యుల్ని వారించినం వీఁక ద్రుంతున్
నా—చీ మాటకున్మేటి శూరుండవై నిల్చి ♦ చేయంగ సంగ్రామము న్వేగరమ్మా
ఈమాటలేలావృథా ప్రేలుటేలావి ♦ హీనాత్మవాదా ♦ నిజండబాడరాదా.

(అని నిలువఁబడుచున్నాఁడు.)

దుశ్శే—(కత్తి గిరగిరద్రిప్పుచు) అన్నా! దుర్బుద్ధీ!

ఆ. వె. అగ్నిహోత్రమందు ♦ నాజ్యంబునిడఁ బ్రజ్వ
రిల్లునట్లు నాకు ♦ నుల్లమందు
వీనిపల్కులెల్ల ♦ వేడిమి సేయంగ
సైపఁ జాలనింక ♦ సరగరమ్మ. 11

నార—ఔరా! ఎంతపోటరివి?

తే. గీ. నీవొకండవెకాకను ♦ నీదుచెల్మి
కానితోడుగాఁ గొన్పోవ ♦ గాలుపురికి
నెంచినాడవు లోకోక్తి ♦ గాంచనిజము
రాచపీన్గొంటిగా జన ♦ దంచు చెప్పుట. 12

దుర్బు—(కత్తిఁ దీసుకొని పైకిలేచి)

తే. గీ. తలచినంతనె జగమెల్లఁ ♦ గలయద్రిప్పి
దహనమొనరింపఁ గలశక్తిఁ ♦ దగిలియున్న
ననలునకు ననిలుఁడు సహా ♦ య మగురీతి
నిర్భరముచేర హరియైన ♦ నిల్వఁగలఁడె. 13

జా నా—ఓరీ! మూఢా! నీచకులాధమా!

ఆ. వె. శౌర్యహీనుఁ డిఁక ♦ జాలమాటలు పెద్ద
యనెడు నార్యవాక్య ♦ మన్ృత మగునె
పత్తురేనిమీరు ♦ వహ్నిలో నుతికెడు
శలభచయము భంగిఁ ♦ జత్తురిపుడు. 14

(అని కోపముతో ఖడ్గమునుబూని నిలువఁబడుచున్నాఁడు.)

దుశ్శీ—(దుశ్ఛేష్ట దుర్బుద్ధులను బట్టుకొని) మిత్రులారా! ఏనిష్కారణముగాఁ బోట్లాడెదరు? కార్యభంగము కలుగకుండా నెద్దియైనా నాలోచించవలెను.

దుశ్ఛే—రాజా! ఆయథముని చెడుమాటలకు నాయెద యెట్లునైచును.

దుర్బు—నృపశిఖామణీ! పైత్యజ్వరమంకురించిన వానివలె యొడలెఱుంగక నిర్భయముగాఁ దుర్భాషలాడుచున్నవాఁడు. ఒక్కసారి నాబాహుబల పరాక్రమము చవిఁ జూచుఁగాక పోనిమ్ము.

(అని విదలించుకొనఁ బోవుచున్నాఁడు.)

సారా—రాజా! రానిమ్ము. రానిమ్ము.

ఆ. వె. ఒడలు మఱువఁజేయు ♦ యున్మత్తజ్వరమది
మాధుముష్టిఘుష్ట ♦ మనెడుమాత్రి
తగిలినేని తెగులు ♦ త్వరలోనఁ దగ్గను
దడవుసేయ కింక ♦ విడువు మయ్య. 15

(అని మీఁదికిఁ బోవుచున్నాడు.)

మతి—(నారాయణసింగును బట్టుకొని) మతి భ్రమించినదా యేమి? ఊరకుండుము.

జనా—క. మత్తుడవున దూషితదు, శ్చిత్తుఁడ వీ వంతెగాక ♦ చెనటుఁడ ఛోరా
యిత్తఱిఁ జేరిలిన యమపురి కుత్తరు విచ్చెదను వేగఁ ♦ గొనినీశిరమున్

(అని మైఁబడఁ బోవుచున్నాఁడు)

సత్య—(అతనిఁ బట్టుకొని) చెలికాఁడా! ఏలనీకలఁత మనము కలగజేసుకొనకుండు నెడ వారిచ్చవచ్చినట్లు పోట్లుపడీయెదరు. కూర్చుండుము.

(అని అందఱిని గూర్చుండ బెట్టుచున్నాఁడు.)

దుశ్శీ—ఓయీ! కలహమునువిడచి ముందుసంగతి నాలోచింపుఁడు.

మతి—ముందుసంగతి కేమి? సంగర మొనరించుటకు మా కింతమాత్రము నిచ్చలేదు.

దుశ్శీ—అటుగాకున్న మనము చేయవలసిన పనియేమి?

సత్య—మాసవేశా!

ఉ. పట్టినపట్టు వీక ♦ బాలునిపైఁ గదియంగ నెంచితీ
పట్టునమీదు పంతమిక ♦ వట్టిదిచెల్లుట నాదువాక్యముఁ
గట్టిగనమ్మి యోనృపశి ♦ ఖామణి పిత్రుని రాజ్యదంపతుల్
పట్టికొసంగి యమ్మహుని ♦ పట్టునఁజేరి సుఖింపు నిచ్చలున్ 17

యిందులకు సమ్మతింపకున్నఁ గయ్యంబునకు నియ్యకొనము.

దుశ్శీ—ఛాలుచాలు. తే. గీ. కసవు మేసెడి పసరంబు ♦ కరణి పరుల
చెంతజేరి పౌరుషమును ♦ జెరచి నైచి
మనుటయే మంచిదన బసు ♦ వునకు మనకు
ధరను నెంచంగ పొదభే ♦ దంబుకాదె.

అదికాక, రణంబున ప్రాణంబులు వీడుటొండె లేక గెల్చుటొండె. ఎల్లయిన నుమంచిదే. పురుషునకు పౌరుషమా లేక ప్రాణమా ముఖ్యము? ఏలయిట్టు పలుగాకిమాటలాడెదవు.

దుశ్ఛే—నృపాలా! ఏల గాలయాపనచేసెదవు. వారిని బ్రతిమాల నవసరములేదు.

క. దుర్భరులము పగవారల, గర్భంబులుచీరినైచి ♦ క్షతజముపారన్
నిర్భయముగఁ జేసితి మీ, యర్భకుఁడన నెంత మాకు (నాజినెదుర్పన్

జనా—ఓరిచపలచిత్తా! మాప్రాణంబులు రణంబున వీడువరకు నాపాపని కించుకయు నపాయము కలుఁగఁ చేయుము. నీకున్న కక్కసముకొఱది పెక్కసంబుగా సుక్కివముతోఁ బల్కుచుంటివి కాని నీపక్కణగించుటకు మాలోనొక్కఁడుచాలు.

దుశ్ఛే—ఔరా నీవాడుమాటలు నాహృదయంబునకుఁ గఱకుటమ్ముల వలెఁ దగిలి కెర్లఁజేయుచున్నవి.

క. క్షితిలోక్షితిపతియానలు, మితివప్పగ రాదటంచు ♦ మిన్నకయుంటిన్
కతిపయక్షణముల కిందనె, పితృపతి పట్టంబునీకు ♦ వేశ్మముగాదే.

నారా—ఔనౌను. రాజాజ్ఞ చేతనో నీకున్న పిఱికితనము చేతనో యూరకుంటివి. లేకున్నని వేకాక నీమిత్రునితోఁగూడ యమసదనంబున కిదివరకే యరిగియుందువు. చాలుచాలుయిక నైన నీతుచ్ఛసంభాషణఁ కట్టిపెట్టి యూరకొమ్ము.

దుర్బు—నారాయణ!

ఆ. వె. పరుగులెత్తువాని (పడగెంటగాఁ నెంచి
వెంట నంటి తరుము ♦ తుంటరివలె

యారకొన్నకొలఁది ♦ నోరెత్తి మమ్ముల
నిష్ఠురంబు లాడ ♦ నేర్చితకట.

మేమేనా యంత నోరుచూలినవారము. నీకన్న నెక్కుడుగాఁ బ్రాగల్భ్యములను జెప్పగలము. ఇకచాలించి మిన్నకుండుఁడు.

నారా—ప్రాగల్భ్యములందు మాకన్న నెక్కువయేకాని. (అధోక్తి)

దుర్బు—ఆహా! భుజాబలంబునకు దక్కువయనా, యెంచుమంటివి?

నారా—ఏదీ చూతము. ఒకసారిరమ్ము.

దుర్బు—ఓరీ నీకృత్యంబులంజూడఁగ

తే. గీ. ప్రేమతోఁ బాలునన్నంబుఁ ♦ బెట్టి పెంచఁ
గడకుఁ గాళ్ళుపీకిన శున ♦ కంబుకరణి
మానృపుని చేతఁ బెరుఁగుచు ♦ మమ్ముగదియఁ
దలఁచి తించుక సిగ్గవే ♦ తలఁపులేక. 22

నారా—ఏలాగునైనను శునకము విశ్వాసమగు జాతిలోనిదే. నీవన్ననో

తే. గీ. విషధరమునకు పాలిడ ♦ విషమునిచ్చు
భంగిమాపరిభాకరు నృపు ♦ పట్టణమునఁ
జేరి యా ఱేని సిరిచేత ♦ జీవనంబుఁ
జేయుచుండి మాకిఁక హానిఁ ♦ జేయఁజూతు. 23

దుశ్శే—ఆహా! మాపరిభాకరుండు స్వర్గారోహణుం డయినాడు.

నారా—ఇకకొంత సేపటికిమీ (అధోక్తి.)

జనా—మిత్రమా! యిదియేటిసంభాషణ.

తే. గీ. అల్పజనులకు సంపద ♦ లబ్బె నేని
రహిని యర్ధరాత్రిలను ఛ ♦ త్రింబుఁ బట్టు
మని భటులకాజ్ఞనిడినట్టు ♦ మంచిచెడ్డ
లు దెలియునె మూఢమతులగు ♦ లుచ్ఛేలకును. 24

వారెన్ని ప్రేలినను మనకు లక్ష్యమే. కాఁదలఁచిన కార్యము గంధర్వులేతీర్చిరని నట్లుగా మనమూరకొన్న వారిపాట్లు వారే పడెదరు.

దుర్బు—ఔనౌను. మీరు కలహమునఁ గలుగఁజేసి కొనకుండునెడ రాజ్యము పోవునని పల్కుచుంటిరి. యాపల్కుఁ గాంచగా

తే. గీ. తల్లకిందుల నిల్చి చ ♦ దలు మదీయ
పాదముల్బమునను గాదె ♦ పడకనాగె

యనెడు తీతుపట్లితదీయ కి ఘనభుజా బ
లంబువే రాజ్యమాగిన ♦ ట్లాడుచుంటి. 25

(అంతట తెఱలో) దుశ్శీలనృపాలా! మనరత్నగిరిపురము విరుగల్లా పరిభవుని పరిభాకరునకు కారాబు కొమరుండగు జయచంద్రుఁడు ముట్టడించియున్నవాఁడు వేగసమరసన్నాహముతో రండు రండు.

దుశ్శీ—అమాత్యులారా! సేనాపతులారా! పరిభాకరుని జంపినప్పటికి మిమ్ములను మీ వృత్తులనుండి తొలఁగింపక మీయిష్టానుసారముగాఁ బ్రవర్తించినాడను గదా. ఇదివరకెన్నిమాట లనుకొన్నను గార్యమువచ్చినప్పుడు మనమందఱమొక్కటిగా నుండవలెను. "ఆడఁబోయిన తీర్థమెదురయినట్లు" యిచ్చటకే జయచంద్రుఁడు వచ్చి యున్నవాఁడు. ఎంతబలాఢ్యునికైనఁ దనతావు విడచి శత్రుస్థానమునకువచ్చి పోరాడి గెలుచుట దుర్ఘటంబుగదా. కావున మీసైన్యముల్గూర్చుకొనిరండు.

మతి—మనుజాధిపా!

ఉ. మేలొనగూర్పఁగాఁదలఁచి ♦ మిక్కిలి బాళిని మీదుచెంత నే
వేళల నిల్లుగట్టుకొని ♦ వేడిన వీనులఁ బెట్టకుండనా
బాలునిమీఁదికింజన ను ♦ పాయము నెంచెఁగ చెప్పునట్టిమా
లాలనపల్కులన్నియు వి ♦ లాసిని కిచ్చిన సొమ్ములయ్యెఁగా. 26

సత్య—రాజా! నీకు నాయెడ లాగ్రహము సంభవించినను సరేకాని.

తే. గీ. నాఁడుదశకంఠ దుర్యోధ ♦ నాధులట్లు
నీకు మృత్యువుసమకూరె ♦ లేకయున్న
మాదుపల్కులాలింపవే ♦ మందునకట
గణకకునుకథలనుఁ జెప్ప ♦ విననియటుల. 27

[అంతట తెఱలో]

భూవరా! త్వరగాఁ గదనప్రయత్నమై రమ్ము. జయచంద్రుఁడు పురము మీఁదికి వచ్చుచున్నవాఁడు. జాగుచేసిన హాని రాఁగలదు.

దుశ్శీ—(కోపముతో) ఔరా! యెన్నిసారులు సమరసన్నాహములు గమ్మన్నను నా మాటలు విశ్వసించకుండిరి. ఆనాఁడు మీరాజుతోఁగూడ మిమ్ములను దెగటార్చిన నింతపని జరుగకుండును. అయిన నిప్పుడు మించినదేమి?

మ. విలసత్సంపదకాటపట్టయినయా ♦ వింగ్లదేశాధిపు
స్థలహంబందునఁ బిల్కుమార్చివెసనా ♦ ఖడ్గాన మీకుత్తుకల్
తొలఁగంజేయకయున్నచో నటుపయి ♦ స్సుశ్శీలుడంచు న్ననున్
బిలువంబోకుడి నాదుశ్రద్ధ మికయే ♦ వేల్పడ్డినం దప్పనే. 28

(అనిలేచి) రండుమిత్రులారా! (అని నిష్క్రమించుచున్నాఁడు)

దుర్బు—మంచిది (అనిలేచి)

తే. గీ. తిన్నయింటికిఁ జేటును ♦ దెచ్చుటయును
నేటిని గడచితెప్పకు ♦ నిప్పిడుటయుఁ
దల్లిని జరిహసింపంగఁ ♦ దలఁచుటయును
బోలె మీకృత్యములనెన్న ♦ కూళలారా. 29

జవా—ఓరీ! తల్లిపుట్టినిల్లు మేనమామకు నెఱుక గాకుండునా? యటులనే చిన్నవాటనుండి మీదుర్నడతలు మాకుతెలియన్లే యిప్పుడు వచించుచుంటివి. చాలునిక నీనుడులు. నడునడు.

దుర్బు—చాలు లే పరితాపము. (అని నిష్క్రమించు చున్నాఁడు)

దుశ్చే—(సభ్యులదెసఁజూచి) మీరలు మీరాజుగారి ప్రతిభవింటిరి గద తరువాతనాయనపాదముల పయింబడినను లాభములేదు.

నారా—ఓరీ! నీవలెనే యనుకుంటివి కాఁబోలు.

ఉ. సందియ మేల నాప్రతిభ ♦ సభ్యులముంగలఁ బల్కుచుంటినా
బొందినివీడి ప్రాణములు ♦ పూర్తిగనిబోయెడు నంతదాక యా
నందనుఁ డింతయే భయము ♦ నాపదఁ బొందఁగఁ జేయనీవొకో
యందినజుట్టుపట్టికొను ♦ దందకయుండిన కాళ్ళపట్టెదా 20

దుశ్చే—చాలు నీపరితాపము నీవే మెచ్చుకొనవలె « తనకు తాను మెచ్చుకు టెంత (———)

జవా—దుశ్చేష్టా! నీకోసమయి భటులు వచ్చియున్నారు. వేగఁబొమ్ము.

దుశ్చే—(యిటునటుఁ జూచి) ఏరీ! భటులు.

జవా—యమభటులు.

దుశ్చే—చాలు నీపెడయుక్తికి సంతసించితి.

(అని తొందరగా నిష్క్రమించుచున్నాఁడు.)

సత్య—అగ్రజా! మన మాతురతతోఁ బోయి యా జయచంద్రునిం గలిసికొని కదనమునకుఁ దగిన సదుపాయముఁ జేయుదము.

మతి—మంచిది. (అని నారాయణ జనార్ధన సింగులవైపుఁ జూచి) మిత్రులారా! రండు బోదము (అని నిష్క్రమించుచున్నారు.

తే. గీ. ధరణిహూణాంధ్ర భాషల ♦ సరసతెలిగి
కవితచాతుర్య సంగీత ♦ జవినెఱుంగు
యలఘు సుకవి సుందరరామ ♦ యాఖ్యచేత
వ్రాయఁబడె నిది భూమిపై ♦ వరలుగాత.

లాల్ గోహారు

అను

జయచంద్ర చంద్రరేఖా విజయము.

దశమాంకము

ప్రదేశము—రత్నగిరి, డేరాలసీను, యుద్ధభూమి.

(జయచంద్రుఁడు, మతిమంత, సత్యసేన, శ్రుతశర్మ, యనుమంత్రులతోడను, గొంత సైన్యముతోడను, బ్రవేశించుచున్నాఁడు.)

జయ—(మతిమంత సత్యసేనలనుఁ జూచి) సచివాగ్రగణ్యులార! తరువాత నేమి జరిగినది.

మతి—రాజా! యేమున్నది?

ఉ. ఏటికి మంచిచెడ్డల నొ ♦ కించుక యెంచనివానితోడ మీ
కేటికి రాయబార మిఁక ♦ నేటికిఁ జెప్పితి నీతులెన్నొ ము
న్మాటికి నాదుపంత మిఁక ♦ మానుట లేదని తానుబట్టు కుం
దేటికి మూడెకాళ్ళనుచుఁ ♦ దీటుగఁ బట్టినపట్టు వీఁడడో, 1

సత్య—నృపవతంస! యాతనికి సంగ్రామమందేముఖ్యాభిప్రాయమై యున్నది.

శ్రుత—బాలా! యేల యీలీల జేలతనంబు? ఆతఁడు మిమ్ములఁ బెట్టిన యిక్కట్టులను దలంచుకొన్న నెంత కఠినహృదయుని కైనను కనికరము పుట్టకమానదు గదా! ఆక్రూరుఁడు రణంబున మరణం బొందవలసినదే. లేకున్నను మందనేక కష్టములఁ బ్రాప్తింమను

జయ—మంత్రిపుంగవా! యీసంగతి యటుండనిండు. రాజ్యాధిపత్యమును వహించువాఁడు.

సీ. ధైర్యసాహసగుణ ♦ శౌర్యానురక్తుఁడై, మానవతతి నెందు ♦ మనుపవలయు
సకలధర్మాధర్మ ♦ శాస్త్రపద్ధతి నెంచి, యింపుగాఁ బ్రజలఁ ♦ బాలింపవలయు
ఆగ్రహానుగ్రహ ♦ నిగ్రహశక్తుఁడై, తగినవేళలయందుఁ ♦ దాల్చవలయు
యుక్తం బయుక్తంబు ♦ నోలి గ్రహించుచు, మంచిచెడ్డల నాల ♦ కించవలయు
తే. గీ. నయనమున నొక్కసారి రా ♦ జవనిజనుల, క్షేమమలయఁగవలయును ♦ బ్రేమతోడ
నను చదలిపెడు మీబోటి ♦ ఘనుల నుడులు, నాలకించుచుమీఱుట ♦ యఘము గాదె.

శ్రుత—సెబాస్ వత్సా! రూపమునకుఁ జిన్నవాఁడ వైనను బుద్ధికిం బెద్దవాఁడవే.

జయ—కావున మనమీధర్మములు మర్మములు నెఱిఁగియుండి తప్పొనరింప మనసున కెట్లొప్పిదమగును.

మతి—జనవరా! మీత ప్పేమియున్నది. సాంపరాయమునకు ముందుగా రాయబారమునకుఁగా జాబంపితిమిగదా.

[తెరలో]

ఓరీ! దుశ్చేష్ట! ఓరీ! దుర్బుద్ధి! గుడెతొల్పుపురమునఁ బదిలముగ నుంటిరిగద. (అనుచు రక్తధారాసిక్త దేహులై జనార్దనసింగునారాయణసింగులు ప్రవేశించుచున్నారు)

జనా—
నారా— } జయచంద్రమహారాజా! సచివేంద్రులారా! నమస్కారములు.

జయ—(నివ్వెఱపాటుతోఁ జూచుచున్నాఁడు)

సత్య—ఓరాజపుత్రా! వారలు మనసేనానాయకులగు, జనార్ధననారాయణసింగులు

మతి—శౌర్యమును తగ్గించి జరిగినపనిఁ జెల్పుఁడు.

నారా—సచివాగ్రణీ! సమరభూమికి నరుగుచుండ దుర్బుద్ధి దుశ్చేష్టులు దారి కడ్డుగ వచ్చి.

ఉ. ఓరి దురాత్ములార వినుఁ ♦ డుక్కడఁగించెద మెందుడాగినం
బోరక నీడ నొప్పదుమె ♦ పోతరమెక్కి సభాస్థలి న్నృపున్
బీరపు మాటలాడ నొక ♦ పెట్టున మిమ్ము ప్రభాకరాఖ్యతో
వారక చేర్పమే పతి ని ♦ వారణ సేయగ నూరకుంటిమా. 3

అని దుర్బుద్ధిపయిం బడఁ గినిసి.

శా. తన్నం దాపున కోర్వలేక మదిలోఁ ♦ దాధైర్యము న్వాసియా
పన్నుండై భువి వ్రాలి క్రిమ్మర నను ♦ న్బట్టంగఁ దా లేచినం
గన్నం ధాత్రిని ద్రోసి పాదమున నుక్కం ♦ ద్రొక్కఁ బ్రాణంబులన్
ఖిన్నుండై పురవిచ్చె ముంత్రితనయా ♦ ఖేదంబుతో సచ్చటన్ 4

నారా—దుర్బుద్ధియాతనిం బట్టఁగనే దుశ్చేష్టుఁడు నామీఁదికి వచ్చి

శా. పట్టన్ బిట్టుగఁ జుట్టుఁ బట్టుకొని నేఁ ◆ బాదంబుచేఁ ద్రొక్క కా
గుట్టల్ వీడఁగ ముష్టిఘాతమున ది ◆ క్కుల్ మ్రోవ మోదంగని
ట్టట్టై మేఁ గదలింపలేక ననువుల్ ◆ దావీడియుండ న్దగన్
బొట్టన్ గుర్రిక్కితిఁ గాళ్ళుచేతులను స ◆ త్పూజ్యుల్ ననుం మెచ్చగన్

సత్య—(సంతోషముతో) ఆహా! మనజయచంద్రునకుఁ గొంతబరువు తగ్గించినారము గదా! అదియునుం గాక.

ఉ. ఏరినినమ్మి నాఁడొ తన ◆ కెవ్వరుయాత్మలో రాజ్యలక్ష్మియే
వారలచేతఁ గల్గునని ◆ వాంఛిత బుద్ధిని నున్నవాఁడొ య
వ్వారలె ముందుగాఁ గినియ ◆ వర్జితబాహుద్వయుండునయ్యె యా
క్రూరుఁ డికేమి సేయనగు ◆ కోరలుదీసిన త్రాచు గాఁడొకో 6

మతి—ఇఁక దుశ్శీలుఁడా! యాతనిమాత్రము మడియింపలేమా?

జయ—అయ్యలారా! మీదయ కలిగిన నదియొక ఘనకార్యమా!

జనా—రాజా! మే మెఱుఁగకుండ నానడిరేయి మీ జనకునిఁ బరిమార్చి మిమ్ముల ను గాననంబునం గడదేర్పఁ బనిచినాఁడు. ఆ దురాలోచన

భద్రిక. గుట్టై తెంగితి మేని తా, నెట్టిచోటున డాగినన్
బట్టి యాతని నప్పుడే, మట్టుపెట్టక యుండమే. 7

జయ—ఇప్పుడుమాత్రము మించినదేమి?

నారా—మానవేంద్రా! గోరుసఁదుంచి వైచునది గొడ్డలితో నఱుక వలసెనుగదా!

శ్రుత—మీరందఱు నానృపాలుని యందిట్టి ప్రేమాతిశయంబులు గలవారై యుండినం దులకు నాకెంతయు సంతసముగా నున్నది.

సత్య—ఆ ప్రభాకరభూపతులాగ్రణ్యుని ధనముచే జీవనము చేయుచుండి యింతటి సహాయముఁ జేయలేమా?

జయ—మీయట్టివారల కిట్టి సరసత్వ మున్నది. కాని లోకములో నందఱికినుండునా?

మతి—పృథ్వీశా! మీతండ్రిగారికి మాపయిం గల బాళి నెంచవలెనన్న

చ. తనదగు రాజ్యలక్ష్మిపిరియ ◆ దారసుతానుత మిత్రులాదిపైఁ
దనరెడు ప్రేమనొక్కటిగ ◆ త్రానునఁబెట్టి మరొక్క ప్రక్కనం
దునిచియు మాపయి న్నెనరు ◆ తూచిన మాపుడుముల్లు పేర్మితో
మనుజవరేణ్య వంగుఁగద ◆ మాయెడలం గల బాళి యందుకన్. 8

కావున నమ్మహానుభావుని సుపుత్రుండవయ్యుండి జనకునిం బోలిన సుగుణంబులు కలిగియుండెడు గాక మాపయిం గూర్మిం గలిగియుండ మిము విడుచుటెట్లు.

జయ—ఇదివఱలో మాజనకుని యెడల మీకెట్టి యనురాగముండునో నాయందును నట్లే యుండవలెను.

(తెరలో)—మహాత్ములారా! మీరందఱుం గలిసి యనుపురంబునఁ గాపురంబుండుఁడు గాని.

[అని దుశ్శీలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

జనా—రాజా! యీనృపుని సంగతి కేమి గాని తప్పక నీమిత్రద్వయం బుండునెలవునకు నీవును నేఁగఁగలవు.

దుశ్శీ—ఓరీ! బాలకా! ఆనాఁడు కాననమున మడియుట తప్పినఁదని యుప్పొంగి సమరమునకు వచ్చితివి.

చ. ఘనముగ నీవు నన్నిపుడు ◆ కయ్యమునం దెసెరించ నెంచుటల్
కనఁగ సమస్తభాగ్యములు ◆ గల్గినవాని నికేతనంబునన్
మనుచుచునుండ మైబలసి ◆ మత్తతచే విపినంబులోనికిం
జని యటనున్న సింగమును ◆ జంపఁదలంచు కురంగచందమో. 9

అదియునుం గాక.

క. కలహముఁ జేయఁగ నాతో తలపఁగ మూఢత్వమెన్న ◆ దౌర్జన్యమునం
బులిమీసలఁ జేకొనియు, య్యెలలూఁగఁగ నెంచుటకుఁ బ్రి ◆ యత్నించుచుంటి గా.

జయ—ఓరీమూఢా! రాజద్రోహి! కులఘాతకా!

పంచ. దురంబున న్నరంబునీదు ◆ దోర్బలాన గెల్చిపోఁ
దఁలంబుగాక యుండి నేడ ◆ ధర్మవృత్తి నిద్రలో
శిరంబుఁగోయు మానుషంబు ◆ చెల్లెనా దురాత్మునిన్
బిరానఁ జంపివేయకున్నఁ ◆ జేత్రియేలఁ గాల్పనే. 11

ఛీ యిక నాయెదుట యుండఁదగవు.

తే. గీ. కాలయాపన మొనరింప ◆ రాజద్రోహి
యెందుకొచ్చినమాటలు ◆ యెవరు పెద్ద
రసలు క్షత్రియ వంశుఁడ ◆ వైరి నిన్ని
య్యెడుఁ బదిఁజేసిపోవక ◆ నాజినిల్వ. 12

దుశ్శీ—ఓరీ! నిలుఁగా!

తే. గీ. నాదు నిశితబాణాగ్నిచే ◆ నీదుమేను
తునియలై నల్లకాల్పలై ◆ తొలఁగునప్డె

యైదు పదిజేతునో పది ♦ నైదుజేతొ
తెలిసి గొనెదవు నిమిసంబు ♦ నిలువు మిచట. 13

(అని మీఁది కఱుగుచున్నాఁడు) వనమంజిరి.

జయ— (లేచి) వినుమిక యంజలి వెన్కకు వేయను ♦ వేఁటునం దెగవేసెదన్
దుశ్శీ— పనివడి నీవిట గర్వపుఁ బల్కులు ♦ పల్కఁగా భయమేమొకో
జయ— ఘనమగు నాభుజబాహుల ♦ కడ్డువచ్చిన నిప్పుడే
దుశ్శీ— మనుఁగుట నిక్కమగున్ వన ♦ మాలి శూలియొ కానిఁకన్. 14

(అని తక్షణమే మీఁదికఱుగుచున్నాఁడు)

నారా—(ఇద్దరు మధ్య కడ్డువచ్చి)

తే. గీ. నీదు చెల్మికాండ్రు ♦ నీవలె నేను కదా
గొప్పజెప్పి ముందె ♦ కుఱ్ఱింగినారు
నీవనంగ నెంత ♦ నిన్ను చిదుము టెంత
కొండ చివరనుండు ♦ బండతాయి. 15

(తెఱవెన్క)—ఓరి కులద్రోహి! పరవనితాపహార! విత్తచోరా! మదోన్మత్తా! నిలు. నిలు. ఇంక యెటకు పోయెదవె.

(అని సుశీలుఁడు చంద్రరేఖతో ప్రవేశించుచున్నాఁడు)

సుశీ— అంబురుహ వృత్తము.

ఓరిదురాత్మ! పరాక్రమహీన స ♦ హోదరాంతక తస్కరా
బీరపుపల్కులు పల్కఁగ నేటికి ♦ వీరుడంచునువానితో
శూరతనాపయిఁ జూపఁ యెచ్చట ♦ జొచ్చినం బోరిపుచ్చెదన్
రార ప్రజావళి మెచ్చఁగఁ బంపెద ♦ శాస్త్రదేవుని పట్టుకున్.

(అని జుట్టుపట్టుకుని నీడ్చుకొనిఁ బోవుచున్నాఁడు)

జనా—(జయచంద్రునితో) రాజా! యీసుశీలవిరాట్టున కేవిధమయిన హాని రాకుండఁ గాపాడఁ దలంచినారము కావునఁ బోవుటకు మాకియ్యరకును సెల వొసంగుఁడు.

జయ—మంచిది.

(జనార్దన నారాయణ సింగులు నిష్క్రమించుచున్నారు.)

జయ—(చెల్లెలను కౌఁగలించుకొని ముద్దుబెట్టుకొని) అమ్మా! వచ్చితివా! వచ్చితివా! నిన్నాక్రూర మృగాళికుక్షి కిడితినని విచారించితిని. నిన్నువిడచితియే నేగినందులకు నన్నుక్షమింపుము.

చంద్రి—అన్న! నన్నావిపినంబున విడచి పోవుట మంచిదా!

జయ—అమ్మా! నీవా వనమధ్యంబున మూర్ఛవోవ పనవి పనవి జలములకై యేగుచో

తే. గీ. దారిఁ దప్పి డొంకలలోన ♦ దూరిదూరి
యెట్టకేలకు వింగుర్లన్ ♦ పట్టణమున
జేరి యచ్చట ప్రజలచేఁ గారవమున
రాజ్యపట్టంబు పూనితి ♦ పూజ్యుఁడగుచు. 18

ఆతరుణమున నే నిను నెమకుటకయి యనేక వేగులవాండ్ర ననేక యరణ్యంబులకుం బనిచితి. నిన్ను విడనాడుట నాకుఁ బగయా?

చంద్రి—అన్నా! నీవు చనిన కొంతసేపఁటికి మూర్ఛఁదెలిసి యనేక విధంబుల శోకించుచుండ నొక బోయచేతఁ జిక్కి మామగారిచేఁ బ్రాణంబులం దక్కించుకొని నిన్నరయుటకై యనేకవనంబులఁ పల్లెలు వెదకుచుండఁ దుదకు నీబంటువలన నేమం బెఱిగిన వారమయి కడుమోద మొంది వింగుర్లకుఁ బోవఁగా నచట వారిచే నమ్మగారు బెస్తవాండ్రచేఁ జిక్కినది మొదలు నీవు సమరసన్నాహుఁడవై యిక్కడకు వచ్చినవఱకు జరగిన యావద్వృత్తాంతము విని యతి తొందరతో నిచ్చటకు వచ్చినారము. అమ్మగారెచ్చట యున్నవారు.

జయ—(బంటునిఁజూచి) ఓరీ! మాజనని డేరాలోనున్నది. పిల్వుము.

బంటు—చిత్తము. (అని పోయి యామెతోఁ బ్రవేశించుచున్నాఁడు.)

సుశీ—(చంద్రరేఖను కౌఁగలించుకొని) అమ్మా! యెట్లు జీవించితివి?

చంద్రి—నీవెటులో నేను నటులో.

సుశీ—ఆహా! దైవమాయ.

తే. గీ. నచ్చరోదన పాలయుల్కు ♦ కొమ్రువ్రతలకుఁ
నాదిగాగల కృత్యముల్ ♦ నరయ నొక్క
త్రుటినెసెగ్లఁ జీవులను పొం ♦ దించు నహహ
శౌరిమాయ లెన్నవశమె ♦ స్థాణుకైన. 19

జయ—(సంతోషముతో) ఆహా! మన మువ్వురముఁ జేరి ముచ్చటలాడుకొందుమని మున్నెన్నఁడైనను తలంచితిమా? అన్న! అన్న! కన్నగతుల్పని మాయెల్లన్న చిత్రంబులుగదా.

చంద్రి—అదిగో! మామగారు సంతోషస్వాంతులై వచ్చుచున్నారు. దుశ్శీలునిం దునిమి మాయన్నకు రాజ్యమిదుదునన్న ప్రతిని నెరవేర్చినట్లు గన్పట్టుచున్నయది.

జయ—చ. ఎఱుఁగవొ యేణలోచన మృగేంద్రము వ్యాఘ్రము లాదిగా భయం
కరమగు దుష్టజంతువులఁ ♦ గన్గొనినంతనె మీఁదికేఁగి ని
బ్బరముగ జీల్చి చంపఁగల ♦ బాహుపరాక్రమశాలికిట్టి వా
డరయఁగ లెక్కయే చెలియ ♦ కక్కట పల్కెద వద్భుతంబుగా.

(అంత సుశీలుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

సుశీల—అన్నా! నమస్కారము.

జయ—మామగారు! వందనము.

చంద్ర—మాతాగ్రజా! తమ వాగ్దత్తము నెరవేర్చితిరిగదా!

సుశీ—అమ్మా! దైవ మనుకూలుఁడైనచో యది యెంతపని. అదిగాక

క. ఋణశేషము రణశేషము, వ్రణశేషము శత్రుశేష ♦ పావకశేషం
బనువాటిలో చతుర్థము, క్షణమువ వేయక దగదని ♦ జనము లనరొకో
కావున నట్టిబాధలేకుండ తొలఁగించితిని.

జయచంద్రా! నీకేమి కావలయునో దేవుని ప్రార్థింపుము.

జయ— మంగళ మహాశ్రీ వృత్తము.

వారక విధాత శత ♦ వత్సరములాయువిడి ♦ బాగుగను విద్యలిడి కావన్
శౌరి ఘనసంపదలు ♦ శాంతము నుదారతను ♦ సత్యము నొసంగి దయబ్రోవన్
గౌరిపతి న్యాయమును ♦ గాచి మదమత్సర వి ♦ కార చెడుబుద్ధులను ద్రోచన్
కూరిమిని వందనము ♦ కోర్కెలలరంగనివిగో ♦ గొనుము మంగళమహాశ్రీ.

(అని ఆకసమువంకఁ జూచి త్రిమూర్తులకు నమస్కరించుచున్నాఁడు.)

త్రిమూ—తథాస్తు. తథాస్తు. (అనుచున్నారు.)

గద్య. ఇది శ్రీమద్వేణుగోపాల చరణారుణారవింద మరంద తుందిలేందిం
దిరాయమాన మానసోదారైనాపురాన్వయ క్షీరనీరాకరరాకాసు
ధాకర బాపనార్య పౌత్ర సోమరాట్పుత్ర భారద్వాజస
గోత్ర పవిత్ర కాత్యాయనీమాత్ర విచిత్ర సుందరాం
బాగర్భశుక్తిముక్తాఫల విబుధజనవిధేయ
సుందరరామయ నామధేయ ప్రణీ
...తంబైన నాటక రాజంబున
...శమాంకము
సంపూర్ణము.

END OF
TITLE